THE ANDHRA PATRIKA, MADRAS.



ఆరవ ముద్రణము
వెల రు 4 0-0
పోస్టేజి రు 0-9-0
ఆంధ్ర గ్రంథమాల,
మద్రాసు 1

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

ఆంధ్రపత్రిక
శ్రీ ఖరనామ సంవత్సర
పంచాంగం
శ్రీ ఎడపర్తి కృష్ణమూర్తిశాస్త్రి సిద్ధాంతిగారిచే గణింపబడినది
ఈ పర్వర పద్ధతిలో దాదాపు పదిహేడు శతాబ్దాల క్రిందట గణిత పద్ధతి రేపుపడుతు తిథి నక్షత్రాదులు చేర్చేరుగా చూపబడినది.
* కొత్త పంచాంగాలు సిద్ధముగానున్నవి *
100 పుటలు ప్రతి 1 కి 0 4 0 100 కి 16 0 0 1000 కి 150 0 0
రైలు ద్వారా ప్రత్యేక 1000 కాపీలు ఒకేదఫా కొనువారి చిరునామా ముఖపత్రమున ముద్రి చబడును వివరములకు వ్రాయండి
మేనేజరు, ఆంధ్రపత్రిక, మద్రాసు 1

Regd. No M 1118 | సంపుటం 37 | సంచిక నెం 327 | వికృతి సం॥ ఫాల్గున శు॥ ప్రథమ గురువారం 8-3-1951 | విడిపత్రిక వెల 1 అణా

'సంపూర్ణాధికారాలతో కాశ్మీర్‌కు పరిష్కర్తను నియమించాలి'

ఆసియా, దూరప్రాచ్య దేశాలకు తోడ్పాటు

పరస్పరవాణిజ్య ఒడంబడికలు జరుపుకోడానికి రష్యా సంసిద్ధత

కొలంబో ప్రణాళిక కార్యాచరణ

ఇండియాకు తోడ్పడడానికి ఇతరదేశాల సూచన

కొలంబో, మార్చి 6 దక్షిణ, ఆగ్నేయాసియాల సాంకేతిక సహాయానికి తయారు చేయబడిన కొలంబో ప్రణాళికరీత్యా భారతదేశం ఇంతవరకుచేసిన కృషి గురించి సింహళంలోని ఇండియా హైకమిషనరుగా తాత్కాలికంగా వ్యవహరిస్తున్న శ్రీ ఎన్ ఇ ఎస్ రాఘవాచారి నేడు ప్రకటించారు దక్షిణ, ఆగ్నేయాసియాల సాంకేతిక సహకారమండలిలో ఆయన భారతప్రతినిధిగా ఉన్నారు

శ్రీ రాఘవాచారి ఇలా చెప్పారు "విశాఖపట్టణంలో వాణిజ్య నౌకా నిర్వహణలో శిక్షణగరపే నిమిత్తం ఏర్పాటు చేయనున్న నౌకాధిపతిగా పనిచేయగలిగిన అధికారిని న్యూఢిల్లీలోని ఇర్విన్ ఆసుపత్రిలో పనిచేయడానికి బ్రిటన్ వాగ్దానం చేసింది

"న్యూఢిల్లీలోని భారత సర్వింగు కళాశాలకు ముగ్గురు సర్వింగు ఇన్‌స్ట్రక్టర్లను పంపడానికి న్యూజీలాండ్ వాగ్దానం చేసింది రహదారి ఇంజనీర్లు, ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్లకు శిక్షణ గరపడానికి ఆ ఉభయ దేశాలు సూచించినవి ఈదేశాల సూచనలను భారతప్రభుత్వం పరిశీలిస్తున్నది

"ఇదికాక, 50 విద్యార్థి వేతనాలు ఈయడానికి ఆస్ట్రేలియా అంగీకరించింది భారతప్రభుత్వపు కోరికపై మొదట 18 విద్యార్థి వేతనాలు ఆస్ట్రేలియా ఇచ్చింది మరి 30 విద్యార్థి వేతనాలకుకూడా అభ్యర్థులను ఎన్నుకోవడం జరిగింది తతిమ్మా 7 స్థానాలకుఅభ్యర్థులను ఎన్నుకునే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది

"వీటికి బదులుగా, కలకత్తాలోని అంతర్జాతీయ స్టాటిస్టికల్ విద్యాకేంద్రంలో చదువుకోవడానికి ఇతర దేశాలవారికి ఇండియా అవకాశాలు కల్పించి దిపంచదార తయారుచేసే విధానాలలో సింహళీయులకు శిక్షణ గరపడానికికూడా ఇండియా అంగీకరించింది ఈ ప్రణాళిక క్రమక్రమంగా ఆచరణలోనికి వస్తున్నది"

లాహోరు మార్చి 6 పరస్పరం సంతృప్తికరమైన షరతులపై ఆసియా దూరప్రాచ్యాలలో ఏ దేశంతోనైనా వాణిజ్య ఒడంబడికలు జరుపుకొనడానికి సోవియెట్ యూనియన్ సంసిద్ధంగా ఉన్నదని రష్యా ప్రతినిధి ఎన్ ఎస్ నెమ్చినా నేడు ప్రకటించారు

ఆసియా, దూరప్రాచ్యాల ఆరిక సంఘం ఇక్కడ జరుపుతున్న సమావేశంలో ప్రసంగిస్తూ "అట్టి వాణిజ్యం ఈ ప్రాంతపు ఆర్థికాభివృద్ధికి దోహదమిస్తుం దని కూడా ఆయన చెప్పారు

ఆసియా, దూరప్రాచ్యాల ఆర్థికాభివృద్ధికి సోవియెట్ యూనియన్ ఇంతవరకు ఎట్టి సహాయం చేయలేదని ఫిలిప్పీన్సు ప్రతినిధి నిన్నటి రోజున ఆరోపణచేశారు ఆయన ఆరోపణలకు సమాధానంగా రష్యా ప్రతినిధి నెమ్చినా ఇంకా ఇలా చెప్పారు "రష్యా చేయడానికి సంసిదంగా ఉన్న సహాయానికి మారుగా ఏ దేశము రాజకీయంగా కాని ఆర్థికంగాకాని రష్యాకు లోబడి ఉండవలసిన అవసరంలేదు ఇక బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు దేశాలు ఈ ప్రాంతాన్ని తమ సామ్రాజ్యవాద శృంఖలాలలో బంధించి ఉంచడానికై సహాయం చేస్తున్నది

సోవియెట్ ప్రతినిధి విమర్శకు ఫిలిప్పీన్సు అమెరికా తాయిలాండు బర్మాల ప్రతినిధులు సమాధానం చెప్పారు

ఈ ప్రాంతి లో ఉత్పత్తి పథిక చేయడానికి సాంకేతిక పనివారిని సహాయం చేసినంత మాత్రం చేత ప్రయోజనం లేదనీ, తగినంత ఆర్థిక సహాయము యంత్రాలు కావాలనీ పాకిస్తాన్ ప్రతినిధి మహమ్మద్ ఇస్మాయిల్ సూచించారు

అనంతరం, ఈ ప్రాంతంలోని దేశాల ఆర్థికాభివృద్ధికిఅవసరమైనహ కతికసహాయంపై నివేదిక తయారు చేసే నిమిత్తం ఆరిక సంఘం ఒక ఉపసంఘాన్ని నియమించింది అ తపుము రు ఆర్థికసంఘానికి అవధికార సంస్థలకు ఉండవలసినసంబంధాలపై ఒక "తాత్కాలిక" సంఘం తయారు చేసిన నివేదికను సమావేశం ఆమోదించింది ఈ తాత్కాలిక సంఘానికి అధ్యక్షుడుగా వ్యవహరించిన భారత ప్రతినిధి డాక్టర్ డి కె మల్‌హోత్రా అవధికారస స్థల నిబంధనావళి, కార్యక్రమాలను మార్పుచేయాలని ప్రతిపాదించారు

రవాణాసంఘ నియామకం

వివిధ ప్రాంతాలమధ్య రవాణా వ్యవహారాలపై సభ్యదేశాల ప్రభుత్వాలకు సలహా నిచ్చే నిమిత్త ఆసియా దూరప్రాచ్యాల ఆర్థిక సంఘం ఈరోజున ఒక సంఘాన్ని నియమించింది

ఈ సంఘం కేవలం సలహాసంఘంగా మాత్రమే వ్యవహరిస్తుంది వివిధదేశాలమధ్య ఒడంబడికలు జరిగేటట్లు చేయడానికి కూడా ఈ సంఘం తోడ్పడుతుంది ఈ ఏడాది మొదటిపర్యాయం సమావేశమౌతుంది

భద్రతామండలిలో పాక్ ప్రతినిధి సూచన

సంస్థాన ప్రజాపరిషత్తు ఏర్పాటును నిలుపు చేయించమని జఫ్రుల్లా అభ్యర్థన

లేక్‌సక్సెస్ మార్చి 6 కాశ్మీర్ విషయమై ఇండియా పాకిస్థాన్‌లకు గల వివాదాలపై తీర్పుచెప్పటానికీ కాశ్మీర్ భవిష్యత్తుపై నిర్ణయించటానికీ అవసరమయిన అధికారాలతో ఒక 'పరిష్కర్తను భద్రతామండలి నియమించాలని పాకిస్థాన్ నేడు ప్రతిపాదించినది

అంగ్లో అమెరికన్ ప్రతిపాదనకు అనేక సవరణలను ప్రతిపాదిస్తూ పాక్ విదేశాంగ మంత్రి జఫ్రుల్లాఖాన్ భద్రతామండలి ఈ కింది చర్యలు తీసుకోవాలని ఉద్ఘాటించారు

(1) కాశ్మీరుకు రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటు చేయటానికి ఇండియా తీసుకుంటున్న చర్యలను నిలుపవలసినదిగా భద్రతామండలి ఆదేశించాలి ఎదిరి పక్షంతో ప్రసక్తి లేకుండా సంస్థాన భవిష్యత్తు విషయమై ఎటువంటి నిర్ణయమూ చేయరాదని ఆదేశించాలి

(2) వివాదం పరిష్కారానికి, నిష్పక్షిక జనవాక్య నిర్వహణకూ సమితి ప్రతినిధి నొకరిని నియమించి ఆయనకు ఈ కింది కర్తవ్యాలను నిర్వహించటానికి అధికారాలు నివ్వాలి

(ఎ) సంస్థానంలో వివిధ పక్షాల సేవలనూ ఉపసంహరింప చేయటమో లేక రద్దు చేయడమో చేసి, సంస్థానాన్ని నిష్పైనికంగా చేయాలి

(బి) జనవాక్య నిర్వహణలో వోటింగు స్వేచ్ఛగా జరిగేట్లు చూసే నిమిత్తం సంస్థానాధికారు లందరి మీదనూ పర్యవేక్షణను జరపాలి

(సి) కాశ్మీర్ కమిషన్ 18 8 48 తేదీనా, 5-1 49 తేదీనా చేసిన తీర్మానాలకు అనుగుణంగా జరిగిన ఒప్పందంలో వచ్చిన విభేదాలను పరిష్కరించి తీర్పు చెప్పాలి జనవాక్యనిర్వహణకు అవసరమైన చర్యలన్నిటినీ తీసుకోవాలి

(3) ఇండియా పాకిస్థాన్‌లు కాశ్మీర్‌నుంచి తమ సేనలను ఉపసంహరించి, జనవాక్య నిర్వహణలో సమితి ప్రతినిధితో పూర్తిగా సహకరించవలసినదిగా భద్రతామండలి ఆదేశించాలి

కాశ్మీర్‌లో స్వేచ్ఛగా జనవాక్య నిర్వహణ జరగాలని భద్రతామండలి లోగ చేసిన తీర్మానాల వసుసరించి, తన బాధ్యతలను నిర్వహించటానికి తాను సిద్ధంగా వున్నట్లు ఇండియాచేసిన ప్రకటనను, భద్రతామండలి పరిశీంచాలని పాక్ ప్రతినిధి హెచ్చరించారు

కాశ్మీర్ హిందూ ముస్లిం సమస్య కాదని భారత ప్రతినిధిచేసిన వాదాన్ని ఈయన విమర్శించారు భద్రతామండలి వెంటనే గట్టి చర్య తీసుకోవాలని ఆయన ఉద్ఘాటించారు ప్రపంచసంఘటనలు చాల త్వరగా మార్పు చెందుతున్నవనీ, ఇప్పుడు భద్రతామండలి వెంటనే చర్య తీసుకోనకపోతే ఆసియాలో శాంతికి తీవ్ర ప్రమాదం కలుగుతుందనీ ఆయన హెచ్చరించారు

(2 వ పేజి చూడుడు)

మొన్న మొలిచిన 50 వేల సంవత్సరముల నాటి తామరగింజ

—(o)—

వాషింగ్టన్ మార్చి 6 భారత దేశ సముద్రతమములగు రెండు తామర పుష్ప బీజములు 50 వేల సంవత్సరముల నాటివి నిన్న యిచ్చట అంకురించెను మంచూరియాయందలి పురాతన వస్తు శాస్త్రజ్ఞుడు నాటివి కనుగొనినది ఉపవనమంత్రప్రదానాధికారి ఎడ్వర్డు కెల్లీగారు చెప్పిరి ఈ విత్తనములు కనిపించిన భూమి స్వరూప స్వభావములనుబట్టి అవి 50 వేల సంవత్సరములనాటివని ఒక జపానీస్ శాస్త్రజ్ఞుడు అంచనా వేసెనని ఆయన చెప్పెను

పశ్చిమజర్మనీ ఆక్రమణ ఒడంబడిక సవరణ

విదేశాంగశాఖస్థాపనకు, దేశాంగవ్యవహారాలస్వతంత్రనిర్వహణకుఅధికారం

బోన్, మార్చి 6 బ్రిటన్, ఫ్రాన్సు అమెరికా దేశాలు ఈ రోజున పశ్చిమ జర్మనీ ప్రభుత్వానికి దేశాంగ వ్యవహారాలలో స్వపరిపాలనాధికారము, విదేశాంగశాఖ స్థాపించి, కమ్యూనిస్టేతర దేశాలతో రాజకీయ సంబంధాలు నెలకొల్పుకునే అధికారము దత్తం చేసినవి విదేశాలతో జరిపే వాణిజ్యంపై కూడా ఎక్కువ అధికారం దత్తం చేయడమైనది

ఈ స్వాతంత్ర్యాలకు మారుగా రెండవ ప్రపంచ యుద్ధానికి ముందుకాలంలోను ప్రపంచ యుద్ధానంతరము ఉన్న ఋణాలు తీర్చడానికి, పశ్చిమరాజ్యాల రక్షణకు అవసరమైన ముడిసరకులు ఆదేశాలు యథేచ్ఛగా తీసుకొని పోవడానికి పశ్చిమ జర్మనీ అంగీకరించింది

ఆక్రమణ ఒడంబడికను మార్పు చేస్తూ పశ్చిమదేశాల హైకమిషనర్ కార్యాలయం ప్రచురించిన కట్టూత్ర ప్రణాళికలో ఇవి ప్రధానమైనవి ఈ మార్పులు ఈ అర్ధరాత్రి నుండి అమలులోకి వస్తాయి

యుద్ధానంతరం అయిన ఋణాలలో పశ్చిమదేశాలు పశ్చిమజర్మనీకి చేసిన ఆర్థిక సహాయంకూడా కలసిఉన్నది ఈ ఋణాలన్నీ మొత్తం 850 కోట్ల డాలర్లవరకు ఉండవచ్చునని మిత్రదేశాల వివరణకి అనుబంధంగా ప్రకటించిన నివేదికలలో ఉన్నది ఈ ఋణాలను నిర్ణయించడానికి అంచనాలు తయారు చేయడం జరుగుతున్నది

పశ్చిమజర్మనీ అధ్యక్షుడు డాక్టర్ అడినోవర్ ఇలా ప్రకటించారు "విదేశాల ఋణాలకు జర్మనీ ప్రాధాన్యమిస్తుంది మార్షల్ సహాయ ఒడంబడిక పద్ధతిపై జర్మనీ ఇతరదేశాలతో పరస్పర సహాయ ఒడంబడికలు చేసుకోవలసి ఉన్నది

పశ్చిమ యూరపుదేశాల సమష్టి రక్షణ సన్నాహాలలో పశ్చిమజర్మనీ పాల్గొనడానికి అవకాశం కల్పించేనిమిత్తం ఆక్రమణ ఒడంబడికను మార్పుచేసినట్లు మిత్రదేశాల హైకమిషనర్లు సంయుక్తంగా ప్రకటించారు

అవసరమైతే ఆక్రమణ ఒడంబడికలో ఇంకా ఎక్కువమార్పులు తీసుకొనిరావడం జరుగుతుంది

మొరాకో ప్రజల స్వాతంత్ర్యోద్యమానికి ఈజిప్టుతోడ్పాటు

ఫ్రెంచి విదేశాంగమంత్రితో పారిస్‌లోని ఈజిప్టురాయబారి సంప్రతింపులు ఫ్రాన్సుకు అమెరికా సలహా

పారిస్, మార్చి 6 ఫ్రెంచి విదేశాంగ మంత్రి రాబర్ట్ షూమన్ అధ్యక్షతపై పారిస్‌లోని ఈజిప్షియన్ రాయబారి అహ్మద్ సారియట్ నేటిఉదయం ఆయనను కలుసుకున్నారు మొరాకోలోని పరిస్థితిపై ఈజిప్షియన్ పత్రికలు ప్రస్తుత పాగిస్తున్న ప్రచారం ఫ్రెంచి ప్రజలకు నిరసన కలిగించినదని విదేశాంగ మంత్రి ఈజిప్టు రాయబారికి తెలియపరచారట

అంతేకాక, ఈజిప్షియన్ పత్రికలు అసహ్యప్రచారం చేయడానికి ప్రభుత్వం ఎలా అనుమతించినదనికూడా ఆయన ప్రశ్నించినట్లు అభిజ్ఞవర్గాలవారు చెబుతున్నారు ఈ ప్రశ్నకు ఈజిప్టు ప్రభుత్వం సమాధానమివ్వాలని షూమన్ కోరారు

"ఫ్రెంచి ప్రభుత్వం తన విధానానికి అనుగుణంగా మొరాకోలో దురాక్రమణకు పూనుకొన్న"దని జాతీయవాద అల్జీరియా ప్రతినిధి అహ్మద్ మెజెర్నా చేసిన ఆరోపణను ఫ్రెంచి పార్లమెంటు అధ్యక్షుడు ఎడ్వర్డ్ హెరియట్ తీవ్రంగా అధిక్షేపించారు

"ప్రస్తుతం మొరాకోలో జరుగుతున్న రాయబారాలు సంతృప్తికరం ఉన్న వని ప్రధాన మంత్రిపదవికి నియుక్తుడైన గైమాలెట్ ప్రకటించారు

ఫ్రెంచి రాయబారి అభ్యర్థన

కెయిరో, మార్చి 6 ఈజిప్టు ప్రధాన మంత్రి పవన్ పాషాతో సమావేశం ఏర్పాటు చేయవలసినదని కెయిరోలోని ఫ్రెంచి రాయబారి హూడి, మొర్విల్లి నేడు అభ్యర్థించారు

మొరాకో పరిస్థితిపట్ల ఈజిప్టు అవలంబించిన వైఖరిపై చర్చించే నిమిత్తం ఆయన ప్రధానమంత్రితో సమావేశం జరుపకోరినట్లు తెలుస్తున్నది

రిప్టు విప్లవం నడిపించిన అబిద్ ఏకరీమ్ నేడు ఈజిప్టు విదేశాంగమంత్రిని కలుసుకుని, మొరాకోలోని అరబ్బుల పోరాటాన్ని ఈజిప్టు బలపరుస్తున్నందుకు తన కృతజ్ఞత తెలియపరిచారు

ఈజిప్టు ప్రతినిధుల సభ ఖండన

కెయిరో, మార్చి 6 మొరాకోలో ఫ్రెంచి ప్రభుత్వం సాగిస్తున్న హత్యాకాండను ఈజిప్టు ప్రతినిధులసభ ఈరోజున ఏకగ్రీవంగా ఖండించింది స్వాతంత్ర్య సముపార్జనకై పోరాటం జరుపుతున్న మొరాకో సుల్తాన్, ఇస్తిక్‌లాల్ పక్షము, మొరాకో ప్రజలను సంపూర్ణంగా బలపరుస్తున్నట్లు కూడా ప్రతినిధులసభ ప్రకటించింది

ఇస్తిక్‌లాల్ ఉద్యమానికి అనుకూలంగా కెయిరో అలెగాండ్రియాలలో నిన్నటి రోజున విద్యార్థులు ప్రదర్శనాలు జరిపారు తత్ఫలితంగా ప్రతినిధుల సభ యీ చర్య తీసుకున్నది

నిన్నటి రోజున మంత్రివరం జరిపిన సమావేశానంతరం, "మొరాకోలోని పరిస్థితులపట్ల ఈజిప్టు ఔదాసీన్యం వహించలే"దని ప్రధాని సహస్ పాషా ప్రకటించారు

అంతకుముందు "మొరాకోలోని ఫ్రెంచి ప్రభుత్వ చర్యలను అంతం చేయడానికి ఈజిప్టు ప్రభుత్వం చేయవలసినదంతా చేస్తున్న దని విదేశాంగ మంత్రి సాలాఎల్‌దీన్ బే ప్రకటించారు ఉత్తరాఫ్రికా వ్యవహారాలు విదేశాలకు సంబంధించినవికావన్న ఫ్రెంచి ప్రకటనను ఆయన ఖండించారు

ఈజిప్టుకాని, అరబ్‌లీగుకాని ఈసమయములో ఉదాసీనంగా ఉండలేనని ఆయన చెప్పారు

ఆయన ఇంకా ఇలా ప్రకటించారు "జనరల్ జూయిన్ వాస్తవంగానే మొరాకోలో అట్టిరాతున చర్యలు జరుపుతున్నటయితే వాటిని ఒక దేశంపై మరొక దేశం జరుపుతున్న దురాక్రమణగా, పరిగణించవలసి ఉంటుంది"

అరబ్‌లీగు సమావేశం

మొరాకోసమస్యపై చర్చించే నిమిత్త అరబ్‌లీగు రాజకీయసంఘం మార్చి 10 వ తేదీని సమావేశం జరుపుతుందని లీగు కేంద్ర కార్యాలయం నేడు ప్రకటించింది

ఇక్కడి అరబ్, ముస్లిం సంస్థలు ఈరోజున బహిరంగ సమావేశంజరిపి అరబ్‌లీగులీగు సభ్యదేశాలు మొరాకో సమస్యనువిక్యరాజ్య సమితిలో ప్రవేశపెట్టాలని కోరుతూ తీర్మానించినవి ఈసమావేశలో లీగు ప్రధాన కార్యదర్శి అజజం పాషా రిఫ్ వాయకుడు అబిద్ ఎల్‌కరీమ్ కూడా పాల్గొన్నారు

(2-వ పేజీ చూడుడు)

ప్రస్తుతజెక్ ప్రభుత్వ విధానంపట్ల అసమ్మతి సూచకంగాడా.కట్రోష్‌విల్ రాజీనామా

భారతదేశం వదలివెళ్లేముందు ప్రాగ్ అధికారులకు ఢిల్లీలోని రాయబారి వ్రాసిన లేఖ వివరాలు

ఇండియాలో రాయబారిగా తన పదవికి రాజీనామా ఇస్తూ, అందుకు రాజకీయములైన అభిప్రాయభేదాలే కారణం అని ఛెకోస్లొవేకియా ప్రభుత్వానికి రాయబారి డా॥ బి జి క్రట్రోష్‌విల్ ఒక లేఖ వ్రాసారు

జరిగిన మూడు సంవత్సరాలుగా అంటే కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలు జెక్ జాతి అనుభవిస్తున్న యాతనలకు బహిరంగంగా ఆమోదాన్ని తెలియ జెప్పడం అన్నదే ఈ తన రాజీనామా యొక్క ఉద్దేశ్యం అని గూడా ఆయన ఈ లేఖలో స్పష్టం చేసారు.

మామూలు సంప్రదాయం ప్రకారం ఆయనఈ ఉత్తరంమీద సంతకం చేస్తూ తన్ను మాజీ రాయబారి క్రిందనే పర్తించుకున్నారు అయినా ఈ ఉత్తరం అంది తిరిగి ఎవరికో ఆ బాధ్యత అప్పగించేటంత వరకు మాత్రం ఆయనయే రాయబారిగా పనిచేయవలసి వుంటుంది మరి క్రిందటి గురువారం నాడు ఆయన ఢిల్లీని వదిలి అయిపు లేకుండా పోయినారు

డా॥ క్రట్రోష్‌విల్ తన రాజీనామా ఉత్తరాన్ని జెక్ భాషలో వ్రాసారు దాని సారాంశం ఈ క్రింద పొందుపరచస్తున్నాం

"1948లో జెకోస్లొవేకియాలో రాజకీయములైన మార్పులు జరిగాయి అవి జరిగి ఇప్పటికి మూడు సంవత్సరాలయింది కాని ఈ

(2-వ పేజీ చూడుడు)

తుంగభద్ర ప్రాజెక్టు

రాయలసీమకు మంత్రి సంజీవరెడ్డి హామీ

కడప, మార్చి 7 మద్రాసు ప్రభుత్వ మద్యనిషేధ శాఖామంత్రి గౌ॥ నీలం సంజీవ రెడ్డిగారు, కోడూరు గ్రామంలో గాంధి విగ్రహమును ఆవిష్కరించిరి మహాపురుషుల ఆదర్శాలను అనుసరించకుండా కేవలం వారి శిలా విగ్రహాలను ప్రతిష్ఠించినంత మాత్రమున ప్రయోజనమేమీ లేదని రెడ్డిగారు ఆ సందర్భంలో హెచ్చరించిరి

తనకు సమర్పింపబడిన వివిధ సన్మాన పత్రములకు సమాధాన మొసంగుతూ ఏమైనా సరే తుంగభద్ర ప్రాజెక్టుపని ఆగబోదని, విద్యుద్యుత్పత్తి కేంద్రం పూర్తిగా అభివృద్ధి అగుటకు కొన్నియేండ్లు పడితే పట్టువచ్చునని రెడ్డిగారు రాయలసీమ ప్రజలకు అభయమిచ్చిరి

పరిపాలన మంత్రుల చేతుల్లో లేదు

బీహారు ఆర్థికమంత్రి ఉద్ఘాటన

పాట్నా మార్చి 6: ఈనాడు దేశం యొక్క పరిపాలన అంతా పాలామట్టుకు కార్యదర్శుల చేతులగుండానే జరుగుతున్నది ఆఫీసు కాగితాలమీద వారు పెట్టే సిఫార్సులనుబట్టి మంత్రులుకూడా, ఒక్కొక్కప్పుడు తమ ఇచ్ఛకు విరుద్ధంగాకూడా పంతాలు పెట్టవలసివస్తు ది" అని బీహారు ఆర్థిక మంత్రి అనుగ్రహనారాయణసిన్హాగారుఇవాళ ఇక్కడ ఉద్ఘాటించారు. బీహారు మంత్రివర్గ కార్యాలయోద్యోగుల సంఘం తొలివార్షిక సమావేశంలో వారు ఈనాడు ప్రసంగించారు

"కాబట్టి మన త్రివర్గ కార్యాలయోద్యోగులు ఈసంగతి బాగా గ్రహించి వారి వారి బాధ్యతలను బాగా ఆకళింపుకొని, సదా ప్రజల యోగక్షేమాలకు పాటుపడవలె"నని హెచ్చరించారు

గుంటూరు జిల్లానుండి రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికలు

జిల్లాకోర్టు ఉత్తరువు సస్పెండుచేయమని హైకోర్టులో ఎటీషను

మదరాసు, మార్చి 7 గుంటూరు జిల్లాలో కాంగ్రెసు ఎన్నికలను నిలుపుచేయుచు జిల్లా జడ్జి జారీచేసిన ఇంటరిం స్టేఆర్డరును సస్పెండు చేయమని శ్రీ యస్ కె పాటిల్ (అఖిల భారత కాంగ్రెస్ సంఘమునే నియమించబడిన ఆంధ్ర కాంగ్రెసు ప్రత్యేకోద్యోగి) కోరుతో దాఖలుచేసిన పిటిషను స్వీకరించిన న్యా॥ శ్రీ పంచాపకేశఅయ్యర్ ఇవ్వాళ పార్టీలకు నోటీసు చేయునిమిత్తము మార్చి 18వ తేదీకు వాయిదావేసిరి

గుంటూరుజిల్లాలో కాంగ్రెసు ఎన్నికలను అపుచేయుచు జిల్లాజడ్జి ఒ యస్ 7/50 ద్వారా జారీచేసిన స్టేవుత్తర్వుమీద దరిమిలా చర్యను నిలుపుదల చేయవలెనని పిటిషనర్ కోరిరి

అందుమీద న్యాయమూర్తి విచారించి ప్రతివాదములనువినకుండా స్టే ఇచ్చుటకు వీలు లేనందున పార్టీలకు నోటీసు జారీచేయుటకు వుత్తర్వుచేసి మార్చి 18 తేదీకి వాయిదా వేసిరి

పిటిషనర్ తరఫున శ్రీ ఆర్ కాళేశ్వరరావు హాజరైరి

సౌరాష్ట్రం హోం మంత్రికి బందిపోటు దారుని బెదరింపు

అహమదాబాదు, మార్చి 6 "కుర్యాదగాలూ అన్నలూ ఆయన భార్యా బిడ్డలనూ వారం రోజుల్లోపల జైలునుంచి వదలితివా పరేపరి లేదంటూ వారి 24 మందిని తూకమార్చి, మరిన్ని బందిపోట్లు సాగిస్తున్నాను చూచుకో"మ్మని సౌరాష్ట్రంలో బాగా పేరు మోసిన భూపత్ అనే ఒక బందిపోటు దొంగ సౌరాష్ట్రం హోంమంత్రికి వెదిరిస్తూ ఒక జాబు వ్రాశాడు అతని అన్నలూ, ఆయన కుటుంబాన్ని ఈ మధ్యనే ప్రభుత్వంవారి ఉత్తరువుపుర మేరకు కోట్టులో పట్టివేశారు

జాబు వ్రాయడమే కాదు క్రితం రోజునే కుంకవావ్ అనే ఒక వూళ్ళో అతడూ అతని జట్టు గలిసి ఆరుగురు వ్యవసాయ దార్లను హత్య గావించారు హంతకులను పట్టడానికి పోలీసులు ఎంతగానో పాటుపడు తున్నారు గాని ఇంతదనుకా వారిని పట్టివ వైనంమాత్రం కనిపించలేదు.

పారిస్‌లో అగ్రరాజ్య చతుష్టయ సమావేశం

ఎజెండాపై అంగీకారం కుదుర్చుకునే ప్రయత్నాలుకూడా జరుగలేదట

పారిస్, మార్చి 6 అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగమంత్రుల ప్రతినిధులు ఈ రోజున పారిస్‌లో రెండవ పర్యాయం సమావేశమై అయిదుగంటలసేపు చర్చలు జరిపారు

విదేశాంగ మంత్రుల సమావేశానికిగాను ప్రతిపాదించబడిన ఎజెండాలపై అంగీకారం కుదుర్చుకోవడానికి నేటి సమావేశంలో ప్రయత్నాలు జరుగలేదని పశ్చిమదేశాలప్రతినిధి ఒకడు నేటిరాత్రి ప్రకటించాడు

సోవియెట్ ప్రతినిధి ఆండ్రీగ్రోమికో ఈ రోజున దాదాపు 90 నిమిషాలసేపు ప్రసంగించారు ఆయన వ్యాఖ్య ఫలితంగా నిన్నటి సమావేశంలో గోచరించిన సద్భావసామరస్యాలు అంతరించినట్లు పరిశీలకులు చెబుతున్నారు

పశ్చిమదేశాలు ప్రతిపాదించిన ఎజెండాలో చేర్చబడిన ఆస్ట్రియా శాంతి సంధి సమస్యను ఎజెండాకు అనుబంధ విషయంగా అంగీకరించవచ్చునని గ్రోమికో సూచించారు

ఆయా సమస్యలు మంచి పెద్దలపై చర్చ జరుగరాదని రష్యాయే మొదట సూచించినదని చెబుతూ, ప్రాథమికాలమధ్య తీవ్రత సెలకొనడానికి కలకారణాలన్నిటిని ఎజెండాలో చేర్చడమే ప్రతినిధుల కర్తవ్యమని డాక్టర్ జెస్సప్ చెరోకీలు ప్రకటించారు

తూర్పు జర్మన్ అభ్యర్థన

బెర్లిన్, మార్చి 6 ఈ సంవత్సరాంతంలోగా జర్మనీలో శాంతిసంధి జరుపుకొనవలసినదని తూర్పు జర్మనీ పార్లమెంటు ఈ రోజున బ్రిటిష్, ఫ్రెంచి, అమెరికన్ ప్రభుత్వాలను అభ్యర్థించింది

పారిస్‌లో తయారుచేస్తున్న ఎజెండాలో ఈ విషయం చేర్చవలసినదనికూడా ఈపార్లమెంటు కోరింది

సోవియెట్ ప్రాంతంలో క్రిందటి ఏడాది అక్టోబరునెలలో జరిగిన ఎన్నికల తరువాత పార్లమెంటు స్థాపించారు

పశ్చిమదేశాల ఎజెండా

బోన్, మార్చి 6 సోవియెట్ యూనియన్‌తో సంభాషణలకు పశ్చిమమిత్రదేశాలు తయారుచేసిన ఎజెండాను హైకమిషనర్ అధ్యక్షుడు ఈరోజున పశ్చిమజర్మనీ అధ్యక్షుడు డాక్టర్ అడినోవర్‌కు అందచేశారు

విజయవాడలోని ఆంధ్ర సిమెంటు కంపెనీ తగాదా

నెల్లూరు, మార్చి 7 విజయవాడ యందలి ఆంధ్ర సిమెంటు కంపెనీ కార్యకర్తలకు, పనివారలకు మధ్య తగాదా ఏర్పడినందున ఆ తగాదాను గుంటూరులో స్థావరముగల విజయవాడ ట్రిబ్యునల్ పరిష్కారమునకు నివేదిస్తూ మదరాసు గవర్నరు పారిశ్రామిక తగాదాల పరిష్కార చట్టసూత్రం ఉపయోగపరుతేయున్నారు.

పశ్చిమజర్మనీ అధ్యక్షుడు డాక్టర్ అడినోవర్

విడిపత్రిక వెల 1 అణా

గంటల పంచాంగం

వికృతి సం॥ ఫాల్గున శు॥ ప్రథమ
1951 సం॥ మార్చి 8 గురువారం
సు॥ప్రథమ తా 1 47 పూ॥భా తా 8 28 వర్జ్యం తె 6 10 వ
సు॥ ద్వితీయ మార్చి 9 శుక్రవారం
సు॥ద్వితీయ తా 1 45 ఉ॥భా తా 8 51 శేషర్యం ఉ 7-48 వ

ఆంధ్రపత్రిక

ఒకరోజుకు మించరి ఎంతో పరవడ
ఉత్సాహము కల మన ఒక కగు జా
తీయులకు దేశోపయోగికి పరాయణమై
పరమధర్మపథముల తెలుపు (మహాభారతము)

వికృతి సం॥ ఫాల్గున శు॥ ప్రథమ
గురువారం

జర్మనీ అగ్రరాజ్యాల విధానము

తూర్పు - పశ్చిమ రాజ్యముల సంఘర్షణకు దారి తీయగల వివాదముల పరిష్కారమునకు రెండు సంవత్సరముల తదుపరి ప్రయత్నములు ప్రారంభమైనవి అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగమంత్రుల ప్రతినిధులు ప్రస్తుతము పారిస్‌లో సమావేశమై అగ్రరాజ్య చతుష్టయ సమావేశ చర్చనీయాంశముల జాబితా తయారు చేయుటకు సంప్రతింపులు జరుపుచుండిరి నాలుగు రోజులుగ చర్చలు జరుపుచున్నను చర్చనీయాంశముల జాబితాపై నాలుగు రాజ్యముల ప్రతినిధులు సమాధానమునకు రాజాలకుండిరి ఈ లోపున పశ్చిమజర్మనీ ప్రభుత్వమునకు అదనపు అధికారములు ఇచ్చుటకు బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు నిర్ణయించినవి ఈ నిర్ణయము హర్షింపతగినదే అయినను అగ్రరాజ్య చతుష్టయ సమావేశము జరుగుటకు ముందు పశ్చిమరాజ్యములు ఈచర్య తీసుకొనుట రాజనీతిజ్ఞతతో కూడుకొనియుండ లేదని చెప్పవలెను తూర్పు-పశ్చిమ జర్మనీల సమైక్యతకు కూడ ఈ నిర్ణయము ప్రతిబంధకము కావచ్చును యుద్ధానంతరమునకు ఫ్రాంక్-పశ్చిమ సంఘర్షణలకు దారి తీయగల వివాదాస్పద విషయములన్నియు పరిష్కారమైన జర్మనీ, జపాన్ శాంతి ఒడంబడిక పరిష్కారము సులభము కాగలదు జపాన్, జర్మనీల విషయములో పశ్చిమ రాజ్యములు అనుసరించుచున్న విధానములు సంఘర్షణను నివారించుటకుగాక, సన్నిహితము చేయుటకే తోడ్పడుచున్నవి

పశ్చిమ జర్మనీ ప్రభుత్వమునకు పశ్చిమ రాజ్యములు ప్రసాదించిన క్రొత్త అధికారములవలన దేశాంగ వ్యవహారములపై సంపూర్ణాధికారము లభించుటేగాక వర్తక విదేశాంగ వ్యవహారములపైకూడ పరిమిత యాజమాన్యము లభించినది కమ్యూనిస్టేతర రాజ్యములతో జాన్ ప్రభుత్వము వర్తక, రాజకీయ సంబంధములను ఏర్పరచుకొనవచ్చును సోవియట్ రష్యా జర్మనీ సమస్యా పరిష్కారమునకు చేసిన ప్రతిపాదనల ప్రకారము 1952 సంవత్సరాంతము లోపున అక్రమిత సేనల ఉపసంహారము జరుగవలసియున్నది జర్మనీ శాంతి ఒడంబడిక, సమైక్యతకు సంబంధించి రష్యా ఒక పంచసూత్ర ప్రణాళికను ప్రతిపాదించనున్నది ఈ ప్రణాళికాంశములను పశ్చిమ రాజ్యము లిదివరకే తిరస్కరించియుండెను అట్లే పశ్చిమ రాజ్యముల ప్రతిపాదనలను సోవియట్ రష్యా తిరస్కరించియుండెను ఆరువత్సరములు అనుసరించుచున్న ఈ విధానములవలన ఏర్పడిన పరిస్థితులను తొలగించుటకే అగ్రరాజ్య చతుష్టయ సమావేశము జరుగవలసియున్నది ఆ సమావేశము జరుగునపుడైనను పశ్చిమరాజ్యములు ఆక్రమణ శాసనమును సవరించుట వాయిదా వేసిన బాగుండెడిది

రష్యా పైఖరే జపాన్ జర్మనీ శాంతి ఒడంబడికలను పూర్తి చేయుటకు ప్రతిబంధకమైనదని తిరిగి ధృవపడినది, పశ్చిమ రాజ్యములు ఆ కార్యక్రమమును సులభముగ పూర్తిచేయవచ్చును మిత్రరాజ్య ఆక్రమణ సంఘ నిర్ణయమువలన పరిస్థితులు విషమించు అవకాశమే ఎక్కువగా కన్పించుచున్నది

అవసరవస్తు సంపాదనలో అమెరికా సహాయం,

భారతప్రభుత్వం అభ్యర్థిస్తున్నదని ప్రధానమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ మార్చి 6 భారతదేశం సర్వసౌకర్యమైన విషయాలలోనేగాక తనకు ముఖ్యంగా అవసరమైన వస్తుసంపాదన విషయంలో గూడా అమెరికా సహకారాన్ని అర్థిస్తున్నదని ప్రధాని పండిట్ నెహ్రూ అమెరికా నుంచి వచ్చిన 'సాటర్డే రివ్యూ ఆఫ్ లిటరేచర్' పత్రికా సంపాదకునితో మాట్లాడుతూ ఉదాటించారు.

తాను సంవత్సరాన్నరక్రితం అమెరికా వెళ్లినప్పుడు అచ్చట ఆహారధాన్యాల సహాయం విషయమై చేసిన ప్రసక్తిని ఎత్తుకొని అప్పుడే నాకు భారతదేశం అమెరికా నుంచి ఎట్టి సహాయమైనా పొందడానికి సిద్ధంగా వున్నదని చెప్పగా అట్టి సహాయం అవసరమే లేదని శాస్త్రిగారు అమెరికాలో కొందరు ప్రచారంచేయడం తనకు ఆశ్చర్యం కలించిందని పండిట్ నెహ్రూ ఈ సందర్భంలో ఆయనతో అన్నారు

అమెరికన్ సెనేటర్ హెచ్చరిక

వాషింగ్టన్, మార్చి 6 ఇండియాకు అమెరికా సహాయంచేసే సందర్భంలో ఆదేశం అణుశక్త్యుత్పాదక ద్రవ్యాల ఎగుమతుల విషయమై కల్పించిన ఆటంకాలను గుర్తుంచుకోవలసిందిగా సెనెటర్ బర్డ్ మేబ్యాంక్ నేడు అమెరికా విదేశాంగవ్యవహారాల సంఘాన్ని కోరారు

ఇండియా యిట్టి అణుశక్త్యుత్పాదకములైన ఇసుకలు కడుగుగా ఉన్నాయని అమెరికా ఈవిధంగా ఒక దేశానికి సహాయం చేసేముందు అందుకు తగిన ప్రతిఫలాన్ని పొందదగవలటను గూర్చి గూడా విచారించడం యోగ్యమని ఆయన పాదించారు

భారతదేశానికి పాకిస్తాన్ ఆహారధాన్యం సప్లయి

కరాచీ, మార్చి 6 ఇండియాకు కావలసిన ఆహారధాన్యాలను పరీక్షచేసుకోడానికిగాను భారతప్రభుత్వ ప్రతినిధులు ఏతెంబరంలో నైనా పాకిస్తాన్‌కు రాగలరని పాకిస్తాన్ ఆహారమంత్రి హైదాజా అబ్దుల్కాదర్ నేడిచ్చిన వెల్లడిచేశారు

ఈ ఆహారధాన్యాలను ఇండియా తనకు పాకిస్తాన్‌కు ఫిబ్రవరి 25 వ తేదీనాడు జరిగిన వర్తక సమాధానాన్ని అనుసరించి కొంటున్నది

ఈఒప్పందంప్రకారం పాకిస్తాన్ ఇండియాకు వచ్చే రెండు సంవత్సరాలలోనూ 7 లక్షల 78 వేల టన్నుల ఆహారధాన్యాలను సరఫరాచేయడానికి అంగీకరించింది

నేపాలులో కిరాతుల స్వాతంత్ర్యోద్యమం

కాట్మాండు మార్చి 6 నేపాలులోకిరాతులు అనబడే తెగవారు నేపాలు లోని యీశాన్యభాగములోని 4 జిల్లాలయందు స్థిర నివాసులుగా ఉంటున్నారు ఈ 4 జిల్లాల ప్రాంతము తమకొక స్వతంత్ర రాష్ట్రముగా ఏర్పడవలెనని అందోళన చేయుచున్నారు కిరాతనాయకులలో కొందరు నేపాలు మహారాజు తిరిభువన్ వీరవిక్రమ్ షాకు సన్నిహితులు కిరాతనాయకులలో కొందరు ప్రచారంచేయడం తనకు ఆశ్చర్యం కలించిందని పండిట్ నెహ్రూ ఈ సందర్భంలో ఆయనతో అన్నారు

అమెరికన్ సెనేటర్ హెచ్చరిక

వాషింగ్టన్, మార్చి 6 ఇండియాకు అమెరికా సహాయంచేసే సందర్భంలో ఆదేశం అణుశక్త్యుత్పాదక ద్రవ్యాల ఎగుమతుల విషయమై కల్పించిన ఆటంకాలను గుర్తుంచుకోవలసిందిగా సెనెటర్ బర్డ్ మేబ్యాంక్ నేడు అమెరికా విదేశాంగవ్యవహారాల సంఘాన్ని కోరారు

ఇండియా యిట్టి అణుశక్త్యుత్పాదకములైన ఇసుకలు కడుగుగా ఉన్నాయని అమెరికా ఈవిధంగా ఒక దేశానికి సహాయం చేసేముందు అందుకు తగిన ప్రతిఫలాన్ని పొందదగవలటను గూర్చి గూడా విచారించడం యోగ్యమని ఆయన పాదించారు

భారతదేశానికి పాకిస్తాన్ ఆహారధాన్యం సప్లయి

కరాచీ, మార్చి 6 ఇండియాకు కావలసిన ఆహారధాన్యాలను పరీక్షచేసుకోడానికిగాను భారతప్రభుత్వ ప్రతినిధులు ఏతెంబరంలో నైనా పాకిస్తాన్‌కు రాగలరని పాకిస్తాన్ ఆహారమంత్రి హైదాజా అబ్దుల్కాదర్ నేడిచ్చిన వెల్లడిచేశారు

ఈ ఆహారధాన్యాలను ఇండియా తనకు పాకిస్తాన్‌కు ఫిబ్రవరి 25 వ తేదీనాడు జరిగిన వర్తక సమాధానాన్ని అనుసరించి కొంటున్నది

ఈఒప్పందంప్రకారం పాకిస్తాన్ ఇండియాకు వచ్చే రెండు సంవత్సరాలలోనూ 7 లక్షల 78 వేల టన్నుల ఆహారధాన్యాలను సరఫరాచేయడానికి అంగీకరించింది

జెక్ రాయబారి రాజీనామా

(1-వ పేజీ తరువాయి)

మూడు సంవత్సరాలలోను ప్రజలకు ఇచ్చిన హామీలను భంగంకలుగుచుండు తప్పు మరొకటి జరగలేదు జెక్ రాజ్యాంగ యొక్క స్వాతంత్ర్య, గౌరవ మర్యాదలకు అనాగరిక పోకడ తప్ప జరిగింది మరొకటి లేదు తన మనస్సు ఏమిటో చెప్పుటలోనే పొరపాటుకాక ఈ జాతికి లేకుండా పోయింది పైగా దీనికి స్వతంత్రమైన విదేశాంగ విధానంగాని, ఆ తరంగిక విధానంగాని, లేకుండాపోయింది అబద్ధపు నినాదాల అడుగున యుద్ధ పరికరాలను నిర్మించడానికి తప్ప, జెక్ కార్మికశక్తి మరొక దానికు ఉపయోగింపబడక పోవడం గూడా జరిగి పోతున్నది ఇది తా నన్ను బాగా కలత పెట్టింది

1918 అనంతరము జెక్ స్వాతంత్ర్యం బిరోపాకు ప్రాణ ప్రదంగా భాసించింది ఇప్పుడుగాని మరిముందుగాని, అట్టి సంబంధం ఎట్లా వుండాలో నిర్ణయించుకోవడం జెక్ రాజ్య ప్రతిష్ఠను ప్రపంచంలో ఇనుమడింప చేయగల సైనిక ధళాలను రూపొందించడం, ప్రపంచ చేత బిరోపాచేత కూడా జెకోస్లావేకియా అవసరాన్ని గుర్తింప చేయడం ఇవే మన ముఖ్య సమస్యలు

చరిత్రాత్మకమైన ఇట్టి కార్య భారాన్ని నిర్వహించడంలో జెక్ ప్రజల స్వాతంత్ర్యాన్ని వారించగలహక్కు మీకులేదు ప్రజలయొక్కయు జాతుల యొక్కయు స్వాతంత్ర్యమైన మనికియే చరిత్రయొక్క ఉద్దేశంగాని, సంప్రదేశంగాని అయివున్నదన్న సంగతిని మీరు విస్మరిస్తున్నారు అదేకాక ఏ ప్రభుత్వం ఎట్టిపని చేసినా అందుకు ఉపాదానం మనుష్యవ్యక్తి అన్న విషయాన్ని గూడా మీరు మరిచి పోతున్నారు ఈ విషయాలు మరిచిపోయి మీరు వ్యక్తి వ్యక్తి మధ్యభేదాన్ని నెత్తి కొట్టుతూ క్రమపేరిట మనుష్యులను శిక్షిస్తూ, వారిలో ఒక ఉదాసీన భావాన్ని కల్పి చిడుతే, సృజనాత్మక శక్తి సామర్థ్యాలు వారిలో సమసిపోయేటట్లునూ, విజ్ఞానంఅంటే వారికివున్న జిజ్ఞాస చచ్చిపోయే టట్లున్నూ చూస్తున్నారు

వ్యక్తిస్వాతంత్ర్యత అంటూ లేకుండా సమష్టి స్వాతంత్ర్యత అంటూ ఏర్పరించ బడులేదన్న విషయాన్నిగూడా విస్మరించిన కారణంచేత మీరు దేశంలో నిర్ధ పరిణామములు, పిరికితనానికి రూపాలు అయిన పరిస్థితులను దేశంలో సృష్టిస్తున్నారు శాంతి అన్నది జెక్ జాతికి జీవకళ్లగా వుంటున్నది అట్టిజాతికి మీరు ద్వేషాన్ని, కావేషాన్ని ఎక్కిస్తూ దాని యొక్క నిలకుణ స్వరూపాన్నే మట్టిపాలు చేసి వేస్తున్నారు

ఒక మనిషి ఏమి అలోచనలు చేస్తున్నాడో అన్నది అతని చేతలలో గాని కన్పించదు ఇప్పుడు మీ చేతలనుబట్టి జెక్ ప్రజ ఎంతటి భావదారిద్ర్యం పొందారో తెలిసి జాలిపోతున్నాను మీరెయిదనుల ధిక్కరిస్తున్నారు రాయబారిగా జాపదనికి రాజీనామా నిస్తున్నాను

శాయీ పదనికి రాజీనామా ఇస్తున్నానేగాని, ఇంతవరకు నేను నమ్ముకొనివచ్చిన ఆశయాలను వేటిని వదులుకోవడం లేదు పరిణామం అన్నది మార్పు అన్నది చరిత్ర యొక్క నిసర్గలక్షణం ఒక కొత్తయుగాన్ని దానికి తగిన కొత్తపరిస్థితులను సృష్టించడానికి పదార్థులు, ఆలోచనలు, గూడా కొత్తవై తీరాలని జాతి సంతదనుజపరంగా వుండాలని జెక్ ప్రజలలో అధికసంఖ్యాకులు నమ్ముతున్నట్లే నేనూ నమ్ముతున్నాను కాని ఒకజాతి, ఒకదేశం తన అభివృద్ధిని అట్టి అభిరుచాన్నిబట్టి పోవాలిగాని, వరోపైనుండి రుదుతున్నదాన్నిబట్టి పోవడం తగదు నేను జెక్ ప్రజలను దిగజారిపోవడం లేదు భవిష్యత్తులో నమ్మకంవుంచి పనిచేయాలని, స్వాతంత్ర్యం అన్నా, ఋజుత్వార్థం అన్నా పూర్వంవారికివున్న నమ్మకాన్ని పటుదలను వదలిపెట్టవద్దని వారిని అర్థిస్తున్నాను అఖిల మానవ శ్రేయస్సుకోసం పనిచేయవలసిందిగా వారిని కోరుతున్నాను మానవజీవితంలో మనుష్యులంతా ఒకటేకాక దుష్టశక్తులలో ద్వేషం పుంతధివించి వుంటుంది మన జాతిక జాతిని ఈ శక్తులున్నంచి గట్టెక్కించ గలదని, సర్వప్రజా శ్రేయస్సును పాటించడంలో తిరిగి మనవంతు పాత్ర మనం నిర్వహించగలమని నాకు గట్టినమ్మకం వుంది "

—'స్టేట్స్‌మన్' పత్రికనుండి

బ్రిటనుకు జకోస్లావేకియా రాయబారి ప్రయాణము

పాంథాయి, మార్చి 8 ఫిల్లీయందలి జకోస్లావేకియా రాయబారి శ్రీ క్రాటోచిల్ గత శనివారమునాడు సింధియాబారిగాన 'జలఅజన్' లో పాంథాయినుండి బ్రిటనుకు బయలుదేరి వెళ్లెనని విశ్వారణచేయగా తెలియవచ్చినది తానువెళ్లేటప్పుడు తన కుటుంబీకులతో కలుపకుండా తన టికెట్టుకొని అయన వెళ్లినని తెలియుచున్నది అయన జకోస్లావేకియా రాయబారియని నాకాలంపెని అధికారులకు తెలియదు తుతని అంతర్ధానము ఢిల్లీలోసంచలనము కలిగించెనని పాఠకులకు తెలిపియున్నది

సాక్షిబోసులో కాంగ్రెసు అధ్యక్షుడు

న్యూఢిల్లీ, మార్చి 6 ఒక లండం కేసులో సాక్షిగా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ యీ వూళ్లోని ఒక కోర్టులో ఇవాళ బోనెక్కారు కేంద్ర రవాణాశాఖ అడిషనల్ జనరల్ ఆఫీసులో పనుక ఉద్యోగిగా ఉండినట్టి జి యస్ భాట్నాగర్ అనే ఆయన యీ 500 రుపాయల ఒకానొక సంస్థకు ధరావత్తు పెట్టి బాధపు ఇప్పించాడని కేసు యీ లంచం పంగతి అగంస్థవారు తనకు స్వయంగా చెప్పినట్లు - కాంగ్రెసు అధ్యక్షుడు సాక్ష్యమిచ్చాడు

పాకిస్తాన్ విదేశాంగ మంత్రి ప్రతిపాదనలు

(1-వ పేజీ తరువాయి)

ప్రాంత ప్రతినిధి తన ప్రసంగంలో ఈ కింది అంశాలను వివరించారు

"కాశ్మీర్ సమస్య భద్రతా మండలిలో ఎన్నో సార్లు చర్చకు వచ్చినదికాని అభివృద్ధి మాత్రం ఏమీ కనిపిం చదు కిందటి సమావేశాలలో భారత ప్రతినిధి మాట్లాడుతూ, వ్యవహారాన్ని అతిసులభంగా తేలిసేలా ప్రయత్నించారు మండలి సర్ ఓవెన్ డిక్సన్ సూచనలను ఆమోదించి వ్యవహారాన్ని ఉభయ పక్షాలకూ వదలివేస్తే సరిపోతుందని ఆయన అన్నారు అంటే కాశ్మీర్ విషయమై చేసేదేమీలేదని భద్రతా మండలి అంగీకరించాలన్నమాట కాని సమస్యను అట్లా వదలివేస్తే అది చేయి మిగిలిపోవచ్చును చేయి మిగిలిపోతే ఏమి జరుగుతుందో ఎవ్వరూ చెప్పలేరు

నేను చేయదలుచుకున్నది వెంటనే చర్య తీసుకొనటం అవసరమనీ, ఈ పేక్షించటం ప్రమాదకరమని మండలికి విన్నవించటం

పరిష్కారానికి లోగడజరిగిన ప్రయత్నాలు భగ్నమైనవని స్పష్టపరచుటం

కాశ్మీరులో ఇండియా ఉనికి

భారత ప్రతినిధివాదముంతా ఒక్క అంశం మీద ఆధారపడిఉన్నది న్యాయరీత్యా ఇండియా కాశ్మీర్‌ని పొందినదని చెప్పటమే ఆ అంశం కాని అసలు విషయ మేమిటంటే కాశ్మీర్‌లోని హిందూపాలకుడు ఇండియాలోని హిందూనాయకులతో కుట్రపన్ని, కాశ్మీర్ ప్రజలను బలిపుచ్చుకున్నారు 1947 జూలైలో ప్రముఖ హిందూనాయకులు కాశ్మీర్ వల్లి తమ సూచనకు అంగీకరించమని ఒత్తిడిపెట్టారు కాశ్మీర్ డెమొక్రటిక్ యూనియన్ అధ్యక్షుడు ప్రేమనాథ్ బజాజ్ కాశ్మీర్మనుగురించి అసలువిషయం అన్న పుస్తకంలో షేక్ అబ్దుల్లా ఒక లేఖను వ్రాస్తూ మహారాజు ఇండియాలో చేరాలన్న కోరికను వెల్లడించినట్లు తెలియజేశారు 1947 అక్టోబర్ 26 వ తేదీన మహారాజు ఇండియాను ఆహ్వానించగా, విమానాలమీదనేనలు తెల్లవారి కొని తమ కళ్లలో లాలనచటంలో తోడ్పడే నిమిత్తం మహారాజు ఆహ్వానంమీద వచ్చినట్లు ఇండియా చెపుతున్నది ఇండియాలో కాశ్మీరు చేరాలని మహారాజు ప్రభుత్వానికి అనుగుణంగానే వ్యవహరించినట్లు ఇండియా అబద్ధాలను ప్రభుత్వానికి నియమించటం జరిగినది ఇండియా ఘనతను కోరుతూ, తాను అబద్ధాలకు అధికారం ఇవ్వబోతున్నట్లు మహారాజు వెల్లడించాడు

కాశ్మీర్ పాకిస్తాన్‌లో చేరాలని జాతీయోద్యమం బలపడకుండా అణచటానికి జరిగిన కుట్రలో ఇదొక భాగం షేక్ అబ్దుల్లా భారతప్రధాని నెహ్రూకి వ్యక్తిగతమిత్రుడు ఇంతేకాక కాశ్మీర్ విమోచనోద్యమం ముందుకుసాగి 'ఆజాద్ కాశ్మీర్' ప్రభుత్వం ఏర్పాటు చేయబడింది

సేనలను ఉపసంహరించి, స్వేచ్ఛగా జనజాత్యాన్ని నిర్వహించడానికి కూటట్లో ఇండియా అంగీకరించినప్పటికీ, క్రియల్లో కనబడదు

ఇండో పాక్ సంప్రదింపులు

8 11 47 తేదీన పండిత నెహ్రూ ఒక తంతివార్తలో కొండజాతులను ఉపసంహరించే బాధ్యతను పాకిస్తాన్ తీసుకోకపోతే, దాడిదారులు వల్లిపోయి, శాంతి భద్రతలు సెంటర్న్ తిరవాతి ఇండియా సేనలు వల్లిపోగలవనీ, ఆ తిరవాతి జనవాక్య నిర్వహణను జరపమని ఇండియా, పాకిస్తానులు సమితిని కోరాలనీ ప్రతిపాదించారు తిరవాతి ఇండియా, పాకిస్తాన్‌ల ప్రతినిధులకు అనేక సంప్రదింపులు జరిగినవి కాని, పై అంశాలను అమలుజరపటానికి ఇండియా సుముఖత చూపలేదు

జనవాక్యాన్ని నిర్వహించ కలపవదని సమితిని కోరటానికి బదులుగా, పాకిస్తాన్ దురాక్రమణదారులకు తోడ్పడుతున్నట్లు ఇండియా ఫిర్యాదుచేసినది సమితి ఉభయులవాదాలను విని జనవాక్యనిర్ధారణకు పరిష్కారమార్గమని చెప్పినది

భద్రతామండలి అభిప్రాయం

స్వేచ్ఛగా జనవాక్యనిర్వహణ జరగాలంటే, విదేశీసేనల ఉపసంహరణ శాంతిభద్రతల స్వదేశాగమనం, జనవాక్యసంబంధంలో ఒత్తిడి ప్రయోగించని ప్రభుత్వస్థాపన, అనే అంశాలు అత్యవసరమని మండలిలో ఫ్రాన్స్ ప్రతినిధి స్పష్టంచేశారు మిగిలినవారు జాలామంది కూడా ఈ అభిప్రాయాలనే వెల్లడించారు

ఇండో-పాక్ వైరుధ్యం

మండలి వైరుధ్యాన్ని పెంచే చర్యలుతీసుకోవద్దని కోరినప్పటికీ, మొత్తంకాశ్మీరును ఆక్రమించాలనే ఇండియా నిశ్చయించినది సైనికచర్యద్వారా వ్యవహారాన్ని తేల్చుకోవాలని ప్రయత్నించినది. ఆఖరికిపంజాబ్ కరువు నీటినిపంచడానికి కూడా విరాకరించినది

అప్పుడుసమితి కాశ్మీర్ సమస్యని నియమించట అదిచేసిన తీర్మానాలను ఇండియా పాకిస్తాన్‌లు అంగీకరించటం జరిగినది,

ఇండో-పాక్ ఒప్పందం

ఈ తీర్మానాల అనుసరించి ఇండియా, పాకిస్తాన్‌లు తమసేనల్లో అధికభాగాన్ని ఉపసంహరించి, శాంతిభద్రతలకోసం స్వల్పంగా బలాలను కాశ్మీర్, ఆజాద్ కాశ్మీర్ బలాలను ఉంచి, జనవాక్యాన్ని సమితి పర్యవేక్షణకు నిష్పక్షపాతమైన జరగాలని ఒప్పందం చేసుకున్నవి కాని అసలు తీర్మానాల్లో ఈ అంశాలు లేవని ఇండియా వాదిస్తున్నది

ఒక పక్షానికి చెందిన సేనలు కాశ్మీర్‌లో ఉంటే జనవాక్యం అసాధ్యమని మండలి మొదటినుంచీ గుర్తించినది ఇంత వరకూ యుద్ధ విరమణ ఒప్పందం జరగ వప్పటికీ, పాకిస్తాన్ కొండజాతులనూ, తన సేనలనూ ఆజాద్ కాశ్మీర్ నుంచి ఉపసంహరించినది

ప్రస్తుత ప్రతిష్టంభన ఇండియా తన సేనలను ఉపసంహరించటానికి అంగీకరించక పోవటల వల్లనే జరిగినది కూటలలో తన కాశ్యతిలను గుర్తిస్తూ, చేర్లో తోసివేయడమే ఇండియా చేస్తున్న పిత్తులు యుద్ధ విరమణ వ్యవధిలో అజాద్ కాశ్మీర్ సేనలు స్వల్పంగా భారతసేనలు మాత్రమే ఉండాలని సమితి కమిషన్ 1948 ఆగస్టులో స్పష్టపరచి ఉన్నది

ట్రూమాన్-అట్లీ విజ్ఞప్తి

పరిష్కార నియమాలకానికి అంగీకరించవలసినదని ప్రెసిడెంట్ ట్రూమాన్, ప్రధాని అట్లీ చేసిన విజ్ఞప్తిని పాకిస్తాన్ ఆమోదించింది ఇండియా నిరాకరించింది

సమితి మధ్యవర్తి మెక్ నాటన్ కాశ్మీర్ ప్రభుత్వ సేనలను రద్దు చేయమని కోరిన సూచనను ఇండియా నిరాకరించింది కమిషన్ 1949 జనవరి తీర్మానం ఈ కోరికను స్పష్టపరిచే ఉన్నప్పటికీ ఇండియా ఈ విధంగా చేసింది ఇకముందు పోరులు జరగరని పాకిస్తాన్ ఇచ్చిన హామీలను ఇండియా గుర్తించక, కాశ్మీర్ నిక్షణకే తానుఉన్నట్లు చెప్పుతున్నది

కామన్వెల్త్ సమావేశం

ఈజనవరిలో జరిగిన కామన్వెల్తు సమావేశాలలోకూడా భారత ప్రధాని యీ సాకునే చెప్పారు ఇండియా సేనలు ఉండగా స్వేచ్ఛగా జనవాక్యం జరగదని కామన్వెల్తు ప్రధానులు గుర్తించారు కనుక 8 ప్రతిపాదనలు చేశారు

(1) జనవాక్యనిర్వహణ సమయంలో కామన్వెల్తు సేనలను నిలపట యీ ప్రతిపాదనకు పాకిస్తాన్ అంగీకరించగా ఇండియా నిరాకరించింది (పాకిస్తాన్‌కూడా నిరాకరించినట్లు ఆస్ట్రేలియా, కెనడా ప్రధానులు ప్రకటించారు)

(2) ఇండియా పాకిస్తాన్‌ల సంయుక్త సైన్యాన్ని నెలకొల్పటం

(3) జనవాక్య నిర్వాహకుడు స్థానిక ప్రజల్లోనుంచి పనిని యేర్పాటు చేయటం. దీనికికూడా పాకిస్తాన్ అంగీకరించగా, ఇండియా నిరాకరించింది

ఇండియా తాను మత ప్రాధాన్యతా రహిత దేశాన్నని, అల్పసంఖ్యాకులకు రక్షణఉన్నదనీ, కాశ్మీర్ హిందూ ముస్లిం సమస్య కాదనీ కబుర్లుచెపుతున్నది కాని జనాగఢ్ విషయంలో యిదంతా నిజమైనదేనా?

మతం, జనాభా, సంస్కృతి, భూగోళ పరిస్థితి వ్యాపారం, ఆర్థిక బంధాలు- ఈ అన్ని కారణాలవల్లనూ కాశ్మీర్ పాకిస్తాన్‌కే రావలసి ఉన్నది కాని జనవాక్యం ద్వారానే తేలాలని మేము కోరుతున్నాము"

జునాగఢ్ పాకిస్తాన్‌లో చేరగా ఇండియా దానిని సవాలు చేసినది హైదరాబాద్ పాలకుడు స్వతంత్రగా ఉండాలని నిశ్చయించగా ఇండియా దానిని తోసివేసినది "ఒప్పందం చేసుకున్నది భద్రతామండలికి జునాగఢ్‌ని భారతసేనలు బలాత్కారంగా ఆక్రమించుకున్నట్లు తెలుసు అసమస్యను కూడ మండలి నిర్ణయించవలసి ఉన్నది హైదరాబాదుమీద కూడ ఇండియా దురాక్రమణ జరిపి ఉన్నది మొత్తానికి ఇండియా దురాక్రమణ కార్యక్రమం సాగిపోతున్నదిగా

"కాశ్మీరు ప్రభుత్వం సర్వస్వతంత్రమైనదే"

పాకిస్తాన్ దుష్ప్రచారము ! భారతప్రభుత్వ ప్రతినిధి ఖండన

ఢిల్లీ, మార్చి 6 జమ్మూ కాశ్మీర్ సంస్థానములో స్వతంత్ర స్వపరిపాలనాధికారము ఉన్నట్లుగా ఒక కపటనాటకము ఆడుతున్నారేగాని అచటి ప్రభుత్వాధికారమంతయును ఇండియా ప్రభుత్వమే నిర్వహించుచున్నదని పాకిస్తాను ప్రభుత్వమొక దుష్ప్రచారమును సాగించుచున్నది ఇందుకు సమాధానముగా ఇండియా ప్రభుత్వ ప్రతినిధి యొకరు ఢిల్లీలో యిట్లు వెల్లడించిరి సైనిక వ్యవహారములలోను, విదేశాంగవ్యవహారములలోను, రైళ్ళు వర్తకాల రవాణారీతి విషయములలోను మాత్రమే ఇండియాగవర్నమెంటు కాశ్మీరు సంస్థానమునందు అధికారము వహించియున్నది ఈ మూడు అంశములలో మాత్రమే కాశ్మీరునందు ఇండియా ప్రభుత్వం అధికారం వహించి యున్నదని ఐక్య రాజ్యసమితియందు భారత ప్రభుత్వ ప్రతినిధియైన బి యన్ రావుగారు ఇటీవల భద్రతా మండలికి నివేదించియుండిరి కాశ్మీరునందు ప్రజాపరిషత్తు కొనసాగునని ఏర్పాటు చేయవలెనని సంకల్పము ఇండియా ప్రభుత్వ ప్రకటనవల్ల కలిగినదనే మాట అసత్యము

రాజేంద్రప్రసాద్ ఉద్ఘాటన

హిస్సార్, మార్చి 6 కాశ్మీర్ సమస్యా పరిష్కార విషయంలో భారత ప్రభుత్వం ప్రజాభిప్రాయానికి అనుగుణంగానే వ్యవహరించగలదని, ఈ ప్రజలు అవసరంలో ప్రభుత్వానికి బలాన్ని చేకూర్చడం అవసరమని రాష్ట్రపతి రాజేంద్రబాబు నేడిక్కడ ఉపన్యసించారు

ముందు ముందు ఏమి సాధించాలన్నా జాతీయ ప్రభుత్వాన్ని అంతా బలపరచాలి దేశం ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నది అందులో ముఖ్యమైనది ఆహారసమస్య ఈ సమస్యలను, ఈ పరిస్థితులను మనం ధైర్యంతోను, వివేకంతోను పరిష్కరించుకోవలసి వున్నదని రాష్ట్రపతి అన్నారు

బి ఎన్ రావ్ విశ్వాసం

లేకనాస్టర్, మార్చి 6 కాశ్మీర్ లో స్వేచ్ఛగా జనవాక్య నిర్ధారణ జరిగితే అది ఇండియాకే అనుకూలంగా ఉంటుందన్న నిశ్చయాన్ని భారత ప్రతినిధి బి ఎన్ రావ్ నేడిక్కడ రేడియోలో మాట్లాడుతూ వెల్లడించారు

జనవాక్య నిర్ధారణ తరవాత ఇండియాలో 4 కోట్లమంది ముస్లిములు వెళ్ళిపోవలసి యుండ ఇండియాలో మిగిలినట్టి కాశ్మీర్ ముస్లింలలో అనేకమంది తమ దేశం వెళ్ళిపోవలసి యుండ రావుగారు ఇటీవల భద్రతా మండలికి నివేదించియుండిరి కాశ్మీరునందు ప్రజాపరిషత్తు కొనసాగునని ఏర్పాటు చేయవలెనే సంకల్పము ఇండియా ప్రభుత్వ ప్రకటనవల్ల కలిగినదనే మాట అసత్యము

రెండు పోటీ ఫిల్మ్‌లు

లండను మార్చి 6 "కాశ్మీరుకథ" అనే ఫిల్మ్ భారతదేశములో తయారు చేయబడినది కాశ్మీరు వ్యవహారము విషయములు ఇందులో భారతదేశమునే ప్రదర్శించ బడియున్నవి. "కాశ్మీర పోరాటము" అనే ఫిల్మ్ పాకిస్తానుకంతు తయారు చేయబడినది పాకిస్తానుయొక్క దృష్టి కోణమునుగురించి కాశ్మీర వ్యవహారములు యీ ఫిల్మ్‌లో చూపబడినవి పెంటిమెంటు పాకిస్తాను శక్తిమైన ఫిల్మ్‌గను లండనులో ప్రదర్శించుటకై అనుమతి కోరబడెను భారత ప్రభుత్వ పక్షపు ఫిల్మ్‌ను కూడా వీక్షశాలలందు ప్రదర్శించినచో తప్ప అనుమతి యివ్వబడదని లండను కమ్యూనిస్టులు అధికారులు చెప్పిరి అటు పిమ్మట విద్యాబోధనాశాఖవారు విజ్ఞాపనలు చేయగా ఏ పక్షము లేకుండానే ఏప్రిలు 14 తేదీని పాకిస్తాను పక్షపు ఫిల్మ్‌ను ప్రదర్శించుటకన్నదని లండను కమ్యూనిస్టులు అధికారులు అనుమతి యిచ్చిరి కాని యీ లోగా లండనులోని ఒక థియేటరువారు ఇండియా పక్షపు కాశ్మీరు ఫిల్మ్‌ను ఒక ప్రయివేటు ఆసామి వద్దనుంచి సంపాదించిరి ఈ ఫిల్మ్‌ను గత శనివారంనాడు బ్రిటిష్ ఎంపైర్ యూనియన్ థియేటరులో ప్రదర్శించిరి ఏప్రిలు 14 తేదీని పాకిస్తాను పక్షపు ఫిల్మ్‌ను ప్రదర్శించుటకన్నదని లండను కమ్యూనిస్టులు అధికారులు అనుమతి యిచ్చిరి కాని లండనులో ఒక థియేటరువారు ఇండియా పక్షపు కాశ్మీరు ఫిల్మ్‌ను ఒక ప్రయివేటు ఆసామి వద్దనుంచి సంపాదించిరి ఈ ఫిల్మ్‌ను గత శనివారంనాడు బ్రిటిష్ ఎంపైర్ యూనియన్ థియేటరులో ప్రదర్శించిరి ఏప్రిలు 14 తేదీని పాకిస్తాను పక్షపు ఫిల్మ్‌ను ప్రదర్శించుటకు అనుమతి యివ్వబడినది కనుక ఇండియా పక్షపు ఫిల్మ్‌ను కూడా ప్రదర్శించిన

శ్రీకాకుళం జిల్లా చేనేత సత్యాగ్రహ విరమణ

జిల్లా కలెక్టర్ హామీ ఫలితం

శ్రీకాకుళం, మార్చి 6 ఫిబ్రవరి 28 లగాయితూ, కలెక్టర్ కార్యాలయంముందు సాగుచున్న జిల్లా చేనేత కార్మిక సత్యాగ్రహం నేటితో విరమింప బడినది

జీవనోపాధి లేక తీవ్రంగా బాధ పడుతున్న చేనేత కార్మికులకు నెలకు 10/ లు కరువు భృతి యిప్పించవలసినదిగా ప్రభుత్వానికి శిఫారసు చేసెదనని, జిల్లా కలెక్టర్ మిస్టర్ అహమ్మద్ చేనేత సత్యాగ్రహ నాయకులకు హామీ యిచ్చిరి

నెలకు కుటుంబమునకు 10/ లు యిప్పించమని చేనేతవారు అడుగుట న్యాయమేనని అంగీకరించిరి జిల్లా చేనేత సహాయ సంఘము యేర్పాటు చేయబడునని, యీ సంఘము వసూలు చేసిన డబ్బు, చేనేతవారికి పంచబడునని గూడా కలెక్టర్ గారు చెప్పిరి జిల్లా నూలు సలహా సంఘమును యేర్పాటు చేయుటకు, జీవనోపాధి బొత్తుగాలేని కార్మికులకు మైనర్ ఇరిగేషన్ పనులలో పని కల్పించుటకు, కలెక్టరుగారు ఒప్పుకొనిరి జిల్లాకు ప్రత్యేకించిన నూలును నెలనెలా సవ్యంగా సరఫరాచేయవలసినదిగా ప్రభుత్వమును కోరెదమని చెప్పిరి

ఈ హామీలను పురస్కరించుకొని చేనేత సత్యాగ్రహము నేడు విరమింప బడినది

శ్రీ షేక్ అహమ్మద్ గారి యధ్యక్షతన రవివారపు సాయంకాలం సౌన్యాలయందు జరిగిన బహిరంగసభలో శ్రీకాకుళంజిల్లా చేనేత పనివారల సహాయ సంఘం యేర్పడింది జిల్లా కలక్టరుగా రధ్యక్షులుగను శ్రీ కొక్కం లక్ష్మీనర్సింహంగారు ఉపాధ్యక్షులుగను కాశీన బ్రదర్సు కార్యదర్శిగను, టంకాల శశభూషణగుప్త సంయుక్త కార్యదర్శిగను, యింకా 30 మంది సభ్యులు జిల్లానుండి ఎన్నుకోబడ్డారు (స్వ వి)

నూలు కొరతకు కారణం

యు యస్ కు కుటీర పరిశ్రమల సలహాదారు చిత్రాగారి అభిప్రాయం

వెన్నపురి, మార్చి 6 మిత్రరాజ్యసమితి వారి ప్రణాళికలోని 4 వ సూత్రమును అమలు పరుచుటకుగాను మిత్రరాజ్య సమితి తరఫున సలహాదారుగా నియమించబడిన వి ఆర్ చిత్రాగారు బాంగ్‌కాక్ నుండి జెనీవాకు పోవుచూ నే డిచ్చటికి వచ్చిరి వారిని కలుసుకొన్న ఆంధ్రపత్రిక ప్రతినిధికి వారీ దిగువ విషయములు చెప్పిరి

ఆగ్నేయాసియాలో కుటీరపరిశ్రమాభివృద్ధికి తాము చేసిన సూచనల నన్నిటినీ మిత్రరాజ్య సమితి ఆమోదించి ఆ సూచనలను అమలుపరుచుటకుగాను యు యస్ టెక్నికల్ అసిస్టెంట్స్ బోర్డువారు తమను ప్రారంభములో ఒక ఏడాదిపాటు ఉద్యోగమందు నియమించినారనిరి తాము ఆగ్నేయాసియాలో ఆరంభించనున్న కార్యక్రమమును యు యస్ అంతరాతీయ కార్మిక శాఖదైరెక్టరుకు నివేదించుటకుగాను తాము ఈ 16 వ బాంబాయినుండి జెనీవాకు విమానములో పోవుచున్నామనిరి

ఆసియాదేశముల కుటీర పరిశ్రమల నివేదికలో, కుటీర పరిశ్రమల సంఖ్యలోనూ, ముఖ్య కుటీరపరిశ్రమలు కలిగియుండుటలోనూ భారతదేశమునకే ప్రముఖ స్థానం యేర్పడియున్నదని తెలిపిరి ఆగ్నేయాసియా దేశములలో జపాను తప్ప మిగిలిన అన్నిదేశముల కంటెను కుటీరపరిశ్రమల విషయములో భారతదేశమునకే వున్నతి స్థానమనిరి ఆరిక పురోగమనము పొందని దేశముల విషయములో కుటీర పరిశ్రమలకుగల ప్రయోజనమును మిత్రరాజ్య సమితి గుర్తించినదని తెలిపిరి ఇప్పటికప్పుడే దేశములో పాదుకొనియున్న భారతీయ చేనేత పరిశ్రమయితర ఆగ్నేయాసియా దేశములకు మార్గదర్శి కాగలదనిరి

మన దేశములో ప్రస్తుత మేర్పడియున్న నూలు కొరతనుగూర్చి ప్రసంగించుచూ ఇందుకు కారణము భారత ప్రభుత్వము నకు ముందుచూపు లేకపోవుటయేననిరి ఇటి విపత్కర పరిస్థితి ఏర్పడగలదని అఖిలభారత చేనేత వస్త్రముల బోర్డువారు మున్నప్పుడో భారత ప్రభుత్వమును హెచ్చరించి నప్పటికిని, మిల్లులవల్ల చేనేత పరిశ్రమకు ఏర్పడిన పోటిని ప్రభుత్వము తగి చలేక పోయినందు వలనే చేనేత పరిశ్రమ దెబ్బతినినదని చెప్పిరి కాంగ్రెసువారు గత 30 ఏండ్లుగా కుటీర పరిశ్రమలను గూర్చి ప్రసంగములు చేయుచున్నప్పటికినీ వారి కుటీర పరిశ్రమల ప్రయోజన ప్రాధాన్యతలు అవగతము కాలేదనిరి స్వాతంత్ర్యమువచ్చి 8 ఏండ్లు గడచినప్పటికినీ దేశీయ కుటీర పరిశ్రమలలో ఎంత మాత్రపు పురోగమన మేర్పడక యున్నదనగా ఆదోషమంతయు కాంగ్రెసు ప్రభుత్వము వారిదేనని 1948 లో భారత ప్రభుత్వము నియమించిన అఖిలభారత కుటీర పరిశ్రమల బోర్డుకూడా యీ సమస్యను పరిష్కరించలేక పోయినదని తెలిపిరి

రాష్ట్రంలో చేనేతవారి కడగండ్లు

ఇండియా అధ్యక్షునికి విజ్ఞప్తి

మద్రాసు, మార్చి 6 భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు మద్రాసు రాష్ట్ర సంయుక్త సంఘంవారు నూలుకొరత మూలాన రాష్ట్రలోని చేనేతవారు పడుతున్న పడరానిపాట్లను సవిస్తరంగా వెల్లడిస్తూ గాటి నుంచి గటుకెక్కి మారమేదైనా ఒకటి పటనే వారికి చూపించమని ఇండియా అధ్యక్షుడు రాజేంద్రప్రసాదుగారికి ఒక విన్నపం పంపించారు త్వరలోనే రాదలచుకొన్న ఒక రాయబార వర్గానికి దర్శనావకాశం కల్పించమనికూడా కోరారు.

యూరపియన్ సైన్యాధికారవర్గ నియామకం

ముగురు బ్రిటిష్ సైన్యాధిపతులకు ఇరువురు ఫ్రెంచివారికి స్థానాలు

పారిస్, మార్చి 6 ఉత్తర అట్లాంటిక్ సంధిరాజ్యాల సర్వసయిన్యాధ్యక్షుడు జనరల్ ఐసెన్‌హోవర్ తన క్రింది ఉన్నతాధికారవర్గంలో ముగురు బ్రిటిష్ సయిన్యాధిపతులను, ఇరువురుఫ్రెంచివారిని నియమించారు

యూరపులోని మిత్రదేశాల సర్వసయిన్యాధిపతి కే ద్రకార్యాలయం ఈ వర్షంలో నేడు చేసిన ప్రకటనరీత్యా అధికారవర్గంలోని ఏడు స్థానాలలో మిగిలిన రెండు ఇటలీ, అమెరికాలకు లభించినట్లు తెలుస్తున్నది

జనరల్ ఐసెన్‌హోవర్ తన క్రింది ఉపసర్వసయిన్యాధ్యక్షుపదవికి, యుద్ధనిర్వహణాధికార సాధనాలకు వరినీ నియమించలేదు

ఉన్నతాధికారవర్గంలో ఈ క్రిందివారు నియుక్తులైనారు

1 అధికారశాఖ అధిపతి లెఫ్టినెంట్ జనరల్ మార్సెల్ మారిన్ కాంటియర్ (ఫ్రెంచి సయిన్యం)

2 ప్రణాళికశాఖ డెప్యూటీఅధిపతి—ఎయిర్ వైస్ మార్షల్ ఇసి హాడిల్‌స్టన్ (బ్రిటిష్‌విమానబలం)

3 గూఢచారిశాఖ అసిస్టెంట్ అధిపతి మేజర్ జనరల్ దయరి లూయీ బోడెట్ (ఫ్రెంచి విమానబల)

(6) సరఫరాలశాఖ అసిస్టెంట్ అధిపతి మేజర్ జనరల్ ఇ హెచ్ లేలీ (అమెరికా సైన్యం)

(7) ఉద్యోగులు, అధికారశాఖ అసిస్టెంట్ అధిపతి రియల్ అడ్మిరల్ ఫీయెరాంటెర్ పాపీ (ఇటలీ నౌకాబలం)

ఐసెన్‌హోవర్ క్రింది అధికారి లెఫ్టినెంట్‌జనరల్ గ్రింథర్ పై ప్రకటనచేశాడు

ఈ అధికారులందరు కేంద్ర కార్యాలయానికి సంబంధించిన వ్యవహారాలను నిర్వహిస్తారు

యుద్ధనిర్వహణాధికార్లుగా ఫీల్డ్ మార్షల్ మాంట్‌గోమెరి జనరల్ ఆల్బర్ట్ సేజాయిడ్ నియుక్తులు కావచ్చునని తెలుస్తున్నది

అడ్మిరల్ లార్డు ఫ్రేజర్ హర్షం

జిబ్రాల్టర్ మార్చి 8 అట్లాంటిక్ సంధిరాజ్యాల నౌకాబలాధ్యక్షుడుగా ఒక అమెరికన్ అడ్మిరల్ నియమింపబడడమే బ్రిటనుకు శ్రేయస్కరమని భావిస్తున్నట్లు బ్రిటిష్ నౌకాబలాధిపతి అడ్మిరల్ లార్డ్ ఫ్రేజర్ నేడు ప్రకటించారు

ఆయన ఇంకా ఇలా చెప్పారు -"బ్రిటన్ రక్షణకు అత్యంత ప్రధానమైన తూర్పు అట్లాంటిక్ ప్రాంతం మాత్రం బ్రిటిష్ సైన్యాధిపతి అధికారం క్రిందనే ఉంటుంది అమెరికా బ్రిటిష్ యుద్ధనౌకలకు తోడ్పడవచ్చు మనబలం పెంపొందించుకొనడమే రష్యాకు సమాధానం చెప్పడానికి తగినమార్గం ఇక బ్రిటను ఎక్కువ యుద్ధనౌకలను సర్వీసులో ప్రవేశపెట్టవలసిఉన్నది"

అంతర్జాతీయ ఆయుధ పరిగణన ప్రతిపాదన

రష్యా తిరస్కరించినమాట వాస్తవం కాదని మాలిక్ ప్రకటన

లేక్‌సక్సెస్, మార్చి 6 అంతర్జాతీయ ఆయుధపరిగణనాన్ని గూర్చిన లెక్కలను తయారుచేయడం విషయమై వచ్చిన ప్రతిపాదనలను రష్యా తిరస్కరించిన దన్నమాట నిజం కాదని జాకబ్ మాలిక్ నేడు ఒక ప్రకటన చేశారు

సమితి కౌన్సిలు ఆయుధసంఘంలో అమెరికా తరఫున సభ్యుడుగా పనిచేస్తున్న ఫ్రాంక్‌నాస్ ఇట్టి ఆరోపణను కనివారం నాడు ఒక్కటో మాట్లాడుతూ చేశారు నాస్ ఆరోపణలను ఖండిస్తూ రష్యాప్రతినిధి జాకబ్ మాలిక్ నేడు సమితిద్వారా ఈ ప్రకటనను జారీచేస్తూ, నిజం విచారిస్తే అమెరికా అట్టి పరిగణనాన్ని సహించలేకపోయిందనీ తేలుతుందని ప్రత్యారోపణ చేశారు

బెల్లంలో పేడ

రాజాజీ ప్రకటనపై అధికారుల మౌనముద్ర

మద్రాసు మార్చి 6 దీపావళి పండుగప్పుడు బెల్లం కంట్రోలుకు సమ్మతించని కొందరు మద్రాసు వర్తకులు బెల్లంలో పేడకలిపి అమ్మినట్లు తెలిసిందని శ్రీ గోపాలాచార్యులు గారు ఇటీవల పార్లమెంటులో చేసిన ప్రకటనను మద్రాసు రేషనింగు అధికారులు గాని ఆరోగ్య శాఖ అధికారులు గాని ఇంతమట్టుకు అవుననీ అనలేదు కాదనీ అనలేదు

అటువంటి నిరిష్ట సంఘటన సంగతి తెలియదు గాని, ఆహార పదార్థాల్లో ఇటువంటి కల్తీలు మామూలుగా జరిగేవే అని ఒకాయన మాత్రం అన్నారు

నూలుధరల్లో కోత రద్దు

అధికోత్పత్తికి అవకాశమివ్వడానికై యత్నం

న్యూఢిల్లీ మార్చి 6 దేశంలో నూలు ఉత్పత్తి ప్రమాణాన్ని పెంచే ఉద్దేశ్యంతో పరిశ్రమదార్లు 1949 నవంబరులో తమంతట తాముగా ఒప్పుకొని యుండిన నూలు ధర్లలో నూటికి పాలుసు కోతను చేసేతకు లభ్యపరచే నూలు విషయంలో వెంటనే తునరుదరణ చేయడానికి ప్రభుత్వంవారు నిశ్చయించారు

బొంబయి కంపెనీకే వ్యవసాయ సూతుల కంట్రాక్టు

పార్లమెంట్‌లో ప్రశ్నలకు ప్రధానమంత్రి సమాధానం

న్యూఢిల్లీ మార్చి 7 భారతఆహార మంత్రి శ్రీ కె ఎం మున్షీ అల్లుడు డైరెక్టరుగా వున్న చెమనల్ ట్యూబ్‌నల్ కంపెనీ లిమిటెడ్‌కు బొంబాయి ప్రభుత్వ కంట్రాక్టు ఇచ్చినవిషయమై కేంద్రప్రభుత్వానికి ఏమీ తెలియదని ప్రధాని నెహ్రూ నేడు పార్లమెంటులో తెలియజెప్పారు

బొంబాయి రాష్ట్రంలో గొట్టం బావుల పథకం అమలు జరిగే నిమిత్తం కేంద్ర ప్రభుత్వం 2 కోట్ల రూపాయలను అప్పు క్రింద మంజూరు చేసింది ఈ అప్పు ఇవ్వడ వరకే కేంద్ర ప్రభుత్వం పనిగాని ఆ పథకం అమలు జరపడం, కాంట్రాక్టు షరతులు తృప్తికరంగా వుండేటట్లు చూచుకోవడం రాష్ట్ర ప్రభుత్వ యొక్క బాధ్యతలేనని ప్రధాని పండిట్ భార్గవ వేసిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

అయినా ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కదుపుతూ వ్యవసాయశాఖను దరిసి నప్పుడు, వ్యవసాయ మంత్రి శ్రీ మున్షీ, ఆ కంపెనీలో తన అల్లుడు డైరెక్టరుగ వున్న కారణంచేత ఆ కాగితాలను తాను చూడనని, ప్రధానికి పంపుకోవలసి దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరివున్నారు అనుభవంట విషయాలను పరిశీలించటప్పుడు, ఆ కంపెనీ బాగా పని చేసే దానా సుషు అయిందేనా అని చూడ లిగాని అడులో మ త్రి చుట్ట వున్నాడే అన్నది అనవసరమైన విషయం అయినా ఆ మంచి చెడుసలను చూచుకోవలసింది బొంబాయి ప్రభుత్వం కేంద్రప్రభుత్వం వారు పంపన పథకాన్ని పరిశీలించి తృప్తిపడి, అప్పు ఇచ్చింది ఇందులో శ్రీ మున్షీకి ఎట్టి ప్రమేయము లేదు అని ప్రధాని పండిట్ నెహ్రూ వివరించేసారు

అయితే ఆతరువాత బొంబాయి ప్రభుత్వం ఆ కాంట్రాక్టును రద్దుచేసి సర్దార్ బి ఎస్ మాన్ అవిషయం అట్లా ఎందుకైందని ప్రశ్నించారు పండిట్ నెహ్రూ ఈప్రశ్నకు సమాధానం బొంబాయి శాసనసభలో గూడా సభ్యులు కొంతమంది ఇట్టి ఆందోళనే చేయగా, ఆ నిర్ణయం ఋజువైనదన్న నమ్మకం వుండిగూడా బొంబాయి ప్రభుత్వం ఆకాంట్రాక్టును రద్దుచేసి కొత్త టెండర్లను ఆహ్వానించ నిశ్చయించుకొన్నట్లు బొంబాయి హోంమంత్రి తెల్పిన విషయాన్నే తెలిపారు

శ్రీ సోంధీ ఈ అప్పుకు బదులు ఆ కంపెనీ ఇచ్చిన గ్యారంటీ ఏమిటి?

నెహ్రూ మాకు సంబంధించినంతవరకు, రాష్ట్రప్రభుత్వంతోనే గాని, కంపెనీతో వ్యవహారం పటదు అయినా ఆ కంపెనీవారు బ్యాంకు గ్యారంటీ ఇచ్చారని మాకు తెలుసు

మిగులు జిల్లాల మునిసిపాల్టీలలో రేషనింగు వాయిదా

చెన్నపట్నం మార్చి 7 మిగులు జిల్లాలలోని మునిసిపల్ ప్రాంతాల్లో ఆహారధాన్యాలకు స్టాట్యూటరీ రేషనింగు మార్చి చివరనుంచి ప్రవేశపెట్టే ప్రతిపాదనను మద్రాసు ప్రభుత్వం ప్రస్తుతానికివిరమించిన్నది

పాఠశాల భవనాల ఉపయోగం

చెన్నపట్నం మార్చి 7 పాఠశాలల భవనాలను ఆసంఘాలకు సంబంధించిన కార్యక్రమాలకూ సానిక పరిపాలనా స్థల కార్యక్రమాలకూ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల కార్యక్రమాలకు తప్ప ఇతర కార్యక్రమాలకు ఉపయోగించరాదని మద్రాసుప్రభుత్వం నిర్ణయించినది

మద్రాసుకు చక్కెర సప్లయి

కాన్పూరు మార్చి 6 మద్రాసుకు ఐదేళ్ళ చక్కెర 8 వేల టన్నులవరకు సప్లయిఅయినదని కాన్పూరులో భారతీయ చక్కెరసంఘవారు 3 3 51 తేదీతో అంతకుముందు వారమునకు నివేదికను సమర్పించుచూ తెలియజేసిరి ఈ సరకు గవర్నమెంటువారిచే నిల్వచేయబడినది మద్రాసులో కంట్రోలు ధర మణుగు 18 రూ 34 7 0 చొ॥ ఉన్నది బెల్లం పోకు వ్యాపారస్థులవద్ద లభించుటలేదు

భాగీరథీగారి ప్రకృతి దృశ్యముల ప్రదర్శన కాలము పొడిగింపు

దక్షిణ భారత చిత్రకార సంఘము, మద్రాసు మ్యూజియం అధికారుల సయుక్త యాజమాన్యమున మ్యూజియంలో ఏర్పాటైయున్న శ్రీ భాగీరథిగారి ప్రకృతి దృశ్యముల ప్రదర్శనము ఈ 11 వరకు పొడిగించ బడినట్లు ఆ సంఘ కార్యదర్శి ఎస్ ఎన్ చామర్ గారు తెలిపియున్నారు

టి యు సి ఎస్

మదరాసులోని తిరవళిక్కేణి అర్బను కో ఆపరేటివు సొసైటీ అధ్యక్షులుగ ఎస్ కె యజ్ఞనారాయణయ్యరు గారు ఉపాధ్యక్షులుగ ఇ లోగనాథంగారు, మేనేజింగ డైరెక్టరుగ టి వి వెంకటాచారిగారు, 4 తేదీన ఎన్నకోబడిరి

మద్రాసు కార్పొరేషన్ ఋణానికి విరాళము

మద్రాసు మార్చి 6 మద్రాసులో మురికి కూపాల మరమ్మతు నిమిత్త కార్పొరేషన్ చేసిన 15 లక్షల రూపాయల ఋణానికిగాను విరివిగా ధనం లభ్యమై 16 25 లక్షల రూపాయలు చేకూరినట్లు కమిషనర్ గారు ప్రకటించారు

పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెసు కార్యకర సమావేశము ఈ 18 న ఏలూరులో జరుగనుంది

సేవూల్ నగరం చుట్టుముట్టడానికి సమితి బలాలయత్నం

కమ్యూనిస్టులరక్షణ శ్రేణి ఛేదించి హాన్ నదిని దాటినవట

టోకియో మార్చి 7 సమితి బలాలు నేటి ఉదయం సేవూల్‌కు తూర్పు దిశగా 17 మైళ్ల దూరలో కమ్యూనిసు రక్షణ శ్రేణి ఛేదించి హాన్ నదిని అధిగమించినవి అంగ్లో అమెరికన్ సైనికులు నిర్విరామ గాశత్నువు కాల్పులు జరిపి సమితి సైన్యాలు హాన్ నది దాటడానికి తోడ్పడారు

హాన్ నది నధిగమించడం సేవూల్ నగరాన్ని చుట్టు ముట్టే ప్రయత్నానికి ప్రారంభం కావచ్చునని పరిశీలకులు నెబుతున్నారు

కమ్యూనిస్టు సైన్యాల ప్రతిఘటన చాలతక్కువగా ఉన్న పశ్చిమ రంగంలో సమితి బలాలు పురోగమించి ఈ సైన్యభాగాన్ని కలుసుకుని, సేవూల్ చుట్టు ముట్టవచ్చు

సమితి బలాలు హాన్ నది దాటడానికి సరిగా ముందు సైనా సైన్యాలు మధ్యరంగానికి ఇరువైపులా ఎదురు దాడి జరిపినవి మధ్యరంగం దాదాపు 60 మైళ్ళ పొడవున ఉన్నది చాంగ్ పై అంగుకు దక్షిణంగా 4 మైళ్ళలో ఉన్న అమిడాంగు వద్ద కూడా కమ్యూనిస్టు బలాలు ఎదురు దాడి జరిపినవి

సమితి యుద్ధ విమానాలు నేడు కూడా కమ్యూనిస్టు సైనిక స్థావరాలపై దాడులు సాగించినవి

మెకార్థర్ హెచ్చరిక

జనరల్ మెకార్థర్ నిన్న యిలా ప్రకటించారు -

"మధ్యరంగంలో సమితి రక్షణ శ్రేణి ఛేదించలేకపోయిన సమయంనుండి సమితి సైన్యాల పురోగమనం నిరోధించడానికేకమ్యూనిస్టులు పోరాడుతున్నారు ఈ లోగా మరి 12 డివిజన్ల సైన్యాల సమకూర్చు కొనడానికి వారు ప్రయత్నిస్తున్నారు కమ్యూనిస్టుసైన్యాలు పెద్ద ఎత్తున మరొక బ్రహ్మాండమైన పోరు ప్రారంభించవచ్చును

ప్రస్తుత ఎత్తుప్రచండమైన దాడి సైనా ప్రతిఘటించ గలిగిన బలం సమితి సైన్యాలకు ఉన్నదని, కాని, కమ్యూనిస్టులు వెనుకటివలె పెద్ద ఎత్తున దాడిప్రారంభిస్తే పరిస్థితి పూర్తిగా తారుమారు కావచ్చునని అమెరికా అష్టమ సైన్యాధిపతి జనరల్ రిడ్జివే కూడా ప్రకటించారు

జపాన్ శాంతి ఒడంబడిక

రష్యా వైఖరిపై విమర్శ

వాషింగ్టన్, మార్చి 6 జపాను శాంతి సమాధాన పరిష్కార విషయంలో గూడా వీటో అధికారాన్ని వినియోగించుకోవాలని రష్యా చూస్తున్నట్లు అమెరికా నేడొక ఆరోపణ చేసింది

ఈ సందర్భంలో అమెరికా స్టేట్‌శాఖ జారీ చేసిన ఒక ప్రకటనలో, అమెరికా జపాను శాంతి సమాధానం కోసం మనశారా కృషి చేస్తుందని ఆ కృషిని వీటో చేసే అధికారాన్ని ఎవ్వరికి వున్నట్లు గుర్తించబోవడం లేదని, ఇంతవరకు రష్యా, ఆ ప్రయత్నాన్ని తా వీటో చేయాలని చూడటం వల్ల ఈ విషయం ఇంత వెనక్కు పోయిందని ఉద్ఘాటించ బడింది

పర్షియా ప్రధాని హత్య

టెహరాన్ మార్చి 7 పర్షియా ప్రధాని అలీరజ్ మూరా నేడు మసీద్-ఎ సుల్తానే మసీదు దగర తుపాకితో హత్య చేయబడ్డారు హంతకుడుతుపాకితో రెండుసార్లు కాల్చాడు గాయపడ్డ గంట సేపటికి ప్రధాని ఆస్పత్రిలో చని పోయినారు

హంతకుడు ఫెదా - యె - ముస్లిం అనే మతోన్మాద సంస్థ సభ్యుడని పోలీసులు చెపుతున్నారు

హృద్రోగములను కనిపెట్టు కొత్త యంత్రము

వాషింగ్టన్, మార్చి 6 సివిల్ వైమానిక శాఖ విద్యుత్కిరణ శాస్త్రజ్ఞుడు ఒక చిన్న సెస్మోగ్రాఫ్‌ను కనిపెట్టి యున్నాడు సిస్మోగ్రాఫ్ అనగా భూకంపములను కనిపెట్టు యంత్రము ఈ యంత్రమును రోగి కాలికి తగిలించినయెడల అదిహృద్రోగమును కనిపెట్టగలదు ఈ యంత్రము పేరు 'బాలిస్టోకార్డియోగ్రాఫ్' రోగ నిశ్చయము చేయుటకు చాలా సంవత్సరములుగా ఉపయోగించబడుచున్న యంత్రమునకు విద్యుత్కిరణములు చేర్చి జి ఐ స్మిత్ అను వైమానిక శాఖ శాస్త్రజ్ఞుడు ఈ యంత్రమును నిర్మించియున్నాడు హృద్రోగములను కనిపెట్టు 'ఎలెక్ట్రోకార్డియోగ్రాఫ్'తో కలిపి దీనిని ఉపయోగించెదరు భూకంపములను కనిపెట్టు యంత్రముయొక్క పనిచేయునో అట్లే ఈ యంత్రము గూడా పని చేయును

జిల్లాల జనాభా

చెన్నపట్నం, మార్చి 7 ఇటీవలజనాభా లెక్కలనుబట్టి అనంతపురంజిల్లాలో 13,60 056 మందీ, విశాఖపట్నం (గూడెంవీథెన్సీ కాళ్ళ) జిల్లాలో 19 64 184 మందీ, దక్షిణ కెనరా (అమీన్‌దీవులు మినహా) జిల్లాలో 17 39,071 మందీ జనాభాఉన్నట్లు మద్రాసు ప్రభుత్వానికి తెలియవచ్చినది

మదరాసునగర జనాభాఅంకెలను ఒకటి రెండురోజుల్లో ప్రకటించ వీలవుతుందని జనగణన కమిషనర్ తెలిపిరి

మదరాసు లాటిసుబ్రిడ్జి బస్సు (నె 19) మవుంటురోడ్ సినటాపురోడ్ మధ్య వస్తూ వుండగ అగుసురాయివుందని తెలిసిపోలీసులు సోదాచేసిరి 9 పీసాలపాకాయిసొరికెను బస్సుడ్రైవరును, కొందరు ప్రయాణీకులను అరెస్టుచేసి తీసుకుపోసిరి

రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షతకు సంజీవరెడ్డిగారిఅభ్యర్థిత్వం

ముఖ్యమంత్రి అభిప్రాయం

మదరాసు, మార్చి 7 శ్రీ సంజీవరెడ్డిగారు మంత్రిపదవికి రాజీనామా నిచ్చి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుపదవికి నిలువబోతున్నారన్న సంగతి మీకు నివేదింపబడి దాయని ముఖ్యమంత్రి శ్రీ ఎ యస్ కుమారస్వామి రాజాగారిని ఆంధ్రపత్రిక ప్రతినిధి అడుగగా వారిట్లు చెప్పిరి శ్రీ సంజీవరెడ్డి గారిని పెట్టబోతున్నామని యి కాంగ్రెసులో చనలు జరగుతున్నవని నాకు తెలుపబడింది వారు రాజీనామా నివ్వవలసిన ప్రసక్తియిపుడు రాదు

అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శిగా శ్రీ వెంకట్రావుగారు నియమింపబడినపుడు 10 రోజులు రివిన్యూమంత్రిగాకూడా నున్నారు అదేవిధంగా శ్రీ సంజీవరెడ్డిగారి విజయాన తరం రాజీనామా ప్రసక్తి ఆలోచించవచ్చు

విదేశాలతో భారతదేశ వ్యాపారం

పార్లమెంటు అంచనాల సంఘ సూచనలు

న్యూఢిల్లీ మార్చి 6 ఆసియాదేశాలలో వాణిజ్యవ్యాపారాలను ఇతోధికంగా సాగించడానికి భారత వాణిజ్యశాఖవారు గట్టి ప్రయత్నాలు చేయడం అవసరమని ఎస్టిమేట్స్ కమిటీవారు తమ రిపోర్టులో నివేదించుకొన్నారు

ఎక్కడో దూరంగావున్న ఐరోపాదేశాలతో వ్యాపారం చేయడంకంటే సంతాపత్రయపడటంకన్నా భారతదేశం ఇరుసపొరుగున వున్న ఆసియాదేశాలతో వ్యాపారాన్ని పెంచుకోవడం యోగ్యం అని వీరు సూచించారు

వీరు చేసిన సిఫారసులలో మరోముఖ్యమైన సిఫార్సు గూడా వుంది దేశపరిపాలనకు ఐ ఏ ఎస్ లను తయారుచేస్తున్నట్లే విదేశాలలో మన తరఫున వర్తక వాణిజ్యాదికములైన విషయాలనుగూర్చి పనిచేసేందుకు గాను ఒక ప్రత్యేక ఉద్యోగి బృందాన్ని సిద్ధ చేయడం అవసరమని ఈ సిఫార్సు కోరుతున్నది

ఎగుమతులకోసం దిగుమతులకోసం భారతదేశం బ్రిటన్‌మీద ఆధారపడటంతగించుకుని అన్నిదేశాలతోను సూటిగా వర్తకసంబంధాలు పెట్టుకోవడం మంచిదని, జనపనార వస్తువుల విషయంలో స్పెక్యులేషన్‌లను అరికట్టాలని, ఐరోపాదేశాలలో వున్న వాణిజ్య రాయబార వరాలను ఒకటికాకా రెండు వరాలుగా వ్యవసీకరించాలని ఉద్యోగుల సంచారాల ఖర్చులు 50% తగించాలని కొత్తగా ఎగుమతి దిగుమతి వ్యాపార లోకి దిగినవారిపట్ల ఉదారంగా ప్రవర్తించాలని, దిగుమతుల విషయ లో సహకార సంఘాలకు మంచి విసులుబాట్లు కల్గించాలని" బిశామి వ్యాపారంచేసే వ్యక్తులను, వ్యవస్థలను గట్టిగా శిక్షించాలని ఈ సంఘంవారు చేసిన మరికొన్ని ముఖ్యమైన సిఫార్సులు

ఈ రిపోర్టును పై కమిటిఅధ్యక్షులు శ్రీ అనంతశయనంఅయ్యంగారు నేడు పార్లమెంటుకు సమర్పించారు ఇందులో చెప్పిన ప్రకారం వాణిజ్యశాఖ కార్యాలయాన్ని పునర్నిర్మించిన పక్షంలో ఇప్పుడు అవుతున్న ఖర్చులో 5½ లక్షల రూపాయలు దాకా కలిసివస్తుందని ఈ రిపోర్టులో వారు పేర్కొన్నారు

సహకార బ్యాంకులకు రిజర్వుబ్యాంకు అప్పు

న్యూఢిల్లీ మార్చి 7 వ్యవసాయావసరాల నిమిత్తం రిజర్వుబ్యాంకు సహకార బ్యాంకులకు నాలుగుకోట్ల 40 లక్షల రూపాయల అప్పులను యిచ్చినదని ఆర్థికమంత్రి చింతామణి దేశముఖ్ గారు నేడు పార్లమెంటులో ప్రకటించారు

పెట్రోలు ఉత్పత్తి

"1950 లో 6 52 17 860 గాలన్ల ముడి పెట్రోలు ఇండియాలో ఉత్పత్తిచేయబడినది పంజాబ్, కచ్చి, అండమాన్ ప్రాంతాల్లో పెట్రోలు కోసం ప్రభుత్వ భూగర్భ పరిశోధనశాఖ పరిశోధనలు జరిపింది అండమాన్ దీవులలో కొన్ని చోట్ల బురదలోకలిసి నూనెకనిపించిందికాని అది బహుతక్కువగా ఉన్నందు వల్ల వ్యాపారరీత్యా ఉపయోగించిదు' అని ప్రకృతి వనరుల మంత్రి శ్రీ ప్రకాశ ఒక ప్రశ్నకు జవాబిస్తూ వెల్లడించారు

పెకింగ్ ప్రభుత్వానికి సామరస్య సంఘంనుంచి మరొక సందేశం

లేక్‌సక్సెస్, మార్చి 7 ఐక్యరాజ్యసమితి కొరియా సామరస్యసంఘం లోగడ తాను పంపిన సందేశానికి జవాబివ్వమని కోరతూ కిందటి శుక్రవారంనాడు పెకింగ్ ప్రభుత్వానికి మరొక సందేశాన్ని పంపినది మొదటి సందేశం శాంతి సంప్రదింపులను తిరిగి ప్రారంభించే విషయాన్ని ప్రస్తావించినది

రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షతకు మంత్రివర్గపక్షఅభ్యర్థి

ఉపసంఘసభ్యులతో శ్రీ కళా వెంకట్రావుగారి సంప్రతింపులు

చెన్నపట్నం మార్చి 7 అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శి కళా వెంకట్రావుగారు లోగడే మంత్రివర పక్షంవారు నియమించిన ఉపసంఘ సభ్యులైన బెజవాడ గోపాలరెడ్డి, కల్లూరి చంద్రమౌళి, నీలం సంజీవరెడ్డిగారలతో సమాలోచనలు జరిపిరి శ్రీ గోపాలరెడ్డి చంద్రమౌళిగారలు నేటి ఉదయం మద్రాసుప్రభుత్వ అతిథి గృహంలో వెంకట్రావుగారిని కలుసుకొనిరి శ్రీ గోపాలరెడ్డిగారు వెంకట్రావుగారితో తాము రంగాగారితో జరిపిన సంప్రదింపులు ఎటుల విఫలమైనదీ తెలిపిరని తెలియుచున్నది అధ్యక్ష కార్యదర్శి పదవుల సమేతంగా మొత్తం పదిసామములు రంగావారికి, రెండు ప్రకాశంగారికి, శ్రీ సామములను మంత్రివర పక్షానికి ఇస్తామన్నారనియు, అది ఆమోదించుటకు వీలులేనందున తాము ఏమీ ఆమోదించలేదనియు తాము ఏ సూచన చేయుట గాని ఆమోదించుటగాని జరగలేదని తెలిపిరని తెలియుచున్నది

అనంతరం వివిధ జిల్లాలనుంచి వాయకుల నోను రాష్ట్రకాంగ్రెసు సభ్యులతోను ఇష్టాగోష్టి చర్చలు జరిపిరి

అఖిలభారత కాంగ్రెసు సంఘ కార్యదర్శి కళా వెంకట్రావుగారిని నిన్న ఉదయం మాధవమీనన్ దంపతులు, మంత్రి నీలం సంజీవరెడ్డి నేడు మంత్రి చంద్రమౌళిగారలు చూచిరి నేటిరాత్రి మంత్రివర్గ పక్షంవారు సమావేశమై ఉపసంఘంవారు నిర్ణయించిన అభ్యర్థి నీలం సంజీవరెడ్డిగారిని ప్రకటించెదరని తెలియుచున్నది జిల్లాలనుంచి అనేక మంది కాంగ్రెసు వాదులు, రాష్ట్రకాంగ్రెస్ సభ్యులు మదరాసు వచ్చిరి

నేడు వెంకట్రావుగారితో చర్చలలో ఈ క్రిందివారు పాలొనిరి — బెజవాడ గోపాలరెడ్డి, కల్లూరి చంద్రమౌళి, నీలం సంజీవరెడ్డి ఎ పుల్లారెడ్డి, వెంగళ్రాయ నాయుడు డి సునిరత్నం న

ప్యూమిలెట్
రుచ్యమైనది
గొంతు జబ్బులకు
దేవదారు సంబంధమైనది
ఉపిరితిత్తులకు గొంతుకకు
అంటువ్యాధులనుండి రక్షించును



BENGAL CHEMICAL
కలకత్తా బొంబాయి : కాన్పూరు
మదరాసు యేజంట్లు :
ఎ॰ దేశాయ్ గొండర్ & కంపెనీ,
41 బందరు వీధి మదరాసు

★ ఫైలేరిన్ ★
బోదకాలు మందు
హోమియోపతీ శాస్త్రానుగుణముగా తయారైనది వెంటనే జ్వరమును తగ్గించి క్రమముగా వాపును తగ్గించును నిరాశ నొందినవా రెందరో వాడి ఆనందించుచున్నారు పెల చిన్నసైజు రు 7 8 0
పెద్దసైజు రు 14 0-0
వారువిధానము బొవధముతో పంపబడును
వివరములకు -గణపతి హోమియో స్టోర్సు
మార్టేరు పోస్టు, పశ్చిమ గోదావరి జిల్లా

కావలెను
ముఖ్యమైన పట్టణములలోను పారిశ్రామిక స్థలములలోను కనీసము మెట్రిక్యులేట్లు అయినవారు డిస్ట్రిక్టు ఆఫీసర్లుగా పని చేయుటకు కావలెను రు 200/- లున్ను, ప్రయాణపు ఖర్చులున్ను హాస్టింగు అలవెన్సున్ను యివ్వబడును సెలెక్టు అయిన అభ్యర్థులు తమఖర్చులమీద కలకత్తాకు యింటర్వ్యూకు రావలెను రు 250/-లు పెట్టబడి పెట్టగలవారే దరఖాస్తులు పెట్టుకొనవలెను
VENUS ART MOVIETONE LTD
5 Dharamtalla Street Calcutta 13

ఉల్లాసముగా నుందురు! స్నానమునేసిన పిమ్మట శరీరమంతటను చార్మిస్ టాల్కమ్ పౌడర్ అదుకొనినయెడల మీరు ఎంతోఉల్లాసముగా పుదుదు ఎంత చల్లదనము! దివ్యమైన చల్లని సౌఖ్యానుభవము! మృదువుగా నుందురు! సున్నితమైన భాగములపై చార్మిస్ టాల్కమ్ పౌడర్ ఎక్కువగా అదుకొనినచో దాని పొరవలుపలె మృదువుగాను దీ మీ శరీరమును పెటనుకారనీయదు సౌఖ్యముగా నుందురు! స్వల్పవ్యయముతో సౌఖ్యమనుభవించుటకు చార్మిస్ టాల్కమ్ పౌడర్ ను కొనుగొనుడి



చిరకాలము నిలువగలదు
చార్మిస్
టాల్కమ్ పౌడర్
హీనోపహారముగా 'సుఖమునిచ్చు' వారి కుళముగలది 'శ్రేష్ఠాలెట్' వారి చార్మిస్ పరిమళ ద్రవ్యములలో సుఖమునకు ఉపయోగించుటకు అన్ని విధములైన శరీరమునకును సంపూర్ణముగా తగియుండెడు సర్వోపయుక్తములగు ప్రతిదమెన్సీము స్నోలు రెండు గలవు

రాష్ట్రవార్తలు

గుంటూరు

ఆంధ్రరాష్ట్రి వెనుకబడిన జాతుల బాలుర వసతిగృహ ప్రథమ వార్షికోత్సవము గత 25 న ఎట్టల వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతను జరిగినది దాసరి పూర్ణచంద్రరావుగారు సభను ప్రారంభించిరి పలకలూరి నారాయణ, మొహిద్దీన్ సాహెబ్, కె బి యన్ రావు, ఎన్ కోటయ్య, ముత్యాలు, డా॥ సుబ్బరామయ్యగార్లు ఉపన్యసించిరి విద్యార్థుల తరపున కారంకి కృష్ణమూర్తిగారు సమాధానమిచ్చిరి హాస్టలు వ్యవసాయదారుడు ఉరిటి రామయ్యగారికి కృతజ్ఞతాంజలి ఘటించిరి కట్టమంచి రామలింగారెడ్డిగారి నిర్యాణమునకు సంతాపము ప్రకటించిరి

అన తెవరంలో శ్రీరామా ట్యుటోరియల్ కాలేజి మెట్రిక్యులేషన్ విద్యార్థుల పిడ్కోలుసభ గత 24 న గాదిరాజు రాధాకృష్ణమూర్తిగారి అధ్యక్షతను జరిగినది ప్రిన్సిపాల్ జి కోటేశ్వరరావుగారు ఉపన్యసించిరి

ఈ పట్టణ ఎయిడెడ్ ఎలిమెంటరీస్కూలు మేనేజర్లు, టీచర్లు కె సీతారామయ్యగారి అధ్యక్షతను ఇటవల సమావేశమైరి ఎయిడెడ్ ఎలిమెంటరీ టీచర్ల కుటుంబాకరువుభత్యాలను ప్రభుత్వోద్యోగులతో పాటు పెంచవలయునని యు, గుంటూరు పట్టణములోని ఉపాధ్యాయులకు ఇండ్లఅద్దె అలవెన్సులు మంజూరు చేయించవలయునని యు, ఉపాధ్యాయుల వృత్తి గౌరవమునకు భంగము కలిగించు జరిమానాలు వేయు పద్ధతిని ఎత్తివేయవలెననియు ఇతరాదాయములులేని స్కూళ్ళలోని ఉపాధ్యాయులకైనా మేనేజర్లు ఇవ్వవలసిన రుణగవర్నమెంటువారే ఇవ్వవలెననియు, అన్ని మేనేజిమెంట్లలోని ఉపాధ్యాయులకు వారి గ్రేడుల ననుసరించి ఒకేరకమైన జీతములు తెదితర సౌకర్యము లుండునట్లు చేయవలెననియు తీర్మాని చిరి

బరంపురం

ఒరిస్సాలో నేషనల్ సేవింగ్సు సర్టిఫికేట్లు విషయం ప్రబోధ చేయుటకు నిర్వహించిన పక్షోత్సవం గత 21 న ప్రారంభమయినది టవున్‌హాలులో అడిషనల్ జిల్లా మేజస్ట్రేటుగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగినది నేషనల్ సేవింగ్సు ఆఫీసర్ గారుపన్యసించిన తర్వాత శ్రీ కామాక్షీ ప్రసాదశర్మగారు, శ్రీ ఎం వి సూర్యనారాయణగారు ఉపన్యసించిరి అధ్యక్షుని ఉపన్యాసంతో సభ ముగిసినది

బరంపురం ఎలక్ట్రిక్ కార్పొరేషన్ సెక్రటరీ శ్రీ ఎర్రమల్లి చలపతిరావుగారు తమ కుమార్తె చి॥ సరోజను ఏలూరు కాపురస్తులు చి॥ ఎం వి కొండలరావు, బి ఎస్ సి (ఆర్సు) గారికిచ్చి యిచ్చట వారియింట వైభవంగా వివాహంజరిపిరి పలువురు పుర ప్రముఖులు హాజరయి వధూవరులు నాశీర్వదించిరి

స్థానిక తంతి తపాలాశాఖ ఉద్యోగులు కార్మిక శాసనములపట్ల నిరసన ప్రకటించుచూ ఖబ్రవరి 25 న ఊరేగింపు జరిపిరి గత్తిపాట రామారావుగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో, అయ్యగారి వెంకటసుబ్బారావు ప్రభృతులు కరువుభత్యముల హెచ్చింపు మొదలగు అంశములనుగూర్చి ప్రసంగించిరి

నెల్లూరు

స్టోను హౌసుపేటలో కె స్కెలకంటి రఘవయ్యగారి అధ్యక్షతను గత 25న సభ జరిగినది వల్లూరి రాఘవయ్యగారు సభను ప్రారంభించిరి రేషను ప్రమాణములు చాలక పోవుటను గూర్చి దానిసు జా నమ్మ పెళ్ళకూరు సుందరమ్మ, కత్తి నెలమ్మ, సింగంశెట్టి సుబ్బమ్మగార్లు ప్రసంగించిరి అధ్యక్షుడు వారిని దొడగవ్యాపారులవద్ద ఆహారధాన్యములు కొనవద్దని హెచ్చరించి 10 బొన్సుల రేషను అర్థించుచూ కలెక్టరు వద్దకు గత 28 న వెళ్ళమని సలహానిచ్చిరి

కావూరు

పెదవరం ఫిర్కా రైతుజన సేవాసంఘ సమావేశము గత 25న పగడాల లక్ష్మయ్యగారి అధ్యక్షతన జరిగినది చాటపర్తి రామమూర్తిగారు సభను ప్రారంభించిరి క్రిందివారిని నూతన కార్యవర అధ్యక్షుడుగా జుత్తికబుల్లి గంగన్న, కార్యదర్శిగా పెదవేగి వీరన్న సంయుక్త కార్యదర్శిగా జుత్తిక సత్యంగార్లు ఎన్నికైరి యింకా 10 మెంబర్లును ఎన్నుకున్నారు ఏలూరులో జరుగనున్న ఆంధ్రరాష్ట్ర రైతుజన మహాసభకు, ఫిర్కా సంఘము తరపున రు 320 లు యీయనుకల్పించిరి

స్థానిక వాణీవిలాస్ గోగాయమ్మ సంస్కృత కళాశాల ఆంధ్ర గీర్వాణ విద్యాశాఖ సభ్యులు ఈ 26 న సమావేశమై తమ విద్యాపీఠమునకు ప్రోత్సాహమిచ్చిన వల్లూరి పార్వతమ్మ గారి మరణమునకు సంతాపము వెలిబుచ్చిరి

కొత్తపల్లి

కొత్తపల్లి స్థానిక ప్రాథమిక పాఠశాల నూతన భవన ప్రవేశోత్సవము గత 24న జరిగినది ఇనటూరి వీర బ్రహ్మయ్యగారి అధ్యక్షతను జరిగిన సభలో ఇనటూరి సుబ్రహ్మణ్యంగారు ఉపన్యసించిరి

బందరు

ఈ పట్టణ సోషలిస్టుపార్టీ సభ్యులు ఎం మాధవరావుగారి అధ్యక్షతను గత 28 న సమావేశమైరి చుడి జగన్నాథం, ముదిరాజు జాగేశ్వరరావు కె పుల్లయ్యగార్లు సోషలిస్టు ఆశయములనుగూర్చి, చేనేతవారి కడగండ్లనుగూర్చి ప్రసంగించిరి ఎ ఎస్ అవధానిగారి వందనములతో సభముగిసినది

గత 28 తేదీ సాయంకాలము మునిసిపల్ పార్కులో సోషలిస్టుపార్టి యూజమాన్యమున జరిగిన సభలో శ్రీ చుండు జగన్నాథంగారు ఉపన్యసించిరి ఎభకు నెల్లూరు వాస్తవ్యులు శ్రీఎన్ మాధవరావుగారుఅధ్యక్షతవహించిరి

శ్రీ జగన్నాథ గారు ఉపన్యసించుచూ సోషలిస్టులు కాంగ్రెసుసంఘంనుండి వేరగుటకు గల కారణాలను వివరించిరి కాంగ్రెసువారు బాగానము చేసినటుల ప్రజా సామాన్యమునకు చేయవలసిన పనులు చేయలేకపోవడం చేత, కాంగ్రెసు పార్టీయెడల ప్రజల సానుభూతి తగుచున్నదనియు మహాత్మునినిర్యాణ కార్యక్రమము అమలు చేయలేకపోవడమే చేనేతవారి ప్రస్తుతస్థితికి కారణమునిరి

వల్లూరు

విజయనగరం తాలూకా వల్లూరు గ్రామంలో తాలూకా తహసీలుదారు అధ్యర్వ్యమున హరిజనదినోత్సవము ఖబ్రవరి 27న జరుపబడెను తిహశిల్దార్ గారి అధ్యక్షతను బహిరంగ సభగూడా జరిగినది శ్రీ ఏ ఏ ఆర్ మూర్తిగారు సభను ప్రారంభించిరి

నర్సారావుపేట

డెప్యూటీ కలక్టర్ కాపెన్ హెచ్ సాంబమూర్తిగారు మద్రాసు ఛీఫ్ శక్రటరియేట్‌లో స్పెషల్ ఆఫీసరుగా నియమింపబడిన సందర్భమున స్థానిక ఆఫీసర్ల క్లబ్బు సభ్యులు క్రితం 27 వ తేదీ సాయంత్రము వారి గౌరవార్థము ఒకవిందు సేర్పాటు చేసిరి ఛాయాచిత్రము అవతరము, కొందరు సభ్యులు శ్రీ సాంబమూర్తిగారు నర్సారావుపేటకు, ముఖ్యముగా తమ క్లబ్బు అభివృద్ధి విషయమై చేసిన సేవను ప్రశంసించిరి అతిథి శ్రీ సాంబమూర్తిగారు అందులకు తమ కృతజ్ఞతను తెలిపిరి

స్థానిక హార్టు హైస్కూలు వార్షికోత్సవము ఈ 24 న వి రంగనాయకులుగారి అధ్యక్షతను జరిగినది మిస్ జోస్నా విద్యార్థులకు సలహాలిచ్చిరి మిస్ టర్ మండ్ బహుమతులు పంచిపెట్టిరి

మద్రాసు సెక్రటేరియట్‌లో ప్రత్యేకాధికారిగా పనిచేయుచున్న సానిక డిప్యూటి కలెక్టరు కాప్టెన్ సాంబమూర్తిగారి గౌరవార్థము సానిక ప్రముఖులు కౌను బ్రహ్మానందరెడ్డిగారి అధ్యక్షతను ఈ 25 న సభ జరిగి ఎన్ వి హనుమంతరావు, మెహిద్దీన్, రివెరండుపీరీ ప్రభృతులు సాంబమూర్తిగారి సేవను కొనియాడిరి

నరసాపురం

డా వి కె రావు 'శారదా ఫోటో టైపు యినిస్టిట్యూట్' 32 వ వార్షికోత్సవము ఇటీవల జరిగినది ఎ అంబన్నశాస్త్రిగారు సభకు అధ్యక్షతవహించిరి వి సత్యనారాయణ, డా॥ వి కె రావు, మదిపట్ల సూర్యనారాయణ జి గంగరాజుగార్లు ఉపన్యసించిరి విచిత్ర వేషములు, వినోద కార్యక్రమముతో సభ ముగిసినది

నందిగామ

ఈ తాలూకా కాంగ్రెసు సంఘాధ్యక్షుడు రేపాల బుచ్చిరామ శేషయ్య శ్రేష్ఠిగారు చింతలపాడు, ముప్పాళ్ళ మొదలగు 15 గ్రామములలో పర్యటించిరి ఆయాగ్రామములలోని హరిజనులు, రైతులు, చేనేత పారిశ్రామికుల తెదితరులను కలుసుకొని వారి బాధలు సమస్యలు, అసౌకర్యములను గూర్చి తెలుసుకొనిరి

జేతపూడి

స్థానిక రజకజన వ్యవసాయ సహకార సంఘమహాసభ భీమవరపు ఆదినారాయణగారి అధ్యక్షతను గత 28 న జరిగినది సభను నాగూరు పాపయ్యగారు ప్రారంభించిరి పాదర్తి అప్పయ్య, పూటికోండ పుల్లయ్యగార్లు ఉపన్యసించిరి ఈసంఘమువారు సాగుచేసిన కొంత భూమిపై శాశ్వతి పట్టానీయ మని కొంత బంజరను ఇండ్లస్థలములకు మంజూరు చేయుమని గుంటూరు జిల్లా కలెక్టరును కోరుచూ తీర్మానించిరి సి ఆర్ రెడ్డిగారి మృతికి సంతాపము ప్రకటించిరి అంగలకుదురు అంకయ్యగారి వందనములతో సభ ముగిసినది

జగ్గయ్యపేట

స్థానిక కిరాణాదుకాణదారులు తమ సంఘ నూతన కార్యవరమునకు అధ్యక్షుడుగా నాగళ్ళ వెంకట సత్యనారాయణకార్యదర్శిగా కోముల చిన సుబ్బయ్య కార్యవర్గసభ్యులుగా కర్నాటి సత్యనారాయణగార్లతో మరి 6 మందిని ఎన్నుకొనిరి

తెనాలి

ఇచ్చట పోలీసు సర్కిలు ఇన్‌స్పెక్టరుగా నుండి దీర్ఘకాలం సెలవుపై వెళ్లుచున్న వి వీరాస్వామినాయుడుగారి గౌరవార్థము స్థానిక అఖిలభారత క్లబ్బువారు తదితరులు విందులు విందులు జరిపిరి

రామలింగేశ్వర పేటలో దేవీచౌకువద్ద క్రొత్తగా బ్రాంచి పోస్టాఫీసు, మూడీసు పేటలో క్రొత్తగా పోలీసుస్టేషన్ ప్రారంభింపబడెను

కొలకలూరు

తెనాలితాలూకా కొలకలూరుగ్రామంలో క్రొత్తగా పోలీసుస్టేషన్ ప్రారంభించిరి యీ సందర్భంలో తెనాలినుండి డిప్యూటి సూపర్నింటెండెంటు విక్టర్ సర్కిలు ఇన్‌స్పెక్టరుగార్లు వచ్చిరి స్థానికపౌరుల తరపున అల్పాహారవిందు సంగబడెను

నిడదవోలు

స్థానిక లిగమూర్తి వైద్యశాల ద్వితీయ వార్షికోత్సవము గత 24 న విశాఖపట్నం ప్రభుత్వ వైద్యశాల ప్రధాన వైద్యులు శ్రీ కె జి కృష్ణస్వామి గారియధ్యక్షతను జరిగెను డా॥ సి రాజాగారు అతిథులకు స్వాగతమిచ్చిరి వైద్యశాల స్థాపకులు బి వి పరమేశ్వరాజాగారు వార్షిక నివేదికను సమర్పించిరి అందు గత వత్సరములో 4931 మంది చికిత్సను 520 మంది శస్త్ర చికిత్సను పొందిరనియు, అందు 250 మ ది తుయరోగులనియు తెలిపిరి

పశ్చిమ గోదావరిజిల్లా దేశీయ వైద్య సంఘశాఖ సమావేశము పోడూరు రామారావుగారి అధ్యక్షతను జరిగెను ప్రస్తుతము దేశవ్యాప్తముగానున్న తుయవ్యాధి నిరోధమునకు ప్రభుత్వంగాని, ఉదారులైన ప్రజలుగాని శానిటోరియంలు స్థాపించిన జిల్లాలోని వైద్యులు పుచితముగా సేవచేయుటకు వెనుదీయరని తెల్పిరి

అనంతరం శ్రీ కృష్ణస్వామిగారి యధ్యక్షతను సైంటిఫిక్ సమావేశము జరిగెను

వార్షికోత్సవ సందర్భంలో జరిపిన బాడ్ మింటన్ ఆటలపోటీలలో గెలుపొందిన వార్కి తణుకు డాక్టరు శ్రీ యిందిరాదేవి గారు బహుమతులు పంచిరి

భీమవరం

ఇచ్చట గత 28న జరిగిన బహిరంగ సభలో స్వామి నీతానందగారు హర్షోదయ వాఙ్మయమును విపులీకరించుచూ ప్రసంగించిరి సానికముగా సర్వసేవాసంఘ స్థాపనకు గాను డా॥ పాలపోగేటి సత్యనారాయణ శర్మగారిని కార్యకర్తగా ఎన్నుకొనిరి ఆతిథి సూర్యనారాయణమూర్తిగారు స్వామిగారి ప్రతిభా విశేషములు తెలిపిరి

వేటపాలెం

జాతీయ చేనేత కాంగ్రెసు స్థానిక సభ్యులు గంజి కోటేశ్వరరావుగారి అధ్యక్షతను గత 24 వ సమావేశమైరి నూలు పంపకములో అవకతవకలను గూర్చి గుత్తి వెంకటేశ్వర్లుగారు వుపన్యసించిరి రిలీఫ్ కమిటీ స్థాపనకు ప్రోత్సాహ మిచ్చిన మంతెన వెంకటరాజుగారికి సజ్జా ఎచ్చయ్యగారు ధన్యవాదము లర్పించిరి పల్లపోలు సాంబయ్య బడ్డగరటయ్యగార్లు చేనేత కార్మికుల విధులను గూర్చి ప్రసంగించిరి

శ్రీకాకుళం

పొంతలకోడూరు గ్రామములో సర్వోదయ పత్రికా సంపాదకుడు కనూగాంధీగారు ఖబ్రవరి 19 నుండి 22 వరకు కతాయి శిబిరము పడిపరి ఇందు 50 మంది స్త్రీ పురుషులు శిక్షణ పొందిరి అఖిలభారత చరఖా సంఘ ఆంధ్రశాఖ కార్యదర్శి మల్లిమణుగుల కోద డస్వామిగారు ఈ శిబిరమును ఏర్పాటు చేసియుండిరి కోదండ రామస్వామిగారు రాట్నములలోని రకములను గూర్చి వుపన్యసించిరి

గత 26 తేదీన జిల్లా కలక్టరు జనాబ్ షేక్ మహమ్మద్ ఐ ఎ యస్ గారి అధ్యక్షతను శ్రీకాకుళం జిల్లా మద్యనిషేధ సమితి సమావేశ పార్వతీపురంలో జరిగినది వ్యవసాయాభివృద్ధికై యిచ్చుచున్న అమోనియమ్ సెల్ఫేటు మద్యములో ఉపయోగించుటను జాగ్రత్తగా కనిపెట్టి అరికట్టవలెనని అటవీ వుద్యోగులు ఆయా ప్రాంతములలో మద్యపాన నిషేధ శాసనాన్ని అమలు చేయుటకు మద్యనిషేధ సిబ్బందికి సహాయ పడవలెనని తీర్మానించిరి (స్వ వి)

గుడివాడ

తెనాలి తాలూకా గుడివాడ గ్రామపంచాయతీబోర్డు ఎన్నికలు తెనాలి డిప్యూటీ పంచాయత్ అధికారి గత 27 న జరిపిరి గరికపాటి వెంకటరామయ్య, పోతురాజు బసవపున్నయ్య, వెనిగళ్ళ సీతారామయ్య, చింతలపూడి వెంకటస్వామి, కొల్లూరు పున్నయ్య, కొలకలూరు వేమయ్య అనే అస్సాక్, బోడపాటి సుబ్బయ్య, దేశిబోయిన సాంబయ్య, తురగా సుందరరావు (క్రైస్తవ ప్రత్యేకస్థానం) బొద్దులూరు కృష్ణయ్యగార్లు ఎన్నికైరి

మంగళగిరి

మద్రాసుపాపుల చట్టనిబంధనలను ఉల్లంఘించినందుకు పరిటాల వెంకటరామయ్యను గుంటూరు 2 వ సర్కిల్ అసిస్టెంటులేబర్ ఇన్‌స్పెక్టరు ఎం నాగభూషణంగారు అరెస్టు చేసిరి స్థానిక సబ్‌మేజస్ట్రీటుగారు నిందితునకు రూ 15/- జుల్మానా విధించిరి

శ్రీ ఎ సీతారామయ్య డిప్యూటీ తహసీల్దారు ఫిర్కాసప్లయి ఆఫీసరుగారితో కలిసి మంగళగిరి సబ్‌తాలూకాలో ఇప్పటికి 10 వేల బస్తాలధాన్యము సేకరించబడెను

శ్రీ పి సీతారామయ్య సబ్‌మాజిస్ట్రీటు గారు ప్రాహిబిషన్ ఆక్టుక్రింద 21 మందికి తలా రు 50/ లు, 6 గురకు రు 70/-లు 4 గురకు తలా రు 60/-లు చొప్పున జరిమానా విధించిరి

ఒంగోలు

గత నెల 21 సాయంత్రం, శ్రీ బొల్లాపల్లి సత్యనారాయణగారి (పట్టణ కాంగ్రెసు కమిటి కార్యదర్శి) అధ్యక్షతన జర్గినసభలో కచ్చేరిసెలనుండి యీ మున్సిపాలిటీలో పూచీ రేషనింగు అమలుజరుపవలెనే ఉద్యమమును, ప్రభుత్వంవారు విరమించి, ధాన్యరవాణా పైన నిబంధనలయాటక్తు తక్షణమేతీసివేయవలెనని కోరుచూ తీర్మానించిరి

నిన్న సాయంత్రం, శ్రీ సాగి విజయరామరాజుగారు, శ్రీ తోటెంపూడి కొండయ్యగారు (అఖిలభారత పక్షప్రదర్శనమునకు మదరాసుప్రభుత్వ సభ్యులు) 'హిస్సార్' (పంజాబ్) కు యిదటినుండి బయలుదేరి వెళ్ళిరి

పెంటపాడు

పెంటపాడు హైస్కూలు 31 వ వార్షికోత్సవము ఫిబ్రవరి 27 సాయంత్రం శ్రీమతి భాగ్యలక్ష్మమ్మగారి అధ్యక్షతన హైస్కూలు ఆవరణలోజరిగెను ప్రధానోపాధ్యాయులు స్కూలునివేదికను చదువుచు స్కూలు నిమిత్తము హరిజనవిద్యార్థులకొక హాస్టలు నిర్మించవలెనని స్కూలు మేనేజిమెంటు వారిని కోరిరి ఏలూరు అడ్వొకేట్ శ్రీ కృష్ణమాచారంగారు, మద్రాసు అడ్వొకేట్ శ్రీ బి వి రంగాచారిగారును ఉపన్యసించిరి తిరువాకి పిల్లలకు ఆటలలోగెలిచిన వారికి బహుమతులు పంచిపెట్టబడినవి అనంతరము నాటకప్రదర్శనములు జరిగినవి

చిలువూరు

గుంటూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు ఆలపాటి వెంకట్రామయ్యగారు తమజిల్లా పర్యటనసందర్భమున గత 26 వ తుమ్మపూడి మీదుగా నిచ్చటికి వచ్చిరి వెంకట్రామయ్యగారు పుకుంబాక శ్రీరాములు, మిక్కిలినేని భగవంతరావు, చెనిగండ్ల సత్యనారాయణ అంచా జగన్నోమహనరావు, చిట్టినేని అచ్చయ్యగార్లు కాంగ్రెసు ఆశయములనువివరించిరి

దువ్వ

ఇచ్చట గత 21 వ జరిగినసభలో యువజన కాంగ్రెసు స్థానికశాఖ స్థాపన జరిగినది పుటా సుబ్బారావుగారి బృందము కనేతాళి బుర్రకథ చెప్పిరి

ఈ గ్రామ పంచాయతీబోర్డులో రెండు ప్రత్యేకస్థానముల ఎన్నికలు 24 వ కె గోపాలకృష్ణయ్యగారు జరిపిరి మేకా చిన్న సలార్జహాబలసాహెబు, చి తాడ కృష్ణయ్యగార్లు పోటీలేక ఎన్నికైరి

మోరి

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘసభ్యులు యెన్నికలో గెలుపొందిన రుద్రరాజు రామలింగ రాజుగారి గౌరవార్థం ఇటీవల పొన్నమండ పౌరులు అల్పాహార విందుచేసిరి మూరిశెట్టి వెంకటస్వామి నాయుడుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగినది ఉండ్రు సుబ్బారావు, తదితరు ప్రముఖులు రామలింగ రాజుగారిని అభినందించిరి

తూ గోదావరి జిల్లాపోర్టు వుపాధ్యక్షులు నూరిశెట్టి వెంకటస్వామి నాయుడుగారు మగటపల్లి గ్రామంలో రామలింగరాజుగారికి విందుచేసిరి

వెంకటరమణ ఆయుర్వేద కళాశాల
ముఖ్యమంత్రిచే నూతన చికిత్సా కేంద్ర ప్రారంభం
మదరాసు, మార్చి 6 శాస్త్రోక్తముగ తయారు అయిన ఆయుర్వేదమందుల గుణాను గురించి శంకించవలసిన పని ఏమీ లేదని ముఖ్యమంత్రి శ్రీ కుమార స్వామి రాజా నిన్న సాయంత్రము మైలాపూర్‌లోని వెంకటరమణ ఆయుర్వేద కళాశాల, డిస్పెంసరీవారి నూతన చికిత్సావిభాగమును ప్రారంభించుచు చెప్పిరి మేనేజింగ్ కమిటి తరపున శ్రీ వి వి శ్రీనివాస అయ్యంగార్ ముఖ్యమంత్రికి స్వాగతమిచ్చిరి

శ్రీ వి ఎస్ వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రి శ్రీ మున్షీ ప్రభృతులనుండి వచ్చిన సందేశములను చదివిరి

శ్రీ ముఖ్యమంత్రి కుమార స్వామి రాజా ప్రసంగించుచూ మనదేశములో, ఆయుర్వేదము తరతరాలుగ వుంటూ తద్వారా ప్రజారోగ్యరక్షణ జరుగుచున్నదనిరి చదువు అయినందున ఈవిధానము ప్రజామోదముపొందెను దురదృష్టవశాత్ ఈవిధానము అభివృద్ధి కాలేదు ఇందుకు అనేక కారణములున్నవి ఎవ్వరికి మందికో తప్పతెదితరులకు తెలియకుండా ఈశాస్త్రమును గుప్తముగ ఉంచిరి అందువలన యితర వైద్యవిధానములతోపాటు ఆయుర్వేదము అభివృద్ధి కాలేదనిరి

శ్రీ బాలసుబ్రహ్మణ్య అయ్యర్ అభివందనలతో కార్యక్రమము ముగిసెను

విడుదలయిన ఖైదీలు
ప్రభుత్వోద్యోగాలకు అర్హులు కాగోరుట
మదరాసు సూర్చిర్ క్రిమినలు కోర్టులలో శిక్షపొంది ఖైదుకు పోయివచ్చినవారు, యితరత్ర అర్హులయినచో ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులుగ చేయవలెనని కోరుచు, విడుదలైన ఖైదీల సహాయ సంఘంవారి సభ గోపనహోములో నిన్న సాయంకాలం జరిగినపుడు తీర్మానించబడెను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంఘాధ్యక్షులు సభకు అధ్యక్షతవహించిరి విద్యామంత్రి మాధవమీనవుగారు సభారంభోత్సవం జరిపిరి "జైలులు సంస్కారమునందు గూడ మదరాసు ప్రభుత్వం ముందంజవేయుచున్నది ఖైదీలను కనికరంతో చూడవచ్చును కాని అది సౌఖ్యప్రదమయిన నిలయములుగా నేరస్తులను ఆకర్షించునట్టివిగా చేయరాదు జైళ్లు స్వయంపోషకంగా నుండునట్లు ఖైదీలచే పనిచేయించాలి తిరిగి యీ ఖైదుకి రాగూడదని యిక ముందు శేరాలుచేయరాదని ఖైదీలు భావించునట్లు ఉండాలి చిన్న శేరాలకు ముద్దాయిలకు ఖైదు శిక్ష విధించరాదు దివసువకు చన్న రాష్ట్రం జైళ్ళలో 600 మంది ఖైదీలు చేరుచున్నారు వారిలో 60% వంతు మంది మూడునాల్గు రోజులలో విడుదలగుచున్నారు జైలులకి పోయివచ్చుట ఒక అగౌరవం అది అనవసరంగా అందరికి కలిగించరాదు" అని మంత్రిగారు తెలిపిరి

జైలులు సంస్కార విచారణ సంఘం ప్రశ్నావళికి బదులుచెప్ప ఒక సంఘం నియమింపబడెను

పేదముద్దాయిలకు న్యాయవాది సహాయం ప్రభుత్వంవారే యేర్పాటుచేయాలని కోరబడెను

మదరాసు పెనిటెంషియరీ నగరమధ్యం నుండి తీసివేసి, లోపల పరిశ్రమలు స్థాపించుటకు తగిన స్థలంలో కట్టవలెనని సూచించుచు తీర్మానించబడెను

ఆహారధాన్యాలపైఅమ్మకం పన్ను తొలగించాలి
వ్యవసాయదారుల చేంబరు కోరిక
మదరాసు, మార్చి 6 మదరాసువ్యవసాయకులచేంబరు శ్రీవి రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతను నిన్న మహాజనసభాముందిరమునసభజరిగినపుడు ఆహారధాన్యాల విక్రయంపై నున్న పన్ను తొలగించాలని కోరుచు తీర్మానించబడెను ఈ పన్నువలన విక్రయంకొనేవారికి నష్టము దొంగవ్యాపారస్తులకు లాభం కలుగునని తెలుపబడెను

అధ్యక్షుడు తమ ఉపన్యాసంలో సహకార వృద్ధిస్కీములు ఫలప్రదం కావాలంటే వ్యవసాయశాఖ, ఇరిగేషనుశాఖ ఒకే మంత్రి చేతిక్రింద నుండాలని సూచించిరి

భద్రాచలం

ఇచట ఫారెస్టురేంజి ఆఫీసర్‌గా పని చేయుచున్న, సి వేణుగోపాల్‌గారు కాకినాడకు బదిలీచేయబడిన సందర్భమున, స్థానిక నేతాజీ రీడింగ్ రూం క్లబ్బువారు వారిగౌరవార్థము తేనీటి విందుచేసిరి రీడింగ్ రూం క్లబ్బుకు, వేణుగోపాల్ గారు 500/ లు విరాళమిచ్చిరి

స్థానిక తంతి తపాల శాఖోద్యోగులు సబ్ పోస్టు మాస్టర్ శ్రీ బి బ్రహ్మజీరావుగారి అధ్యక్షతను సమావేశమై, కేంద్రప్రభుత్వ వార్తాసౌకర్యముల శాఖా ఉపమంత్రి కర్టీన్ లాల్ మరణమునకు సంతాపముచెల్లడి చారు

కోడంగల్లు

ఇచ్చట ఫిబ్రవరి 17 వ రంగనాయకులు గారి అధ్యక్షతను వయోజన విద్యావారము ఆరంభ మయినది కంబ శాస్త్రాయణ రావుగారు స్నాతకోపన్యాస మిచ్చిరి దత్తాత్రేయ శర్మగారు వయోజన విద్యను గూర్చి ప్రసంగించిరి సభాధ్యక్షుడు విజయపత్రి ప్రదానము గావించిరి

పెన్నూరు

దీనబాంధవ రావుగారి నాయకత్వమున ఊరేగింపులు మాధవ రావుగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగినవి జానమాదులై వరదాచార్యులు పులిబాల తూనుమంతరావు కృష్ణరావుగార్లు ప్రసంగించిరి

జానమాదులై వరదాచార్యులుగారి అధ్యక్షతను జరిగిన మరొక సభలో రామానుజాచార్యులుగార అవధానము చేసిరి హనుమంతరావు గారుకవిగారిపాటవమును ప్రశంసించిరి

ఆంధ్రపత్రిక
సచిత్రవారపత్రిక
7 - 3 - 1951
తప్పక చదవవలసిన వ్యాసాలు
గంగవెర్రులు-కథ—శ్రీ పేరుమళ్ల కామేశ్వరరావు
గృహిణి-దినచర్య—శ్రీమతి రాజబల్లి
రుధిరపూజ-కథ—శ్రీ కుంకనూర్ శేషగిరి
రాజకీయాలు, సినిమా, బొమ్మరిల్లు సీరియల్ నవల వగైరా ఆకర్షణలతో వెడువడుతున్నది

ది భారత లక్ష్మీ బ్యాంకు లిమిటెడ్,
(స్థాపితం : 1929 షెడ్యూల్డు : 1946)
బ్రాంచి ఆఫీసులు
బెంగుళూరు, కొచ్చిన్, కాకినాడ, కావలి, గుడివాడ, గవర్నరుపేట, గూడూరు, మచిలీపట్నం, మదరాసు, నర్సాపురం, నూజివీడు, రామారావుపేట, రాజోలు, విశాఖపట్నం, విజయవాడ
సీజను డిపాజిట్లు
4 నెలల మొదలు 9 నెలల వరకు సంవత్సరానికి రు 3% లగాయతు రు 3½% వరకు వడ్డీ రేట్లతో యివ్వబడు అంగీకరింపబడుచున్నవి
వివరములకు మా కార్యాలయములకు వ్రాయప్రార్థన
అన్నిరకములయిన బ్యాంకింగు వ్యాపారములు జరుపబడును
మద్రాసు 11 12 50
భో వేంకటరత్నం, మేనేజింగు డైరెక్టరు

జోధ్‌పూర్ కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్.
(జోధ్‌పూర్ సంస్థానములో ఇన్‌కార్పొరేట్ చేయబడినది మెంబరు బాధ్యత పరిమితమైనది)
హెడ్డాఫీసు : జోధ్‌పూర్ చైర్మన్ : నారాయణ్ జాల్ బన్‌సీ

రాష్ట్ర బడ్జెట్ పై కౌన్సిల్ చర్చ

ప్రభుత్వ విధానాలపై సభ్యుల తీవ్ర విమర్శ

గుంటూరు, మార్చి 8: నేడు మూడు కోట్ల నిటివు కౌన్సిల్లో మద్రాసు బడ్జెట్టుపై సామాన్యచర్చ జరిగినప్పుడు పలువురు సభ్యులు ప్రభుత్వ విధానములను విమర్శించిరి.

శ్రీ పోతే నారాయణరావుగారు ప్రసంగించుచూ మంత్రివర్గంవారికి మహాత్మాగాంధీగారి రచనాత్మక కార్యక్రమము గురించి పూర్తిగ తెలియదనిరి. గ్రామములలో నివసించుచున్న 85% జనసామాన్యమును సుఖముగనుండు సౌభాగ్యముతో తులతూగునట్లు చేయుట ప్రభుత్వమువారి విధి. విద్యకు రు 11 కోట్లు కేటాయించినమాత్రం గ్రామీణులకు ఏమాత్ర ప్రయోజనము లేకుండా యున్నది. ప్రస్తుత విద్యావిధానము దేశప్రజకు పనికిరాదు. అందువలనే మహాత్ముడు ఆధార విద్యావిధానమునకు ప్రాధాన్య మిచ్చి ప్రభుత్వము కూడ ఆధార విద్యకు ఎక్కువ శ్రద్ధ తీసుకుంటుట అవసరము. ప్రకృతి వైద్యమును ప్రోత్సహించవలెను. డా॥ పెరియార్ వేరియర్ వైద్యమును కూడ ప్రోత్సహించవలెను. అందువలనే గాంధీజీ శిష్యులు పోమరిదెకమని డాక్టర్లు పోమరులని శెలవిచ్చి మరి డాక్టర్లు ఎక్కడో ఎవరో చేసిన ప్రయోగములనే విశ్వసించి పేరుమరిదులను వాడుటకు అలవాటుపడియున్నారనిరి. ప్రకృతి వైద్యమునకు ఖర్చు ఎంతో అవుతుందో తెలిపెదరా యని డా॥ గురుపాదం ప్రశ్నించిరి.

ఆంధ్రప్రాంతములో అనేక మంది ప్రకృతివైద్యుడు ఎవోయము పొందుతున్నారు. కేంద్రప్రభుత్వ సహాయమున్న అభివృద్ధి పథకము శాగలవు. గృహకైనాన్నాణ్యుచూచి నాడిట్టుపరంతినూ పట్టణములలోనే ఖర్చుపెట్టుచున్నారు. పేనిని బట్టేకూలిక ప్రభుత్వమునకు గ్రామములయెడల శ్రద్ధయున్నట్లు కనిపించదనిరి. కవులు విధానమును పంటనే మార్చవలెనని మలబార్ కవులు చట్టములాంటి శాసనమును రాష్ట్రమంతకు వర్తించు దానిని చేయవలెననిరి.

డా॥ ఎ లక్ష్మణస్వామి మొదలియార్ మాట్లాడుచు యిట్లు శెలవిచ్చిరి.

కే సంవత్సరములనుండి ప్రయత్నించినా బడ్జెటును అరమరుచేసుకొనుట వారు కష్టమైనది. ప్రభుత్వము సౌభాగ్యమయినంతవరకు ఆదాయవ్యయములకు సంబంధించిన వివరములు యిచ్చిన భాగుంటుంది. రిపిన్యూపద్దు క్రింద 1949 కన్న ఈ సంవత్సరము 10 లక్షలు స్టిబ్బందిమీద ఖర్చు అంచనా వేసిరి. ఈ పెరుగుదల ఎక్కడనుచ్చిందో తెలుసుకొనుటకు ఎంత ప్రయత్నించినా సాధ్యము కాలేదు. పంచాయతీయాక్టు అమలుకు రు 5 కోట్లు కావలెను. వెట్టి నిర్మూలనము ప్రయోగములకు ఖర్చుపెట్టిన ప్రజలు జమీందారు జమీందారీయాక్టు అమలుకుకూడ కోట్లలోటు ఖర్చుఅవుతుంది. జమీందారీల వల్ల ఆదాయము ఇంతవుండెడు ప్రజల ఇచ్చువల్లనే కలిసింది. ప్రభుత్వమువారు ఏ కారణము చేసిన ప్రజల పన్నులభారముమాత్రము ఎక్కువవుచున్నది. కంట్రోలువల్ల ప్రజలపై హింస జరుగుచున్నది. కంట్రోలువల్ల లంచగొండితనము ఎక్కువ అవుచున్నది. కంట్రోళ్లు తీసివేసిన ఏమవుతుంది? బటలమీద కంట్రోలు తీసివేయగనే కొనలసినంత వస్త్రము దొరికింది. అట్లనే కర్రలు, కిరిగప్పు వగైరాలు కంట్రోలు తీసివేయగనే సులభ సులభముగ కావలసినంత కొనుకుంటున్నది. కనుక కంట్రోళ్లను ఏ ప్రభుత్వము సమర్థముగ నిర్వహించలేదు. గ్రామములలో రేషనింగ్ రద్దుచేసినందుకు ప్రభుత్వమును అభినందించుచున్నాను. పట్టణములలోకూడ రేషనింగ్ తీసివేయవలెను.

భూమి సంస్కరణలు గురించి అనేక మంది మాట్లాడిరి. కరువైనదేశం అనే విషయమును ఎక్కడ తేల్చలేదు. స్వేచ్ఛా వ్యాపారమును, సాగనిచ్చిన ఆహార ధాన్యములు ఉత్పత్తి పెరుగుతుంది పబ్లిక్ కర్మచ్ఛ మంత్రి ఇరిగేషన్ ఎలక్ట్రిసిటీ అభివృద్ధికి కాలకృషిచేసిరి అందుకు వారిని అభినందించుచున్నాను. అయితే పబ్లిక్ కర్మచ్ఛవారి అందజాలుకు పని అయిన తరువాతి అంచెలకు సంబంధము లేకుండా యున్నది. పి డిబ్బ్లు డి లో 3 లక్షలకు అందవా చేసిన ఒక స్కీము కు నాల్గు లక్షలు, మరొక స్కీముకు రెండు లక్షలు అంచనామీద రు 6 లక్షలు అదనముగ ఖర్చయినది. మరొక 60 చేల స్కీముకు 18 లక్షలు ఖర్చు అయింది. దీనిని బట్టి పి డిబ్బ్లు డి వారి అసమర్థత తెలియుచు లేదా శాసన సభ్యులు తెలుసుకొన వచ్చినారా అనే శంకా అయితుంది. కలెక్టు విజయవాడలో పోలీసుకు ఇల్లు కట్టుటకు రు 7 చేలు అయింది అన్నారు. లక్షలు ఖరీదు ఎంతైనా ఇంత ఖర్చు అంగీకరించుట నీలుకేనిదిగ యున్నదనిరి.

ప్రపంచములో వైద్య వృత్తి చేసినంత ప్రజా సేవ మరి వృత్తివారు చేయలేదు. అటువంటి వారిని చూడవలసి రావిగ ఈ దేశములో చూచుటలేదు. వారిని గౌరవముగ చూచుట అవసరము. అవసరి డాక్టర్లకు రక్షణ కాపాడ్యత ఇచ్చినప్పుడు వారికి జీవింగ్ అలవాటు ఇవ్వవలెను. వైద్య వృత్తి అంతటా ఆసంతృప్తికి విపరీతముగ యున్నది.

వైద్యశాఖలో ఉద్యోగులను తరచు మార్చుట మంచిదికాదు. గ్రామములలో వైద్యాభివృద్ధికి పోర్టబుల్ కిట్టు సూచనలు చేసియున్నది. ఆ స్కీములు అమలు జరుపుటకు ప్రభుత్వము పూనుకొనలేదు. అందువలన కాస్తైన గ్రామములకు వెళ్లుటలేదు. విద్యావిధానములో విశ్వవిద్యాలయములకు స్వేచ్ఛ ఇచ్చినందుకు విద్యామంత్రిని అభినందించుచున్నాను. ఇష్టగల్గిన వారినుండి సమాలు చేసి ఇవ్వకేవారికి ఉచిత విద్యాసౌకర్యము ఇవ్వవలెనిది. కమ్యూనల్ జి ఓ గురించి నే నిందివరకు అభిప్రాయము ఇవ్వలేదు. అది ఆయా సన్నిహిత కారణములనుబట్టి, సంఘ పరిస్థితులనుబట్టి వుంటుంది. గ్రామములలో మంచినీటి స్థలము స్కీములను పంటనే అమలు జరుగవలెను. శ్రీ పోతే నారాయణరావు గురుపాదమునకి పట్టిమూల్లవాళ్ల ఎడల అభిమానమున్నది. మేము నగరములలో వుంటున్నామా మా బంధువులు పల్లెటూళ్లలోనే వున్నారు. బంధు ప్రేమగలవారు గ్రామముల అభివృద్ధిని మరవలేరు. విద్యావంతులు గ్రామములను మరచిపోతున్నారనే వాదము తర్కమునకు నిలువదు. నాటకములకు విశేష పన్నులు విరహోయిత్-చిరందుకు మంత్రివరమును అభినందించుచున్నామనిరి.

శ్రీ వరకట్ స్వామి నాయుడుగారు మాట్లాడుచూ, మద్రాసు నగరాభివృద్ధికి ప్రభుత్వము వారు ఎక్కువ డబ్బు ఖర్చు చేయుట అవసరమనిరి. దక్కతి గాంధీనగరము కొలిసేయుండు దిక్కు పరిహారముగ గుడిసెలు లేచినవి. ప్రభుత్వము ఇళ్లులేనివారికి ఇళ్లు, స్థలము చూపించవచ్చునని కాని ప్రజారోగ్యము సౌకర్యమునట్లు చూడవలెను. అందువలన ప్రభుత్వ బంజర్లను ఇళ్లులేనివారికి ఇవ్వకూడదనిరి. అరణి స్కీమును అభివృద్ధిచేసిన నగరనీటి సప్లయి ఇబ్బంది తీరుతుందనిరి.

అధ్యక్షులు: వర్షముంటే గాని అరణిలో నీళ్లు వుండవు.

శ్రీ వెం॥ సా॥ వర్షములు వుంటేనే అధ్యక్షుడు. వర్షములురాకే ఇంకోస్కీము అవసరములేదు.

దేశీయ వైద్యమును ప్రోత్సహించవలెను. విద్యార్థులు సమ్మెను తీవ్రదృష్టితో గమనించక ఈ విధానమునకు ఎహోయ మీవ్వవలెను. జమీందారీల రద్దుచట్టమువలన చాల జమీందారీలను కలపరచుకొనిరి. చిన్న జమీందార్లు ఈనాందాగ్లు పరిహారము పొందుటకు అందక నానా అవస్థలు పడుచున్నారు. ట్రాక్టర్ భర్తీ సున్నకూడ ప్రభుత్వమువారు తీసుకొని నిర్వహించవలెననిరి.

అంతటితో సభ వాయిదా ఫలహారములకు లేచిరి.

ఫలహారానంతరం కాన్సిలు సమావేశమై సభ్యులు కోరం లేకపోగా గంట మ్రోయించి సభ్యులను ఎలుపవలసి వచ్చెను. శ్రీ కె వెంకటస్వామి నాయుడుగారు ప్రసంగము సాగిస్తూ ప్రభుత్వము వారు నగరములో కనీసం ఒక లక్ష గృహములు నిర్మింపవలసినదనిరి. రాష్ట్రం లో తయారగు నూలు విదేశములకు పంపుట తగించి రాష్ట్రావసరాలను తృప్తి పరచుట అవసరమనియు ఆలాచేస్తే చేనేత పరిశ్రమ క్షీణింపకుండా చూడవచ్చునని యు నుడివిరి. పిల్లల గ్రంథాలయానికి ప్రత్యేక గవర్నమెంటు సహాయ మొసగి ప్రోత్సాహించ వలెననిరి. విద్యుకుల సమస్య తీర్చుటకు ప్రభుత్వము మరములను ఆలోచించ వలెనని కోరిరి. వ్యాయామ క్రీడలకు వినోదములు పన్నులు లేకుండా చేయవలెననిరి. ఆడ పోలీసుల నియామకము జరుగ వలెనని వారిని డి ఐ, డి ఐ జి హోదాలలో కూడా నియమించ వలెననిరి.

శ్రీ యం డి టి కుమారస్వామి మొదలియారు నూతుల పల్లిడీలు గైతులకు ఉపసంపటలో జరుగుచున్న అన్యాయమును నివారించిరి.

రాయలసీమ గ్రామాలు

వాయకంటి శంకరరెడ్డిగారు తెలుగులో మాట్లాడుచూ మంచి ప్రసంగం చేసినందుకు అర్థికమంత్రిని అభినందించిరి. తాము గ్రామవాసులమైనందున గ్రామ జీవనుల దృష్టాన్ని బట్టుకుని మాత్రమే పరిశీలించి చిన్న చిన్న గ్రామములలో ఏదాదిలో కొన్ని సెలలు పనులు లేవందున గ్రామములను వదలి కర్నూలు పట్టణాలకు చేరుతున్నారు. గ్రామములను ఆకర్షవంతంగా చేసి, గ్రామములలో ఉండేటట్లు చేసినవారికి గ్రామములలో అధికాహార ఉత్పత్తి సాధనలు చేసిన వారికి చేతులలో నూలులేక విపరీత పరిస్థితి ఏర్పడినది. గ్రామములు సుఖముగా శాంతముగా, కృత్రిగా ఉండేపరిస్థితులు ప్రభుత్వం కలిగించవలెను. 1952 నాటికి స్వయం పోషకం అవుతుందన్నప్పుడు గ్రామవాసులు తమలోతాము సవ్వుకొని ఉండుటకు ఆహార మంత్రి కర్మాలు కచ్చినప్పుడు జొన్నలు సేకరించేవారుగాని, కోసేవారుగాని కనిపించలేదు. జొన్నలు తీసుకొన్నవారు లేదు. విద్యుం ఎట్లయినా సరే అది జాగరికులు తినేది. మీదులుతినే జొన్నలకు లేకనింగు ఉండేదాదు. గ్రామములకు రేషనింగు అనుబంధపద్ధతి అని గమనించి ప్రభుత్వం రద్దుచేసినందుకు అభినందింపదగుచున్నది.

పెట్టకాలూకాలో భూమిశిస్తు తగించినానికి బడ్జెటులో ఏమీ ఏర్పాటు లేకపోవడం విచారకరము. గ్రామములకు 10 13 పైన్నూ మూరంలోగాని అనుపత్రులు లేవు. అనుపత్రులు తుమ్మా పైద్యులు లేరు. ఆధునికయోగానికి తగినట్లు గ్రామములకుపోయి నివసించే పైద్యులను ఉత్పత్తిచేయవలెను. మూడు నాలెండ్లు పైద్యులయ్యాక నివసించేట్లు ముందే ఒక నిబంధన పెట్టవలెను. అంగ భద్ర ప్రారంభించి ఏ జిల్లాయినా పని బాగా జరగటం లేదు.

అధ్యక్షులు మొన్న లేవ చూపించిన్నాను పని బాగా జరుగుతోంది.

శంకరరెడ్డి: మేము చూచి వచ్చినాము అంత బాగా జరగడం లేదని నా అభిప్రాయం. భారత ప్రభుత్వంవారి సహాయం కూడా బాగా తీసుకొని తుటుకుగా పనిచేయవలెను. వీదులకు సహాయంగా పొన్నవలిలో కాన్సిలరీ యం పెట్టవలెను. పసుపుపంటకు ఏర్పాటు కావలెను. బుగలు ఏకులు వదులు పుష్కలంగా వున్నవి. వీటిని బాగా వినియోగించుకోవలెను.

మంత్రులు జిల్లాలకు ఎంతకు వస్తున్నారో పోతున్నారో తెలియదు. గ్రామోదరణ మంత్రి వస్తానని చెప్పి వస్తానాలతోయ్యేసరికి రావని వ్రాసినారు. జిల్లాకాంగ్రెసు అధ్యక్షులకు తెలుపకుండా వస్తూపోతూ ఉన్నారు. వచ్చేపని చెప్పి-ముందు తెలిపి జిల్లాలో జరుగుతున్న పనులుచూసి పోవలెనుగాని వచ్చామంటే వచ్చిపోరాదు. కాంగ్రెసు సిద్ధాంతాలు నామమాత్రంగా ఉన్నవి. ఒకరి పరిపాలనలో గ్రామములలో ఆహారపరిస్థితి బాగు చేయడానికియత్నాలు జరిగినవి కాని తర్వాత అదంతా కొట్టివేయబడినది. గ్రామప్రజకు సహకారం వచ్చేట్లు ప్రభుత్వం వర్తించవలెనిరి.

బి వి నారాయణస్వామి నాయుడుగారు ఏడు వీసైనా 60 కోట్లు పన్నులవల్ల వసూలు చేసిన అరికమంత్రిని అభినందించిరి.

అధ్యక్షులు -బియ్యారికిగూడా ఉన్న పాలి శ్రీ గోపాలరెడ్డి 1989 సు చీగూడా

శ్రీ నాయుడు -గంజికిగూడా పన్నులిచ్చి మరి త్రాగవలెను.

శ్రీ నారాయణస్వామినాయుడు ప్రధానమైన పనలకు 28 కోట్లు ఖర్చు వీర్చుటకు చేసినా డబ్బు ఎల్లా వస్తున్నదో చెప్పుమన్నారు అని ఆర్థికమంత్రి చెప్పుకున్నారు రిజర్వు నిధి ఉన్నది సెక్యూరిటీలు బజారులో అంతగా ఆమ్ముడుపోవు. 'ప్రజా సహకారం చేయండి భారతప్రభుత్వమా చేయండి ఈ ఎల్లలు ఇంతవరకు పెరిగినారు అదుకోండి - అంటున్నారు.

అధ్యక్షులు 20 కోట్లు అప్పు చేస్తామన్నారుగా

నారాయణస్వామి నాయుడుగారు :- 20 కోట్లు లేవు గాబట్టే ఈ ఆర్థికమంత్రి ఆలిబాబా వలె వ్యవహరించుచూనే రిజర్వు నిధిని వారించ చేతురా? ఈ గోపాలుని వ్యవహారంగోపన్నవలెనున్నది. అయితే ఈయనకు చెప్పి చేసే ధైర్యంగూడా లేదు (నవ్వు) చివరకు పది కోట్లు మిగిల్చెదరట! 20 కోట్లు ఖర్చుకు విధముగా సంపాదిస్తామని చెప్పవలెను. అర్థికమంత్రి బడ్జెటు తయారు చేసి 'కళేబర' సేయ్యవలెను (నవ్వు) ముద్రాసులో ప్రభుత్వము బస్సులు నడిపిన వ్యవహారం లాభమా నష్టమా చెప్పండి.

గోపాలరెడ్డి: నాల్గులతులు లాభం. బస్సులు చాలా తక్కువని చెప్పుకున్నారు. మీరు ఈబస్సులు పుచ్చుపన్న ముందుపెట్లు ఎటువ ఉన్నవి? తర్వాత ఎట్లా ఉన్నవి యు వి బొంబైకంటె తక్కువ.

శ్రీ నాయుడు - వారు నాకంటె అధ్యాపకులు అని అంటున్నారు (నవ్వు)

అధ్యక్షులు! శ్రేయస్సులు సర్వరాదు సర్వే అధికారం, పాక్కు ఇక్కడ అంతా సభవారిదే.

గోపాలరెడ్డి:- గౌరవసభ్యుని ఉపన్యాసానికి నవ్వుచున్నారు.

నాయుడు - ఈ ఉపన్యాసానికో, ప్రభుత్వపాలనకో, బడ్జెటుకో తెలుసుకుంటాము. పలవైపోట్లు పడకోట్లకు తగిం చు టలో నా మీ ప్రతిభ. 40 చేలకు లెక్కలు మిగతా అవులు అంకెలుతక్కువ అప్పులుతీర్చుతున్నాము, దేవాలయాల్లో ప్రవేశ మిచ్చినామన్నారు అందుకు 'తైతైమని నాకు నృత్యం చేయుచున్నారా? ఎవరి ముందట? 9 ఔన్సులు ఇస్తున్నందుకు ఆహార మంత్రి చిన్నిధానాన! తాము పరిహారపనులు ప్రారంభించుమని రెవన్యూ మంత్రిని ప్రార్థించుచున్నారు యిది కవిత్వమా? అంకెలో ఋణాలు రెండు తిగ్యారంటీ యిచ్చినా రాకున్నవి పెళ్లికొడుకు సిద్ధంగానే ఉన్నాడు ఏది? పెళ్లి కూతురు? రాకుంటుంది (నవ్వు)

శ్రీ గోపాలరెడ్డి 'పిలుపులో లోపం ఉండాలి (నవ్వు)

శ్రీ వాయుడు అదే చెప్పేది ఏతాముల వ్యవహారాన్ హెచ్చు అదర పాత్రమను చున్నది అనుచున్నారు ఇది మెట ప్రాంతాలలో ఎప్పుడూ ఉన్నది. ఏమైనా విశాలాంధ్రలో 'సాగదికిరా' అనుకొనే వంటారు ఆర్థిక మంత్రి ఆయన గదిలోకి వెళ్ళడానికి వారేమి అవసరం (నవ్వు)

ట్రాక్టర్లు పంపుపెట్టు-ఏదో దనరాకొలువు నిమిత్తము పెట్టినట్లా? ఇంట్లో బియ్యం లేవ స్థితి పదిమంది భోజనానికి వస్తారని భార్య తో చెబితే ఏమనుకుంటుంది? ప్రభుత్వ ట్రాక్టరు అట్లా నే ఉన్నది. అర్థిక మంత్రి గారు సాగుచేసిన భూమినుంచి తగు ఫలసాయాన్ని పొందినట్లు కొత్త భూములు దున్నుకొనుచున్నారు. యీ కొత్త భూములలో ట్రాక్టర్లయినా ఫలసాయానికి తేగలవనిరి.

శ్రీ మతి సుదర్శనంగారు అమ్మకాల పన్ను ప్రతి లావాదేవికి కాకుండా ఒక పర్యాయము వసూలు చేయుటకు ఏర్పాటు చేయవలెననిరి. ప్రజల జీవన మూల్యము తగ్గవలెనంటే అమ్మకాలపన్ను మోటాయపన్నులు కూడా తగించవలెననిరి.

డా॥ పి జుస్ శ్రీనివాసరావుగారు తమ ప్రసంగం ప్రారంభించి అంతిమలో పథి మార్చి 7 వ తేదీకి వాయిదా పడెను.

చిన్నరేవుల నిధి వినియోగం

నేను మద్రాసు కౌన్సిల్ లో మంత్రి భక్తవత్సలంగారు ఒక ప్రశ్న కు సమాధానముగా చిన్నరేవుల నిధినుంచి రు 88,500 ఒక మొత్తమును కంపెనీకి ప్రభుత్వంవారు మంజూరు ఇచ్చివారనియు 20 లక్షలకు మించి ఉన్నచో ఆ నిధిని ప్రభుత్వంవారి చిత్తము వచ్చినట్లు చేయవచ్చునని యు చెప్పిరి. 1958 లో ఋణం మొదటి వాయిదా చెల్లింపవలసిన గడువు వచ్చునని మూడు చెప్పిరి.

ఏటూ అరు తాలూకాలు అనుపత్రు అను ప్రభుత్వం తగుచేసుకొందురనియు, అందువల్ల సానికసంస్థలు తమ ప్రదర్శనము గ్రామ వైద్యాలయములకు మంజూరు చేయుటకు వీలు దనియు ప్రజకు వైద్యము లభించుచున్నదనియు ప్రభుత్వం చేయుచున్నదనియు విద్యామంత్రి ఒక ప్రశ్నకు బదులు తెలిపిరి.

చెన్నరాష్ట్రంలో జాలడిస్టిలరీలు నెల్లికుప్పం హోదాపేట ఉయ్యూరు, విశాఖపట్నములలో స్థాపించుటకు ప్రభుత్వం అనుమతించినదని పరిశ్రమల మంత్రి పెరమాళ్ స్వామి రెడ్డిగారు మరొక ప్రశ్నకు బదులు చెప్పిరి. హోసపేట డిస్టిలరీ 2½ లక్షల గాలన్ల ఉత్పత్తి కలదనియు మిగతా మూడు ఒక్కొక్కటి 4 లక్షల గాలన్ల ఉత్పత్తికి కలవనియు, గాలనుకు 14 అణాలు భారత ప్రభుత్వంవారు చెల్లింతురనియు, రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే పవర్ ఆల్కహాల్ కూడా విడుదల అగుటకు సంబంధంలేదనియు మంత్రిగారు వివరించిరి.

ఉపాధ్యాయుల వేతనాలు

దక్షిణభారత ఉపాధ్యాయ సంఘంవారు ఒక విజ్ఞప్తిని ముఖ్యమంత్రికి సమర్పించినారనియు, ప్రాథమిక పాఠశాలల్లో ఉన్న ఎలిమెంటరీ, సెకండరీ, క్లర్కులు గ్రేడ్ ట్రేయిన్డ్ టీచర్లకు 1951 జనవరి 1 వ తేదీ నుంచి రెండేసి రూపాయిలు చొ॥ న చేర్చినందు గ్రాంటు పెంచుటకు ప్రభుత్వం ఉత్తర్వు చేసినదని విద్యామంత్రి మూడవమినిస్టరుగారు సూర్యనారాయణ రావుగారి ప్రశ్నకు సమాధానంగా చెప్పిరి. మేనేజమెంట్లు రూ 8/- చొ॥ న చేర్చి ఇవ్వవలెనని ఉత్తర్వు చేసినదనియు, ఎటి కమిటీని నియమింపవలసిన లేదనియు 60 పాఠశాలలు మటుకు అందుకు అంగీకరించినదనియు చెప్పిరి. గవర్నమెంటు వారు ఏడాది గడువు ఇచ్చి వారని యు మొత్తంమీద ప్రభుత్వమే ఇచ్చిన పాఠశాలలు అన్ని మామేమే అనుకరమనియు, మేనేజమెంటువారు ఇవ్వలేకపోతే జిల్లాబోర్డులు తీసుకొని నడుపవలసి ఉంటుందని మంత్రిగారు చెప్పిరి.

గుంటూరుజిల్లాబోర్డు అధ్యక్ష పదవి

ఆంధ్ర కాంగ్రెస్ తీర్మానం రద్దు

ఎ ఐ సి సి నిర్ణయం

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, మార్చి 8 ఈ జిల్లాబోర్డుకు త్రిగత్యధ్యక్షుని ఎన్నుకొనే నిమిత్తమై గుంటూరుజిల్లాబోర్డు సభ్యుల ప్రత్యేక సమావేశము ఈనెల 19 వ తేదీ మధ్యాహ్నం 1 గ టకు గుంటూరులోని మునుసాస్వామి భవనములో జరుగుతుంది. 1949 అక్టోబరులో, గుంటూరుజిల్లాబోర్డు అధ్యక్షుడు సానానికి కాంగ్రెసు అభ్యర్థిని నిర్ణయించే సందర్భంలో ఆంధ్రకాంగ్రెసు కమిటీవారు శ్రీ నల్లూరి రాజ్యంగారిని అభ్యర్థిగా నిర్ణయిస్తూ, ఆరు మాసాల తరువాత అధ్యక్షస్థానాన్ని ఖాళీ చేస్తూ శ్రీ కరణం రామస్వామిగారికి అప్పచెప్పవలెనని నిర్ణయించారు. తరువాత ఈ కాలనిర్ణయాన్ని మరి ఆరుమాసాలవరకు పొడిగించారు. తరువాత 1951 జనవరి 25 వ తేదీన శ్రీ ఖ్లూరు రాజయ్యగారు తమ అధ్యక్షుడు సానికి రాజీనామా నిచ్చారు.

జిల్లాబోర్డు అధ్యక్షుడు సానికి అభ్యర్థిని జిల్లాబోర్డు కాంగ్రెసుపార్టీ సమావేశములోనే ఎన్నుకొనవలసినదని, ఆంధ్ర కాంగ్రెసు సంఘంవారి పూర్వపు తీర్మానాన్ని రద్దు పరచ్చూ, అఖిలభారత కాంగ్రెసు కార్యాలయంనుండి ఆదేశింపబడినట్లు తెలుస్తున్నది.

గుంటూరు పురపాలక సంఘ సమావేశం

గుంటూరు, మార్చి 3 ఈ పురపాలక సంఘ అవసర సమావేశము నిన్న సాయంకాలము పురపాలక సంఘభవనంలో ఉప్పుటూరు వెంకటపున్నయ్యగారి అధ్యక్షతన జరిగినది.

ప్రసంగంలో శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారి అకాలమరణమునకు సంతాపము తెలిపుచ్చుచు వారి అపూర్వ ప్రతిభావిశేషము కు జోహారు లర్పించిరి. త్వరలో ముద్రాసు కౌన్సిలు అధ్యక్షులు గౌ॥ ఆర్ వి రామకృష్ణరాజాగారు యీ పట్టణము విచ్చేయు సందర్భంలో వారికి పురపాలక సంఘము తరపున సన్మానపత్రము సమర్పించుటకును వారిచే భారతరిపబ్లిక్ అధ్యక్షులు శ్రీ రాజేంద్రప్రసాద్ గారి చిత్రపటమును సంఘ భవనంలో ఆవిష్కరింప చేయుటకును తీర్మానించిరి. పట్టణంలో రేషనింగు పెట్టవద్దని ప్రభుత్వమునకోరుచూ తీర్మానించిరి. జాలయ్య మార్కెటులో నున్న కొట్లు 51 52 నంబర్లు మరొకరు కూడ యిప్పుడున్న అద్దెప్రకారమే ప్రస్తుతము ఆ కొట్లలోనుండి వ్యాపారము చేసుకొనుచున్నవారలకే ఇచ్చుటకు నిశ్చయించుచు యింకో తీర్మానం చేసిరి.

గడియారం వేంకట శేషశాస్త్రిగారికి అనపర్తిలో సన్మానము

అనపర్తి ఫిబ్రవరి 26 నేడు జరిగిన సానిక రామారెడ్డి పున్నమి పాఠశాల పారస్వత సంఘ తృతీయ వార్షికోత్సవ సందర్భమున 'శివభారతి' రచయిత గడియారం వెంకట శేషశాస్త్రి గారికి సన్మానము జరిగినది. సభకు శ్రీ వాడ సుబ్రహ్మణ్య శాస్త్రిగారు అధ్యక్షత వహించిరి. ప్రధానోపాధ్యాయుడు బి గౌరీనాథంగారు, శ్రీ శేషచంద్రకళా నాట్యమండలి తరపున పేరి రామారావుగారు కవిగారికి సన్మాన పత్రములు సమర్పించిరి. తెలుగు పండితులు బొబ్బిరాజు శేషగిరి రావుగారు వెంకటశేషశాస్త్రిగారి ప్రతిభనుగ్రహించిరి. పాఠశాలాధికారులు కార్యకర్తలు అర్థనూట పదహార్లను శ్రీచంద్రకళా నాట్యమండలి వారికి కాలువను సమర్పించిరి. శేషశాస్త్రిగారు సన్మానమునకు కృతజ్ఞతను తెలుపుచూ, నేను తెలుగుపండిత తెలుగుశేషమువారి తెలుగు జాతీయ తన పెంపొందికకుటమేగా బిరుదు ధర్మతులనిరి. బి గౌరీనాథంగారి వందనములతో సభముగిసినది.

విజయవాడలో రాయల శిలావిగ్రహ ప్రతిష్ఠయత్నం

విజయవాడ 16 వార్త శ్రీకృష్ణ దేవరాయ నగరమున (శ్రీనివాసాయణపురము పేపకము దు) దక్షిణవైపు మూడుతోడ్లమధ్య శ్రీ కుంచేరు సత్యనారాయణ (వకీలు), కిలారు వెంకటసుబ్బయ్యగారలు ధర్మముగా ఇచ్చిన స్థలమందు శ్రీ కృష్ణ దేవరాయల శిలావిగ్రహమును ప్రతిష్ఠించుటకు ప్రయత్నము జరుగుచున్నది. ఇందు నిమిత్త పేర్పడిన సంఘమువారు, యథాశక్తి విరాళములిచ్చి తోడ్పడవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేసిరి.

వినుకొండ తాలూకాలో శిస్తు రెమిషన్

జిల్లా కలెక్టరుకు రెవిన్యూబోర్డు ఉత్తర్వులు

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, మార్చి 8 ఈ జిల్లా ఆహార పరిస్థితి విషయమై యీ రోజు జరిగిన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో కలెక్టరుగారు యీ వివరములను వెల్లడించిరి. ఫిబ్రవరి 24 తో అంతమైన వారానికి జిల్లాలో 19,545 టన్నుల బియ్యం 17 టన్నుల గోధుమ 818 టన్నుల యితర ఆహారపదార్థములు నిల్వలున్నవి.

వినుకొండ తాలూకా పైరు విషయమై అచ్చట తొలిపంట పేరుకనగ బాగా దెబ్బతిన్నదనియు తరువాతి యేమి విరిగిగా మురల పండింద లేదనియు పెరువులక్రింద మెట్ట మాగాణి పైరులుకూడ వానలు లేకపోవుట వల్ల, యీ సంవత్సరంలో దెబ్బతిన్నదనియు, తొలిగా పండిన ఆహార పైరులు నాలుగోవంతు మాత్రమే పండినాయని జిల్లా కలెక్టరుగారు వెల్లడిచేసిరి. రెవిన్యూ బోర్డువారు శిస్తు రెమిషన్ యిచ్చుటకునూ, తొలి పని చేసుకోవడానికి తగినపనిగల్పి చుటకునూ మంచినీళ్లు ఆహారమునకు కరువు యేర్పడ కుండ కనుక వాటికి తగిన సదుపాయాలు చేయుటకు, పశువులకు మేత తెప్పించుటకును యేర్పాట్లు చేయవలసిందిగా జిల్లా కలెక్టరుకు ఉత్తర్వు పంపియున్నారు.

16 గ్రామాలలో పోటకము వ్యాపించియున్నదనియు హెల్త్ శాఖవారు తగిన చర్య తీసుకుంటున్నారని కూడ వెల్లడించారు. మంచినీటికి గాను 1948 49 50 సం॥ములలో రు 4 89,615 లు ఖర్చుపెట్టి 174 బావులు త్రవ్వినారనియు మొత్తం గ్రామ నీటి సమస్యలకుగాను ఈ జిల్లాకు రూ 10,69,800 లు బావులు త్రవ్వుటకు ఖర్చు అగునని కూడా ప్రకటించిరి. ఇందులో హరిజనులకు ప్రత్యేకంగా కొన్ని బావులు యేర్పాటు చేయబడినవనిరి.

భద్రాచలం యాత్రికులకు విజ్ఞప్తి

భద్రాచలం, ఫిబ్రవరి 27 రామనవమి ఉత్సవములకు భద్రాచలం వెళ్ళే యాత్రికులందరు, కలరా, మశూచి కము సోకకుండా ఇండిగలందులకు ప్రతి ఆసుపత్రిలోను తిదితర టీకాలందును ఉంచబడిన టీకాలు, కలరా మందులతో, ఉచితముగా టీకాలు వేయించుకొని వలయునని తూర్పుగోదావరి ఏ జిల్లా శాఖవారు కోరుచున్నారు.

భిద్యత్కవుల చిత్రపటముల ఆవిష్కరణ

నెల్లూరు, మార్చి 8 భాషాచారక శ్రీ జానిళ్ళ వంకటేశ్వర శాస్త్రులవారు తమ్మకు గ్రంథాలయమునకు ప్రసాదించిన మహాకవులపాధ్యాయ శ్రీ కొక్కొండి వేంకటరత్నము పంతులు శ్రీ కదలువాడి సుందరరామ శాస్త్రులు-వీరి రూపపటములను శ్రీ వేంకటగిరి మహారాజాగారు నిన్న బి ఆర్ కాలేజి హాలులో ఆవిష్కరించిరి. 'సాహిత్యసాధక శ్రీ దుర్భాసుబ్రహ్మణ్య శర్మగారు ఈయిరువురు కవిద్వత్కవులనను ఆంధ్ర జాతియనుకనకి గావించిన యపార సేవను గూర్చి యుపన్యసించిరి. సమాజ కార్యదర్శి శ్రీ సుబ్బరామ వేంకట సుబ్బరామయ్యగారు వందన సమర్పణము గావించిరి.

రాజోలు తాలూకాలో చౌక బియ్యం డిపోలు

రాజోలు ఫిబ్రవరి 26 రాజోలు తాలూకాలో చేనేత పారిశ్రామికుల దుస్థితి, తక్షణసహాయం విషయమును తెలియజేస్తూ, శ్రీ ముప్పర్తి వెంకటరత్నంగారు నేటి ఉదయం గన్నవరం తుకాలంలో సమర్పించిన మెమొరాండమునకు, జిల్లాకలెక్టర్ సుబ్రహ్మణ్యంగారు సమాధానం చెబుతూ కరువుభత్యం విషయంలో తాము మీ వాగావం యివ్వలేనని, కాకపోతే వెంటనే తెరిపించెదనని కలెక్టరుగారు వాగ్దానం చేశారు. కారి అడివిపాలెము వంటనే మూడు డిపోలు తెరచుటకు, ఈ డిపోలలో వారమునకు 60 బస్తాల బియ్యం అమ్ముటకు కలెక్టరుగారు ఉత్తర్వులు జారీ చేశారు.

దేశంలో వస్త్రకొరత

పార్లమెంటులో ప్రస్తావన

న్యూఢిల్లీ, మార్చి 8 దేశంలో ధోవతులు, వస్త్రాలకొరత తీవ్రంగా ఉన్నందువల్ల ఏర్పడిన పరిస్థితులనుగురించి చర్చించాలని డా॥ రంగాజీ రావ్ దేశముఖ్ గారు నేడు పార్లమెంటులో ప్రతిపాదించిన వీరాము తీర్మానాన్ని స్పీకర్ మవ్లంకర్ తోసిపేశారు.

అప్పుడు పరిశ్రమలమంత్రి శ్రీ కృష్

నోటీసు

ఇందువల్ల సకల జనులకు తెలియ చేయడము యేమనగా, మా తండ్రిగారు లేటు శేషాద్రి హనుమంత రెడ్డిన్ని, అతని తమ్ముడు శేషాద్రి సీతారామిరెడ్డిన్ని (శేషాద్రి తిప్పారెడ్డి కుమార్లు) గతించినారు హనుమంత రెడ్డికి నేను ఒకడే కొమారుడు, ముగ్గురు ఆడ బిడ్డలు సీతారామిరెడ్డికి సంతానము లేక చని పోయినాడు అతనికి విరుపాక్షమ్మ, యీశ్వరమ్మ అను యిదరు భార్యలు వున్నారు వారికి సీతారామిరెడ్డి ఆస్తిలో ఆయకము, విక్రయము చేయుటకు అధికారము లేదు వారికి వుండు వరకు అనుభవము చేయడానికి గాని వేరే హక్కులు లేవు వాండ్లు ఆయకము విక్రయము యితర వినియోగాలు చేస్తే నా హక్కులకు బాధించదు యిదిగాక వారు ఋణములు చేస్తే ఆస్తి పైన హక్కు వుండేగి లేదు వారి జీవనాంశము అయినంత మట్టకు వారికి ఆస్తి చెందవలసినది

(సం) శేషాద్రి విరుపాక్షరెడ్డి,
సోల్లాపురం,
4 12 51 రాయదుర్గం తాలూకా

ప్రకటన

నంద్యాల మునిసిపాలిటి

ఇందుమూలముగా తెలియవరచున దేమనగా 1951-52 సం వత్సరమునకు కావలసిన యీ క్రింద కనుపరచిన వస్తువులు సప్లయి చేయుటకుగాను సీలు టెండర్లు 16-3-1951-వ తేది సాయంత్రము 4 45 గంటలవరకు నంద్యాల మునిసిపల్ కమీషనరు గారిచే మునిసిపల్ ఆఫీసువద్ద తీసుకొనబడును

1 పశువుల మేతకు కావలసిన గడ్డి, వేరు శెనగపిండి, ఉప్పు వగైరాలు
2 కన్సర్ వెన్సీకి కావలసిన వస్తువులు, పొడి సున్నము, చీపుర్లు, గంపలు
3 ఎద్దులు బాడుగకు సప్లయిచేయుట
4 వీధి లాందర్లకు కిరసనాయిలు సప్లయి చేయుట
5 వీధి లాందర్లు, బుడ్లు, బర్నర్లు రిపేరి చేయుట

షరతు: పైకనపరచిన ఒక్కొక్క అయిటము సప్లయి చేయుటకుగాను రుసుము యెనిమిది అణాలుచొప్పున మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి టెండరు ఫారము వివరము మొదలగు వాటితో నహా పొందవచ్చును

బి వి నాయుడు,
3 2 1951 కమీషనరు,
మునిసిపల్ ఆఫీసు, నంద్యాల

నోటీసు

సైన్సు, మాథమాటిక్సు, సోషల్ స్టడీస్, 1951 వ సం॥ జూన్ నుండి బోధించుటకు ట్రెయినింగు అయిన స్త్రీ గ్రాడ్యుయేట్లు కావలెను విద్యాధిక తెలుగులో చెప్పవలెను దరఖాస్తులు కరస్పాండెంటుకు పంపవలెను

ఎన్సిపాల్,
విమన్ అజరయ్య హైస్కూల్ అండ్ ట్రెయినింగ్ స్కూల్, విజయవాడ

నోటీసు

మద్రాసు స్మాల్ కాజెస్ కోర్టులో
దావా నం 6817 ఆఫ్ 1950
వాదులు వి గోపాల్ అండ్ కో,
ప్రతివాది ఎన్ ఆర్ సుబ్రహ్మణ్యం కెట్టి నళ్యం వ్యాపారము చిత్తూరు జిల్లా, పుత్తూరులో టీ సాపు వ్యాపారము

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, 7 11 49 తేదీతో అంతమైన నాటికి తేల్చిన లెక్క బాపతు బాకీరు 112/-లు రాబటుకొనుటకు తెచ్చిన పైదావా 8 వ జడ్జిగారియెదుట 14-3 51 తేది విచారణకు వాయిదా వేయబడినది ఆరోజు నీవు హాజరుకానిచో, నీపరోక్షమున దావా డిక్రీ యివ్వబడును

మద్రాసు, 5-3 51 } ఎం శొక్కలింగం వాదుల తరపు అడ్వొకేటు

నోటీసు

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా, తెంపల్లి కాపురస్తులున్ను, మా కంపెనీ నెం 82849 పట్టాదారున్ను అయిన కొల్లు గోపాలుడుగారు తమ కొపగిన పట్టా పోయిందని తెలుపుచూ డూప్లికేటు పట్టాను కోరికి కావున ఈ తేదీ లగాయతు నెల రోజుల లోగా రెట్టి ఆక్షేపణలు మాకు చేరనియెడల వారికి డూప్లికేటు పట్టా జారీ చేయబడును

(సం) డి సుబ్రహ్మణ్యం,
యం ఏ, యఫ్ బి ఎ యఫ్ ఎస్ ఎస్
కార్యదర్శి ఆంధ్ర యిన్సూరెన్సు కం లి,
2 8-1951 మచిలీపట్నం

ప్రకటన

కాకినాడ కాపురస్తులు మండవిల్లి సత్యలింగం, యీ వెంకటసుబ్బయ్య గార్లు వగైరాలు నాకు యివ్వవలసిన రు 24,914/- బాకీని గురించి వారలను యిన్సాల్వెంట్లుగా అడ్జుడికేటు చేయించగల దులకు కాకినాడ సబ్ కోర్టు I P 12/50 నెంబరున ఎటిషను దాఖలు చేసియున్నాను పదరు మండవిల్లి సత్యలింగం, యీ వెంకటసుబ్బయ్య గార్లు వగైరా క్రెడిటర్ల బాకీలు హరించుడుపు దురుద్దేశముతో వారితాలూకు చరస్థిరాస్తులు అన్యాక్రాంతములు చేయడపు ప్రయత్నంలో యున్నారు. వారివల్ల ఎవరున్నూ రెట్టి అన్యాక్రాంతములు అగ్రిమెంట్లు పొందకూడదనిన్నీ, ఎంతమాత్రము నెల్లవేరవనిన్నీ యిందుమూలముగా అందరికి తెలియజేయడమయినది

చక్కా శివసూర్యనారాయణ,
5-3-51 కాకినాడ

ఆంధ్రకాంగ్రెస్ వ్యవహారాలు

రాజీప్రయత్నంపై వెంకట్రావుగారి ప్రకటన

చెన్నపట్నం, మార్చి 6 తాము రంగాగారికి చేసిన ప్రతిపాదనకు సమాధానం రానే లేదని అ భా కాం కార్యదర్శి కళా వెంకట్రావుగారు నేడు ఢిల్లీనుంచి వచ్చిన తర్వాత ఆంధ్రపత్రిక ప్రతినిధితో తెలిపారి వెంకట్రావుగారితో ఆంధ్రపత్రిక ప్రతినిధి వేసిన ప్రశ్నలు వారిచ్చిన సమాధానములు ఈ దిగువ ప్రచురించుచున్నాము

ప్ర కాంగ్రెసు వర్కింగు కమిటీలోని బాధ్యతగల సభ్యులుగా అహ్మదాబాద్ ఐకమత్య సాధనా తీర్మానమును అమలుపరచుటకు మీరూ రంగాగారు ఒక నిర్ణయానికి వచ్చినట్లు క్రిందటిసారి చెప్పిన ప్రకటన ఫలితం ఏమైనట్లు?

స ఆ ప్రకటన ప్రకటనగానే వున్నది నేను వెనక ఇక్కడకు వచ్చిన సందర్భంలో మిత్రులతో సంప్రదించి రంగాగారికి ఒక స్నేహ ప్రతిపాదన చేసితిని వారిదగ్గిరనుంచి నాకీనాటివరకు సమాధానం రాలేదు

ప్ర మీరు వారికి చేసిన ప్రతిపాదన ఏమి? వారు మీకు మొదటచేసిన ప్రతిపాదన ఏమి?

స చీరాలలో జరిగినది పునాదిగా చేసుకొని మాట్లాడుకుందామని రంగాగారు అన్నారు నేను ఆలస్యంగా వెళ్లినందున చీరాలలో ఏమిజరిగిందో తెలియదు అయినా మిత్రులను కనుక్కొని సంగతి తెలుసుకున్నాను రంగాగారు అధ్యక్షులుగా ఉండాలనీ మెజారిటీ ప్రకారం జిల్లాలనుంచి కార్యవర్గసభ్యులను ఎన్నుకోవలెనన్నదీ చీరాల ప్రతిపాదన జనరల్ సెక్రటరీ రంగాగారి మనిషే ఉండాలట! దానిని మేము పర్యించి మేము దానికి బదులు మరో ప్రతిపాదన చేసినాము దాని ప్రకారం అధ్యక్షు ఎన్నికకుముందు సామాన్య సభ్య సమావేశం జరగాలి, అందులో మెజారిటీతో నెగ్గినవారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలి కిసాన్ మజూర్ ప్రజాపార్టీ స్వచ్ఛకార్తలు అయిన రంగాగారు ఈ డెమాక్రటిక్ పద్ధతికి అంగీకరి చాలి ఆయా అభ్యర్థికి వచ్చిన ఓట్ల నిష్పత్తిలో కార్యవర్గ సభ్యులను నియమించుకోవాలి

ఈ ప్రతిపాదనకు వారు సమాధానం ఇవ్వలేదు

ప్ర గోపాలరెడ్డి రంగాగారి సంప్రదింపు లేమి?

స నేను వారి నింకా కలుసుకోలేదు కలుసుకుంటేగాని వివరాలు తెలియవు

ఉదయం 9 గం లకు మద్రాసులో బయలుదేరి 11 గం లకు వెంకట్రావుగారు కాళహస్తి వెళ్ళిరి మధ్యాహ్నం వర్కర్ల సమావేశంలో వర్కర్ల కర్తవ్యాన్ని గూర్చి వెంకట్రావుగారు హెచ్చరించిరి

వర్కర్ల సమావేశం

కళా వెంకట్రావుగారు జిల్లా వర్కర్ల సమావేశములో మాట్లాడుచూ ఇట్లు చెప్పిరి

"స్వాతంత్ర్యం సంపాదించిన అనంతరం ఫ్రాన్సు, అమెరికా, మున్నగు దేశములు భారతదేశమువలెనే ఇబ్బందిపడినవి స్వరాజ్యం వచ్చినా ఆర్థికస్థితి బాగుపడలేదని ఇప్పుడుగూడా ఇంగ్లండులో మార్షల్ ఎయిడ్ వల్ల పరిస్థితి బాగుపడినదిగాని, ఇక 1952 తో అది అయిపోయినప్పుడు బండారం బయటబడగలదు స్వరాజ్య సమరంలో ఉద్రేకంతో ముందుకు ఉరికిన కాంగ్రెసు సేవకులు తమ పని అయిపోయినటు భావిస్తున్నారు ఏ వర్కరుకైనా కాస్త కొండ్రి ఇస్తే నిన్నటి వరకు పూలదండలు వేసిన గ్రామస్థులే అడ్డు చెబుతున్నారు ఒకరు కొత్తగా జేబులో పెట్టుకున్నా, మరొకరు చేతికి గడియారం పెట్టుకున్నా ఇది ఎల్లా వచ్చిందనే మీమాంస వస్తోంది ఈ సేవకులు ఆరోజుల్లో ఎన్ని ఆపదలు వచ్చినా వాటిని మరచిపోయి జెయిలుకు వెళ్ళారు సంసారాలను విస్మరించారు ఇప్పుడు తముప్పయిండ్ల తర్వాతి సంసారాలు, కుటుంబాలు ఏమి చేయాలిరా అనేస్థితి వచ్చింది ఎవరిబ్రతుకు వారు చూచుకోవలసిన నీతికి వచ్చారు పైగా కాంగ్రెసువారిలో చీలికలు వచ్చినయి గాంధీగారు చెప్పిన నిర్మాణ కార్యక్రమ మంతాలువదలి, స్వరాజ్య సమరానికి ప్రాధాన్యం ఇచ్చాము మనలో వారికి మనల్ని విమర్శిస్తున్నారు. నిన్నటివరకు కాంగ్రెసు సిద్ధాంతాలను ప్రచారం చేసిన వారే విమర్శిస్తే ప్రజలు వాటికి చెవిఒగ్గుతారు గదా! తర్వాత నూత్న రాజ్యాంగంకింద 4104 సీట్లు (శాసనపద్ధతి) వస్తున్నది 4 కోట్లమంది వర్కర్లు ఉన్నారు 40 వేల దరఖాస్తులన్నా రావచ్చు ఎందరో త్యాగమూర్తులు ఉన్నారు సమానా పూతలుగల వారు ఉన్నారనుకోండి ప్రాంతి పరిస్థితులనుబట్టి నిర్ణయం జరుగుతుంది 17 మంది ఓటర్లు ఉన్నారు ప్రజల సహాయం లేకపోతే జయం ఎక్కడిది?

మనదేశానికి 380 కోట్లు ఆదాయం వస్తోంది ఆదాయానికి మించిన ఖర్చులు కనిపిస్తున్నవి ప్రజలు ఇదివరకే పన్నులభారంతో బాధపడుతున్నారు ప్రజలు అంతా ప్రభుత్వం చెయ్యాల నేస్థితిలోకి వచ్చారు ప్రభుత్వమైనా ప్రజలు డబ్బిస్తేనే చెయ్యాలి అందులో ఏదిముందు ఆనే ప్రశ్న వస్తోంది దాని నిమిత్తమే భారత ప్రభుత్వం ప్లానింగ్ కమిషను ఏర్పరచినది రెండు నెలలో ఆ కార్యక్రమం ప్రకటించబడుతుంది శాంతంతో దూరదృష్టితో సహనంతో కాంగ్రెసువాదులు ప్రజలు నడుచుకోవాలి దేశంలో జనాభా పెరగుతోంది ఉత్పత్తి తగుతోంది వచ్చే రాజ్య లో బలంగలపార్టీ వస్తేగాని పరిపాలన అసాధ్యం ఇవాళ అధికార అభ్యర్థిని ఓడించి మళ్లీ కాంగ్రెసులో చేరుదామంటే అసంభవం మనకు దేవుడు శాపం ఇచ్చాడు మనం త్యాగంచేదాము మన ఎల్లలు పెకిరావాలి అనే యత్నంలో పని చెయ్యాలి పాతకాంగ్రెసు వర్కర్లు అంతా కాడిబుజాన వేసుకొని కృషి చెయ్యాలి మనం ఎల్లను కన్నాం ఈ ఎల్లకు పాలుపోసే భారం మనదేగదా! ట్రూమాన్‌దీ, స్టాలిన్‌దీ అట్లీదీ కాకుగా ఈ ఎన్నికలో మనం నెగ్గితే ఖాయమే పై ఎన్నికసంగతి గూడా దృష్టిలో ఉంచుకోవాలి కాంగ్రెసు పనకులంతా విచ్ఛిన్నంగా దేశంకోసం పని చేసి, రామరాజ్య స్థాపనకు పూనుకోవాలి"

గొ బ్రహ్మయ్యగారు పదవులకోసం దెబ్బలాడక సరుకు పనిచేయవలెననియు, ఉపవాసం చేసిన మర్నాడు బూర్లెలో భోజనం వచ్చినట్లు బూర్లెకోసం దెబ్బలాడక పంచుకోవలెననియు, కులతత్వములకు దాసులుగాక పనిచేయవలెననియు, రాష్ట్రీకాంగ్రెసు నూత్న నాయకత్వం రావలెననియు చెప్పారి అభివందనలతో సభ ముగిసెను

అనంతరం వెంకట్రావుగారు శ్రీ కాళహస్తీశ్వరుని దర్శనము చేసుకొని అర్చన జరిపించిరి

కొత్తరస్తా ప్రారంభోత్సవము

బుచ్చినాయుడు ఖండ్రిక మంగనల్లూరుకు జిల్లాబోర్డువారు రూ 15 వేలు వెచ్చించి వేసిన రస్తాకు కళా వెంకట్రావుగారు నిన్న సాయంత్రం ప్రారంభోత్సవం జరిపిరి జిల్లా కలెక్టరు రజక్, డివిజనల్ ఇంజనీరు షేరాలీ, ఎం ఎల్ ఎ శ్రీ తాతాచారి, బలరామిరెడ్డి డి ఎల్ ఎన్ శర్మ మున్నగువారు పేరశాఖలలో ఎదుట కోట్లు చేసిరి రైతుల తరపున వెంకట్రావుగార్కి సమర్పించబడిన సన్మానపత్రములో ఇప్పుడు జిల్లాలో కరువు ఏర్పడినదనియు, నెంబేడు కాల్వ, స్వర్ణముఖి ప్రాజెక్టుపనులు చేయించవలసిందిగా తెలుపబడెను జిల్లాబోర్డు అధ్యక్షులు వెంగల్వరాయ వాయుడుగారు 8½ లక్షుల ఒకవేడు, రెండున్నర లక్షులు రెండోవేడు రస్తాలకోసం ఖర్చుచేసితిమనియు, 72 వేలు ఇంకా ప్రభుత్వం ఇవ్వంచవలసి ఉన్నదనియు ఉదారముగా ప్రభుత్వం గ్రాంట్లు ఇవ్వంచవలసిందిగా వెంకట్రావుగారిని సిఫార్సు చేయగోరిరి వెంకట్రావుగారు జిల్లాబోర్డువారి కృషిని ప్రశంసించుచూ, కరువు వచ్చినప్పుడు రస్తాలకన్న నెర్వుల మరమ్మతు ప్రధానంగా జరిపించవలసి ఉన్నదనిరి నెర్వుల మరమ్మతు గ్రాంటు మురిగిపోవుట విచారకరమనియు, నెంబేడు, స్వర్ణముఖి పనులు జరిపించవలసిందిగా మంత్రులకు తెలియచేసెదమనియు చెప్పారి పేదదేశమైన భారతదేశ లో దేశమంతా దుమ్ము లేనిరస్తాలు లభించుట కష్టమనియు ఉన్నసొమ్ములో అధిక పాకర్యముల కూర్చుకొనుట మంచిదనిరి

రాత్రి 9 ½ టలకు వెంకట్రావుగారు మద్రాసు చేరుకొనిరి

ఫిబ్రవరి 24 వ రాజమండ్రి కళాభివర్ధని పరిషత్తు ఆధ్వర్యమున శ్రీనాథజయంతి జరుపబడిన సందర్భంలో తీసిన ఫొటోచిత్రం ముందువరుసలో, గడియారం వెంకటశేషశాస్త్రి శ్రీ భూపతిరాజు సూరపరాజుగార్లు కలరు

అంతర్జాతీయ బ్యాంకు విధానము

చిలీ అధ్యక్షుని ఖండన

సాంటియాగో డీచైలీ, మార్చి 4 చిలీ దేశాధ్యక్షుడు గతరాత్రి యిచ్చట ప్రసంగించుచు అంతర్జాతీయ బ్యాంకు విధానమును ఖండించెను ఈ సంస్థ ఒక్క అమెరికన్ బ్యాంకర్లకు మాత్రమే సాధ్యమైనంతలాభము చేకూర్చగోరు సంస్థయని ఆయన చెప్పెను చైలీ విషయమై ఆయన ప్రస్తావించుచు ఏ ఉద్దేశ్యముతో ఈ బ్యాంకు స్థాపింపబడెనో ఆ ఉద్దేశ్యములనే అది నిర్లక్ష్యము చేయుచున్నట్లు కనిపించుచున్నదనెను ఈ బ్యాంకు ఇతర వాణిజ్య బ్యాంకులవలె రూపాయలు అణాలు పైసలు లెక్క పెట్టుకొనునట్టిదని అమెరికన్ బ్యాంకర్లకు సాధ్యమైనంత లాభము చేకూర్చుటపైనే దృష్టి కలదని వాషింగ్టన్ నందలి చైలీ రాయబారి తన ప్రభుత్వమునకు తెలియజేసెనని అధ్యక్షుడు చెప్పెను

జాతీయ శాంతిసభ తీర్మానాలు

న్యూఢిల్లీ, మార్చి 4 ద్వితీయ జాతీయ శాంతిసభ సన్నాహసంఘ చర్చలు నేడు ముగిసినవి ప్రపంచమున దలి ఐదు గొప్ప రాజ్యములు, అనగా అమెరికా సోవియట్ యూనియను, చైనా ప్రజారిపబ్లిక్, బ్రిటన్, ఫ్రాన్సులు శాంతిఒడంబడిక చేసికొనవలెనను విజ్ఞప్తిమీద జన బాహుళ్యముయొక్క సంతకములు పుచ్చుకొన సభవారు నిశ్చయించిరి ఆటంబాంబు నిషేధమును కోరు స్టాక్‌హోం విజ్ఞప్తిపై ప్రచారము మానివేసి వార్సా ప్రపంచ శాంతిసభ 9 అంశముల విజ్ఞప్తి చర్చపై యిప్పుడు దృష్టి కేంద్రీకరింప సభవారు నిశ్చయించిరి ఆర్థిక సహకారము విషయమై సభవారు ఒక తీర్మానము గావించిరి

"భారతప్రజల ఆర్థిక అవసరములు జరూరైనవిగా నున్నవి యుద్ధమునకు కారణభూతములను అంతర్జాతీయ ఆర్థిక సంఘర్షణలలో భారతదేశము చేరకుండా నుండుట అవసరము ఈ కారణములచేత విచక్షణ లేకుండ ప్రపంచమునందలి అన్ని దేశములతోను భారతదేశము వాణిజ్యవ్యాపార సంబంధములు కలిగియుండవలెను' అని సభవారు గావించిన తీర్మానము తెలుపుచున్నది

చెన్నపురికి రాజేంద్రప్రసాద్ రావడంలేదు

అనారోగ్య కారణంగా మద్రాసు ప్రయాణం వాయిదా

చెన్నపురి, మార్చి 7 ఇచ్చటికి రేపు రావలసియున్న భారత రాజ్యాంగాధ్యక్షుడు బాబూ రాజేంద్రప్రసాదుగారు, అనారోగ్య కారణమున, తమ కార్యక్రమమును రద్దుపరచుకొన్నట్లు అధికారికముగా తెలియవచ్చినది

అస్వస్థుడవోదాలో ఈ పట్టణమునకు మొదటిసారిగా రానున్న రాజేంద్రప్రసాదుగారు ఇచ్చట మూడురోజుల కార్యక్రమము నేర్పాటుచేసికొని యుండిరి

ప్రపంచ ప్రఖ్యాత హైందవ మాంత్రికుడు పి సి సర్కారు

చెన్నపురి, మార్చి 7 ప్రపంచ ప్రఖ్యాతి గన్న చెనాలీ మాంత్రికుడు పి సి సర్కారుగారు ఈ శుక్రవారం నుండి 'న్యూగ్లోబ్' లో ప్రదర్శనము లీయబోవుచున్నారు వారిగౌరవార్థము ఈసరళ ఆర్టిస్టుసుబ్బారావు తరపున అజిత్ గంగులీగారు మెన్నరన కన్నమారా హోటలులో పత్రికా విలేఖరులకు విందు చేసిరి ఆ సందర్భమున సర్కారుగారు ప్రసంగించుచూ తాము హైందవ సంప్రదాయకమైన ఐంద్రజాలిక సమ్మోహన వశీకరణాదులద్వారా అద్భుతములను చేయుచు ప్రపంచ మంతటా పర్యటించి, ఆయా దేశముల ఐంద్రజాలిక విధానములను పరిశీలించుచూ, హైందవ విధాన శ్రేష్ఠత్వమును ప్రకటించుచున్నామనిరి

లోగడవారు పారిస్ నగర వీధులలో కళ్లకంతలు కటుకొని సైకిలు త్రొక్కిన వైనము పత్రికల ద్వారా ప్రచారమై యున్నది ఇట్టి అద్భుతము అనేకమువారు ఈ శుక్రవారమునాడు రంగస్థలముపై ప్రకటించెదరు

సైనికేతర ఖర్చుల తక్షణ నిలుపుదల

అమెరికా పన్నులవిధాన సంఘ సిఫార్సు

వాషింగ్టన్ మార్చి 5 సైనికవ్యవహారాలకు సంబంధించని వ్యయాలను; 1952 లో ఖర్చుపెట్టేవాటిని, తక్షణం నిలుపుచేయాలని అమెరికన్ పన్నులవిధాన నిర్ణయసంఘం నేడు సిఫార్సుచేసినది

7160 కోట్లడాలర్ల బడ్జెటులో 1000 కోట్లను ఆదాచేయడానికి ప్రతిపాదించబడ్డ చర్యల్లో ఇది మొదటిది

దక్షిణాఫ్రికా జాతి విద్వేషవిధానం

ప్రాతినిధ్యం బిల్లుపై శ్వేతేతర నాయకుల ఖండన

కేప్‌టౌను, మార్చి 4 శ్వేతేతరుల ప్రాతినిధ్యం బిల్లువల్ల కలుగు ఘోరఉపద్రవములను గూర్చి హెచ్చరిక గావించు ప్రకటన కొకదానిని ఈ బిల్లును ప్రతిఘటించుట కేర్పడిన సంస్థల శ్వేతేతర నాయకులు సమష్టిగా నేడు గావించిరి నేషనల్ కన్వెన్షను కోఆర్డినేటింగ్ కమిటీ అధ్యక్షుడగు జార్జి గొల్డింగ్ గారును, ఫ్రాంచైస్ అక్షన్ కమిటీ అధ్యక్షుడు శ్రీ సుందరఎల్లెగారును సమష్టిగా ఈ ప్రకటన గావించిరి ఈ బిల్లువల్ల దక్షిణాఫ్రికాయందలి వివిధజాతుల మధ్య సామరస్యము లేకుండా బోవునని ప్రకటన తెలిపెను అభివృద్ధి నిరోధకమగు ఈ బిల్లును సక్రమమైన అన్నమారముల ద్వారా ప్రతిఘటించు దృఢసంకల్పమును ఈ ప్రకటన వెల్లడించెను ఈ దుష్టశాసనమును ప్రతిఘటించుటకు శ్వేతేతరుల ఐక్యరంగము నెలకొల్పనిశ్చయింపబడినది రంగుజాతుల వారిని సామాన్యవోటర్ల పట్టికలనుండి తొలగించి వారికి ప్రత్యేక ప్రాతినిధ్య మొసంగుట ఈ బిల్లు ఉద్దేశ్యమై యున్నది

'పానీవాలా మహారాజ్'కు వేతనం రు 2300 లు

ముఖ్య వివరణ

న్యూఢిల్లీ, మార్చి 5 రాజస్థాన్ లో భూగర్భ జలాశయాలను గురించి చెప్పిన 'పానీవాలా మహారాజ్' కు నెలకు రు 1800 ల వేతనమూ, రు 500ల అలవెన్సూ ఇచ్చినట్లు ఆహారమంత్రి మున్షీ నేడు పార్లమెంటులో చెప్పారు. ఆయన చెప్పిన దాదాపు ప్రతిపోష్యమూ ఫలించిందన్నా రు ఏ ఇతర రాష్ట్రానికైనా ఎవగైనా పిలిపించుకుంటే మొదటిరిగతి రైల్వే ప్రయాణపు ఖర్చులూ, రోజుకు 150 అ భత్యఖర్చులూ ఇచ్చుకోవాలన్నారు. యు పి వి

క్రీడారంగం

ఆసియా ఆటలపోటీలు

బాస్కెట్‌బాల్‌లో జపాన్ గెలుపు

న్యూఢిల్లీ మార్చి 6 నేడు ఆసియాఆటల పోటీల సందర్భమునజరిగిన బాస్కెట్‌బాల్ పోటీలో జపాన్, బర్మాను 81 19 స్కోరుతో గెలిచెను ఇండియాకు ఇరాన్‌కు జరిగిన ఆటయందు రెండవదేశం 68 52 స్కోరుతో గెలుపొందెను 1000 మీటర్ల సైకిలు పందములోను జపాన్ గెలుపొందెను జపాన్ సైక్లిస్ట్ వాయకుడ సుగిహారా సోయ్‌చిరో యీదూరమును 20 2 సెకండ్లలో పన్నెను ఈతపోటీయందు 800 మీటర్ల సులభపద్ధతి యీతిపందెములోను సింగపూరు గెలుపొందెను ఫిలిప్పీన్సుకు రెండవస్థానము, మూడవస్థానమన్నెను 200 మీటర్ల పడక యీతపోటీలో ఫిలిప్పీన్సుకు మొదటిస్థానము, రెండవస్థానము, ఇండియాకు మూడవస్థానము వచ్చెను 4×100 మీటర్ల సులభి పద్ధతి ఈతరిలేలోను సింగపూరుకు ప్రథమ స్థానము, ఫిలిప్పీన్సుకు రెండవస్థానము, ఇండియాకు మూడవస్థానము వచ్చెను బరువు ఎత్తు పోటీలో ఇండోనేషియాకు మొదటిస్థానము, ఫిలిప్పీన్సుకు రెండవస్థానము జపాన్‌కు మూడవస్థానము వచ్చినవి హాకీపోటీలో ఇరాన్‌కు ప్రథమస్థానము, రెండవస్థానము, ఇండియాకు (దండు మూడి రాజగోపాల్) మూడవస్థానము వచ్చినవి నేడు పోటీలు పూర్తిఅయ్యే సమయానికి ఆయాదేశాలు యీ కింది విధంగా పాయింట్లు సంపాదించుకొని యున్నవి

వ్యక్తులు పాల్గొనిన పోటీలు ఫిలిప్పీన్సు 26 పాయింట్లు, ఇరాన్ 21 పాయింట్లు సింగపూర్ 10 పాయింట్లు, జపాన్ 9 పాయింట్లు ఇండియా అరుపాయింట్లు

జట్టులు పాల్గొన్న పోటీలు సింగపూరు 10 పాయింట్లు, ఫిలిప్పీన్సు 6 పాయింట్లు ఇండియా 2 పాయింట్లు

బొంబాయి క్రికెటు టెస్టు డ్రా

బొంబాయి, మార్చి 6 అస్సాం సహాయ నిధి నిమిత్తం కామన్వెల్తు జట్టునకు, భారత ప్రధాని జట్టునకు నాలుగురోజులపాటు జరిగిన క్రికెటు టెస్టు ఆట నేడు 'డ్రా' అనుటతో ముగిసినది కామన్వెల్తు మొదటి ఇన్నింగ్సులో 5 వికెట్లకు 505 పరుగులుచేసి డిక్లేర్ చేసెను ప్రధానిజట్టు మొదటి ఇన్నింగ్సులో 178 రెండవ ఇన్నింగ్సులో 7 వికెట్లకు 544 పరుగులు చేసి డిక్లేర్ చేసెను పాకిస్తాన్ ఆటగాడు ఇంతియాజ్ అహమ్మద్ 300 పరుగులుచేసి అవుటుకాకుండా ఉండెను రుస్సీమోడి 79, మంజ్రేకర్ 66 పరుగులు చేసి అవుటయిరి ఆతర్వాత కామన్వెల్తు రెండవసారి బాటింగుచేయట మారంభించి నేటి సాయంకాలం ఆట నిలిపివేసే సమయానికి 4 వికెట్ల నష్టమునకు 130 పరుగులు చేయుటతో ఆట 'డ్రా' అయ్యెను

ఎలూరు బిలియర్డ్సు టూర్నమెంటు

ఏలూరు, మార్చి 5 ఇక్కడ జరుగుతున్న ఎం ఎస్ పి ఆర్ బిలియర్డ్సు టూర్నమెంటులో ఇప్పటివరకు జరిగిన ఆటల ఫలితము లిట్లున్నవి

వి సీతారామారావు యం యస్ యన్ మూర్తిని 473 222 స్కోరుతోను, టి జి కృష్ణ, జి ఎస్ ఎస్ మూర్తిని 432 368 స్కోర్లతోను, హెచ్ ఎ పియర్స్, డి ఎన్ ప్రసాదరావును 645 848 స్కోరుతోను, ఆర్ శ్రీహరి, టి జి కృష్ణను 417 380 స్కోరుతోను, వి భాస్యకారులు ఎం కృష్ణరావును 842 228 స్కోరుతోను, సి డి షా పి పి రావును 465 864 స్కోరుతోను ఓడించిరి పి వెంకట్రాం, సి హెచ్ వాసుదేవమూర్తిని 628 328 స్కోరుతోను, వి ఆర్ ఫ్రీర్ డి సి హెచ్ కామేశ్వరరావును 711 277 స్కోర్లతోను, పి వెంకట్రాం టి వి రమణరావును 725 235 స్కోరుతోను, సి డి షా, వి భాస్యకారులను 578 298 స్కోరుతోను, యం వి శాస్త్రి, వి శేషాచలంను 416 297 స్కోరుతోను ఓడించిరి

అనపర్తి టెన్నిస్‌పోటీ

అనపర్తి, మార్చి 5 నిన్న యిక్కడజరిగిన శ్రీ రామారెడ్డి టెన్నిస్ పోటీలో చందవాల సుబ్బారావుగారు సింగిల్సులోను డి రాధాకృష్ణారెడ్డి, కె వెంకట్రామారెడ్డి డబుల్సులోను గెలుపొందిరి సాయంకాలం శ్రీ రామారెడ్డిగారి స్మారకార్థం జరిగిన బహిరంగసభలో గెలుపొందినవారికి జిల్లా కలెక్టరు పర్వతల్ అసిస్టెంటు పి రామచంద్రరావుగారు రజతపాత్రలను బహూకరించిరి

ఫిఫర్ పాఠశాల క్రీడోత్సవం

తిరుపతి, మార్చి 6 రేణిగుంటలోని ఫిఫర్ మెమోరియల్ ఉన్నతి పాఠశాల వార్షిక క్రీడోత్సవము యీనెల 2, 3 తేదీలందు జరిగెను 3 వ తేదీ సాయంకాలం ఆర్ నాదమునిరెడ్డిగారి అధ్యక్షతను జరిగిన సభలో ఆటల పోటీలలో గెలుపొందినవారికి బహుమతు లొసంగబడినవి

మద్రాసు రేసులు

మద్రాసు, మార్చి 7 శివరాత్రి నాడు నిన్న గిండీలో జరిగిన సుర్రపు పందెముల ఫలితము లిట్లున్నవి

క్రీనగర్ ప్లేటు 10 ఫ 1 మాల్కా 2 బోంజో 3 స్టార్ ఆఫ్ సేతు టోట్ రు 72 గెలుపునకు రు 20 12 28 స్థానములకు

శివరాత్రి ప్లేటు 6 ఫ 1 గిల్లీ 2 ఎల్ ఏలమిన్ 3 బ్యూటిఫుల్ టోట్ రు 24 గెలుపునకు రు 14,28,14 స్థానములకు

వెంగుమూరు కప్పు 12 ఫ 1 లిజాలీ 2 ఎక్స్‌ప్లోర్ 3 డోలీ టోట్ రు 42 గెలుపునకు రు 14,20,24 స్థానములకు

కటక్ ప్లేటు 6 ఫ 1 తూల్ రాకెట్ 2 మహాశివరాత్రి 3 ట్విప్ టోట్ రు 30 గెలుపునకు రు 14,22,16 స్థానములకు

బిల్లుపురం ప్లేటు 7 ఫ 1 గ్లాడ్ ఆఫ్ 2 ప్రాహిబిషన్ 3 పెట్రిన్ టోట్ రు 86 గెలుపునకు రు 16,30,24 స్థానములకు

దిండివనం ప్లేటు 1 మైల్ 1 కఫీర్‌చీఫ్ 2 బోల్డుబోట్ టోట్ రు 30 గెలుపునకు రు 18 24 స్థానములకు

రేడియో

మార్చి 9 శుక్రవారం

విజయవాడ

ఉ 7 తెలుగువార్తలు 7 15 సంగీత కచేరి 7 30 కె మస్తానయ్య భాగవతార 8 ఆగమన వార్తలు 8 15 గీతావళి భావగీతాలు బి ఎస్ రామారావు 12 30 మధ్యమిక పాఠశాలా విద్యార్థుల కు 1 వినతాణి (రి) మాయలోకం లైలామజ్నూ కీలుగుర్రం గొ రామ అపూర్వ సహోదరులు దిల్ దోస్తీ వయ్యా కీచక్ కామెడీ 1 30 అంగమనవార్తలు 1 40 గానమధుర (రి) సు దర్శన ఎ ఎస్ కె కన్నమ్మ 1 50 తెలుగువార్తలు 2 సారంగిని యవిద్యా సుమధుర 2 15 ఉన్నతపాఠశాలా విద్యార్థుల కు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు

సా 5 30 కె మస్తానయ్య భాగవతార 6 ఆగమన వార్తలు 6 10 హిందీ వార్తలు 6 20 సాంఘిక ప్రకటనలు వాతావరణము 6 30 గ్రామసీమ కార్యక్రమ దేశరచనలు కథ టి విసుమయావిలాసము ప్రవగ టి రామచంద్ర తనవంశీ అనవటి విశేషాలు ప్రకటనలు ధరలు వాతావరణము 7 తెలుగువార్తలు 7 15 గ్రామసీమ కార్యక్రమ ఇడుగుపొడుగు రూపకము 7 30 భావగీతాలు బి ఎస్ రామారావు 7 45 పుస్తకపరిచయము పి వరప హాళ్ళి 8 కథ కుచే హరికథకాలక్షేప పరిశోధ్యాయ సాంఘిక రి 9 ఆగమనవార్తలు 9 15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 9 30 మంగళ

మద్రాసు (ఎ)

ఉ 7 స్వాగతము 7 30 ఎస్ రాజాబాబ్ 8 ఆగమనవార్తలు

మ 12 30 మధ్యమిక పాఠశాలా విద్యార్థుల కు 1 మహారాజు దరి తమిళమున 1 30 ఆగమన వార్తలు 1 40 హిందీవార్తలు 1